




# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 208 వెల : 4 మంగళవారం 15 జూలై 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12




# పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు

- పేదలకు సన్నబియ్యం ఊసే ఎత్తలే
- కొత్తగా 3. 58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ
- కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి
- బీఆర్ఎస్ హయాంలో బెల్ట్ షాపులకే ప్రాధాన్యం
- రైతులకు రుణమాఫీ...బోనస్ ఇచ్చిన ఘనత మాది
- కెసిఆర్ కట్టిన కాళేశ్వరం..కలేశ్వరంగా మారింది
- ఇందుకు వారిని అక్కడే ఉరితీసినా నష్టం లేదు
- నల్లగొండ జిల్లా తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణీ
- బిఆర్ఎస్ తీరుపై ఘాటు విమర్శలు చేసిన సిఎం రేవంత్




**నల్గొండ,జులై14:** బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. పేదవాడికి సన్న బియ్యం ఇచ్చి.. గుక్కెడు ముద్ద పెట్టాలని ఆలోచన సైతం గత ప్రభుత్వంలోని పెద్దలు చేయలేదని మండిపడ్డారు. సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అలాగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన.. రూ. 34. 20 కోట్ల విలువైన పనులు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాతో కాంగ్రెస్ పార్టీకి విడదీయరాని బంధం ఉందని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి అన్నారు. రేషన్ కార్డు పేదవాడి ఆత్మగౌరవం గుర్తింపు అన్నారు. ఆకలి తీర్చే ఆయుధమని తెలిపారు. తెలంగాణలో కొత్తగా 3. 58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నట్లు- వివరించారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి చేకూర తుందన్నారు. తెలంగాణలో మొత్తం 95. 56 లక్షల మంది రేషన్ కార్డులు అందుకున్నారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి విపులీకరించారు. నల్గొండ చరిత్రే.. తెలంగాణ మిగతాది 2లో...



## తెలంగాణ హైకోర్టు సిజెగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్

**కొలీజియ సిఫార్సులతో రాష్ట్రపతి ముర్ము ఉత్తర్వులు**

**న్యూఢిల్లీ,జులై14:** తెలంగాణ రాష్ట్ర హైకోర్టుకు కొత్త ప్రధాన న్యాయమూర్తిని కేంద్ర ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం త్రిపుర హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా సేవలంది స్తున్న జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌ను తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేశారు. కొలిజియం చేసిన సిఫార్సును మిగతాది 2లో...

## కృష్ణా, గోదావరి జలాల్లో వాటాకు పట్టు

- 16న జరిగే సమావేశంపై కసరత్తు



2లో



# గోవా గవర్నర్‌గా అశోక్ గజపతి రాజు

## కొత్తగా ముగ్గురు గవర్నర్ల నియామకం

- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి ముర్ము
- ముగిసిన హర్యానా గవర్నర్ దత్తాత్రేయ పదవీకాలం

**న్యూఢిల్లీ, జూలై 14:** రాష్ట్రపతి ద్రౌపదీముర్ము మూడు రాష్ట్రాలకు నూతన గవర్న ర్లను నియమించారు. గోవా గవర్నర్‌గా తెదేపా సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు నియమితు లయ్యారు. హరియాణా గవర్నర్‌గా ప్రొఫెసర్ ఆషిమ్‌కుమార్ ఘోష్, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తాను నియమించారు. హర్యానా గవర్నర్‌గా ఉన్న బండారు దత్తాత్రేయ పదవీకాలం ముగి యడంతో ఆయన స్థానంలో మిగతాది 2లో...

## కవిత త్వరలోనే కాంగ్రెస్‌లో చేరుతుంది: తీన్మార్ మల్లన్న

- కవిత తొత్తుగా మారిన మేడిపల్లి సీఐ
- ఎమ్మెల్సీ చింతపండు నవీన్ (తీన్మార్ మల్లన్న) విమర్శలు



2లో

## బిసి రిజర్వేషన్లకు కేంద్రంపై ఒత్తడి తెండి



2లో

- బిజెపి నేతలకు మంత్రి పొన్నం డిమాండ్

# వెన్నాడుతున్న కెసిఆర్ పాలనా వైఫల్యాలు

- ఎపి ప్రాజెక్టులను పట్టించుకోకుండా ఇప్పుడు విమర్శలు
- వ్యవసాయారంగాన్ని అభివృద్ధి చేయడం కాంగ్రెస్ లక్ష్యం
- పాలేర్ రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేసిన భట్టి,పొంగులేటి



**ఖమ్మం,జూలై14:** కేసీఆర్ పాలనలో చేసిన తప్పిదాలకు నేడు తమ ప్రభుత్వం మూ ల్యం చెల్లిస్తోందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గతంలో శ్రీశైలం పైన ఏపీ ప్రభుత్వం ప్రాజెక్ట్‌లు కడుతుంటే అడ్డు కోకుండా కేసీఆర్ ప్రభుత్వం సహకరించిందని మండిపడ్డారు. ఆనాడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్‌ల నిర్మాణానికి వ్యతిరేకంగా పోరాటాలు చేశామని గుర్తుచేశారు. ఆనాడు కేసీఆర్, హరీష్‌రావు, కేటీ-ఆర్ తప్పులు చేసి వాటిని ఇప్పుడు తమపై రుద్దాలని చూస్తున్నారని ధ్వజ మెత్తారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని అన్నారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి కాపాడుకు ంటామని భట్టి విక్రమార్క ఉద్ఘాటిం చారు. కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం, మిగతాది 2లో...

## జస్టిస్ గవాయ్‌కు స్వల్ప అస్వస్థత

- ఢిల్లీలోని ఆస్పత్రిలో చేరిక

**న్యూఢిల్లీ, జూలై 14:** సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. దీంతో వెంటనే అతడిని ఆస్పత్రిలో చేర్చారు. తీవ్ర ఇన్ఫెక్షన్ కారణంగా దిల్లీలోని ఓ ఆస్పత్రిలో చేరినట్లు- అధికారిక వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఆయన చికిత్సకు స్పందిస్తున్నట్లు తెలిపాయి. ఒకటి,రెండు రోజుల్లో విధులకు హాజరవుతారని పేర్కొన్నాయి. 12న హైదరాబాద్‌లోని నల్సార్ న్యాయ యూనివర్సిటీ- స్నాతకోత్సవంలో జస్టియ్ గవాయ్ పాల్గొన్నారు. ఆ తర్వాతే ఇన్ఫెక్షన్ బారిన పడినట్లు తెలుస్తోంది. అదేరోజు ఉస్మానియా విశ్వవి ద్యాలయం ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించిన ' భారత రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్' అనే అంశంపై జస్టిస్ గవాయ్ ప్రసంగం చేశారు. బాబాసాహెబ్ డా.బీఆర్ అంబేద్కర్ -రాజ్యాంగ సభ భారత రాజ్యాంగం' పేరిట పోస్టల్ కవర్‌ను విడుదల చేశారు. అక్కడి నుంచి ఢిల్లీ చేరుకున్నారు.

# కాలం కాదు.. కాంగ్రెస్ కాటేస్తోంది

- కాళేశ్వరం ఎత్తిపోతలపై తీవ్ర నిర్లక్ష్యం
- రైతులు ప్రశ్నిస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం
- ఎక్స్ వేదికగా కెటిఆర్ ఘాటు విమర్శలు



2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు

(మొదటి పేజీ తరువాయి)

చరిత్ర అని కొనియాడారు. జిల్లా అభివృద్ధి అంతా కాంగ్రెస్ హయాంలోనే జరిగిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో రేషన్ షాపులు తెరవలేదని.. బెల్ట్ షాపులు తెరిచారంటూ వ్యంగ్యంగా అన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తుంటే.. ఓర్వ లేక తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయంటూ మండిపడ్డారు. రైతు పండించిన పంటను కొనుగోలు చేస్తున్నామని.. రైతుకు బోనస్ సైతం ఇస్తున్నామని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల వల్లే నేడు నల్గొండ జిల్లాకు నీళ్లు వస్తున్నాయని గుర్తు చేశారు. పోరాట యోధులను అందించిన గడ్డ నల్గొండ అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పిన తమ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. అయితే తమ ప్రభుత్వం రైతు భరోసా ఎగ్గొట్టిందంటూ దుష్ప్రచారం చేశారని ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతులకు రైతు భరోసా నగదు అందించామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని తెలిపారు. 18 నెలల్లో మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రవేశపెట్టి మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి రూ. 6, 500 కోట్లు ఖర్చు అయిందని వివరించారు. తమ ప్రభుత్వం కొలువు తీరి రెండేళ్లు పూర్తయ్యే సరికి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం.. ఆయన హయాంలోనే కూలేశ్వరం అయ్యిందని ఎద్దేవా చేశారు. కూలేశ్వరం ప్రాజెక్టు దగ్గరే వారిని ఉరి తీసినా తప్పు లేదన్నారు. ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా? అంటూ బీఆర్ఎస్ నేతలకు ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మూడు అడుగులున్న స్థానిక నేత ఎగిరెగిరి పడుతున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లు అవకాశం ఇచ్చినా తుంగతుర్తికి నీళ్లు ఎందుకు తేలేదంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని సీఎం సూటిగా ప్రశ్నించారు. తుంగతుర్తికి నీరు తేవడమంటే.. గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదంటూ బీఆర్ఎస్ నేతకు ఈ సందర్భంగా చురకలంటించారు. దొర ముందు చేతులు కట్టుకుని గ్లాస్‌లో సోడా పోయడమే నీకు తెలుసంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిపై మండిపడ్డారు. సొంత మండలానికి ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీస్‌లే కాదు.. పోలీస్ స్టేషన్ సైతం తెచ్చుకోలేని ఘనత బీఆర్ఎస్ నేతలదంటూ వ్యంగ్యంగా అన్నారు. . నాడు గంజికి లేని మూడు అడుగుల నాయకుడు.. నేడు బెంజి కార్లలో తిరుగు తున్నారంటూ జగదీశ్వర్ రెడ్డిపై వ్యంగ్య బాణాన్ని సీఎం రేవంత్ రెడ్డి సంధించారు. పదేళ్లు అధికారంలో ఉన్నా పేదలకు రేషన్ కార్డు, సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన బీఆర్ఎస్ నేతలకు రాలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3.10 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేశామని.. రేషన్ దుకాణాల వద్ద జనాలు బారులు తీరుతున్నారన్నారు. పంటలకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ఇచ్చామని.. వ్యవసాయం దండగ కాదు.. పండగలా చేశామన్నారు. దేశం తలెత్తుకునేలా వరి ధాన్యం ఉత్పత్తి చేస్తున్నామని చెప్పారు. రైతు రాజు అయినప్పుడే ఇందిరమ్మ ఆత్మశాంతిస్తుందని ఆసక్తిక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం సహాయక సంఘాలను పట్టించుకోలేదు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత స్వయం సహాయక సంఘాలకు పెట్రోల్ బంకులు అప్పగించాం. ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ పవర్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. మూడు అగుడుల వ్యక్తి నన్ను అడ్డుకుంటానని అంటున్నాడు. గ్లాసులో సోడా పోసినంత ఈజీ కాదు.. గోదావరి నీళు తేవడం. ఒక్కసారి అడ్డుకుని చూడు, మా దామన్న చూసుకుంటాడని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ తదతరులు పాల్గొన్నారు.

# గోవా గవర్నర్‌గా అశోక్ గజపతి రాజు

(మొదటి పేజీ తరువాయి)

ప్రొఫెసర్ ఆషిమ్‌కుమార్ ఘోష్ నియమితులయ్యారు. అలాగే తెలుగు రాష్ట్రానికి చెందిన గజపతి రాజు గోవా గవర్నర్‌గా నియమితులు కావడం విశేషం. ఈ మేరకు రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు హరియాణా గవర్నర్‌గా పనిచేసిన బండారు దత్తాత్రేయ పదవీకాలం ముగిసింది. అలాగే మహారాష్ట్ర గవర్నర్‌గా పనిచేసిన విద్యాసాగర్ రావు పదవీకాలం కూడా గతంలోనే ముగిసింది. ఆయనకు మళ్లీ పొడగింపు ఇవ్వలేదు. ఇప్పుడు దత్తాత్రేయకు కూడా పొడగింపు లేదని స్పష్టమయ్యింది. ఇకపోతే విజయనగరం జిల్లా ప్రజలకు, రాష్ట్ర రాజకీయ వర్గాలకు పరిచయం అక్కర్లేని పేరు పూసపాటి అశోక్ గజపతిరాజు. విజయనగర సంస్థానాధీశుల వారసుడే అయినప్పటికీ రాచరికపు పోకడలకు దూరంగా ఉంటూ నిరాడంబర ప్రజానాయకుడిగా అశోకగజపతి రాజు గుర్తింపు పొందారు. నీతి, నిజాయతీలకు నిలువుటద్దంగా నిలిచారు. నమ్మిన సిద్ధాంతాలకు తుది దాకా కట్టుబడే నైజం అశోక్ సొంతం. విజయనగరం మహారాజు అయిన డాక్టర్ పీవీజీ రాజు కుమారుడైన అశోక్ గజపతి రాజు జిల్లా ప్రజలకు రాజుగారిగా చిరపరిచితులు. జిల్లా తెదేపా శ్రేణులు ఆయనను పెద్దాయనగా గౌరవించి ఆ పేరుతోనే సంభోదిస్తుంటాయి. అశోక్ గజపతిరాజు 1951 జూన్ 26న జన్మించారు. గ్వాలియర్‌లోని సింధియా, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, విశాఖలోని ప్రభుత్వ కృష్ణా కళాశాలలో చదువుకున్నారు. పుట్టింది రాజవంశంలోనే అయినా సామ్యవాద భావాలను చిన్నప్పటి నుంచే పుణికి పుచ్చుకున్నారు. విద్యార్థి దశలో కూడా ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారు. ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రభుత్వ దమనకాండను నిరసిస్తూ ప్రత్యక్ష రాజకీయ అరంగేట్రానికి తెరతీశారు. జయప్రకాశ్ నారాయణ, జార్జ్ ఫెర్నాండెజ్, చంద్రశేఖర్ వంటి సోషలిస్టు నాయకుల ఉపన్యాసాలకు ఎక్కువగా అశోక్ ప్రభావితమయ్యారు. 1978లో మొట్టమొదటిసారిగా జనతా పార్టీ తరఫున విజయనగరం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసిన అశోక్ గజపతిరాజు.. 1982లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరారు. నాటి నుంచి ఆ పార్టీలో కీలక సభ్యుడిగా కొనసాగారు. ఆ పార్టీ నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా.. ఒకసారి ఎంపీగా విజయం సాధించారు. 1983, 1985, 1989, 1994, 1999, 2009లో తెదేపా తరఫున గెలిచారు. 2014లో అదే పార్టీ నుంచి లోక్‌సభకు పోటీ- చేసి జయకేతనం ఎగురవేశారు. 2014లో కేంద్ర ప్రభుత్వంలో పౌరవిమానయానశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం మంజూరు విషయంలో కీలకంగా వ్యవహరించారు. అశోక్ సతీమణి సునీలా గజపతిరాజు విజయనగరం మున్సిపల్ ఛైర్మన్‌గా సేవలందించారు. అశోక్ గజపతిరాజుకు అదితి గజపతిరాజు, విద్యా గజపతిరాజు కుమార్తెలు. అదితి గజపతిరాజు ఇప్పుడు టిడిపి తరఫున ఎమ్మెల్యేగా ఉన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలో ఎక్సైజ్, వాణిజ్య, ఆర్థిక, రెవెన్యూ, శాసనసభా వ్యవహారాల శాఖల మంత్రిగా సేవలందించారు. ప్రస్తుతం తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఆయన కొనసాగుతున్నారు. 2024 ఎన్నికల్లో అశోక్‌గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు విజయనగరం ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ముక్కుసూటి తనం వల్ల అప్పుడప్పుడూ ఇబ్బందులు ఎదురవుతున్నా ఆయన తన వైఖరిని మార్చుకోలేదు. అశోక్ గజపతిరాజుకు క్రీడలంటే చాలా ఇష్టం. ఒక దఫా ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా పని చేశారు. ఆయన తన పనులను తానే చేసుకోవడానికి ఎక్కువగా ఇష్టపడుతుంటారు. రోజూ ఉదయం తన కారును తానే తుడుచుకుంటారు. మొక్కలకు నీళ్లు పెట్టడం ఆయన దినచర్యల్లో ఒక భాగం. చివరకు తన పాదరక్షలను కూడా తానే శుభ్రం చేసుకుంటారు. పాదాభివందనాలకు ఆయన ఆమడదూరంలో ఉంటారు. పొగడ్తలను సహించరు. ఇకపోతే ఎన్‌డిఎలో టిడిపి కీలక భాగస్వామి కావడంతో అశోకగజపతికి గవర్నర్ పదవి దక్కింది. చంద్రబాబు కీలకంగా వ్యవహరించి తన నమ్మిన బంటుకు గవర్నర్ పదవి ఇప్పించుకున్నారు.


# వెన్నాడుతున్న కెసిఆర్ పాలనా వైఫల్యాలు

(మొదటి పేజీ తరువాయి)

కరెంట్, ప్రాజెక్ట్‌లు అని అభివర్ణించారు. కాంగ్రెస్ వ్యవసాయం, రైతులకు అండగా నిలిచిందని చెప్పారు. సోమవారం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ నీటిని డిప్యూటీ-సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విడుదల చేశారు. జిల్లాలో 2.50లక్షల ఎకరాలకు పాలేరు రిజర్వాయర్ నుంచి 1500 క్యూసెక్కుల సాగు నీటిని రెండో జోనుకు మంత్రులు విడుదల చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఇవాళ సాగర్ రెండో జోన్‌కు సాగునీరు విడుదల చేశామని తెలిపారు.గత కేసీఆర్ ప్రభుత్వ నిర్ణయాలు తెలంగాణ రాష్ట్రానికి భారంగా మారాయని ఆరోపించారు. రైతులు పండించిన పంటకు పెట్టు-బడిగా రైతు భరోసా, రూ.9 వేల కోట్లు- ఇచ్చామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో సన్నవడ్లకు బోనస్ ఇచ్చామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేదని భట్టి విక్రమార్కమండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే.. వ్యవసాయం, కరెంటు-, ప్రాజెక్టులు అని అన్నారు. ఎపి ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే..మాజీ సిఎం కెసిఆర్ పట్టించుకోలేదని విమర్శించారు. ఆనాడు తప్పిదాలు చేసిందంటే కెసిఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు అని తెలియజేశారు. తప్పులు చేసిన బిఆర్ఎస్ నేతలు ఇప్పుడు తమపై దుష్ప్రచారం చేస్తున్నారని భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టు-కుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. 2,55,324 లక్షల ఎకరాలకు సాగునీటిని విడుదల చేశామని తెలిపారు. గత ఏడాది కనీవినీ ఎరుగని వరదల కారణంగా సాగర్ మెయిన్ కెనాల్ పూర్తిగా కొట్టు-కుపోయిందని.. దానిని పునరుద్ధరించామని తెలిపారు. నాగార్జున సాగర్ ఆయకట్టుకు పూర్తి స్థాయిలో సాగునీరు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. కృష్ణా బేసిన్‌లో వచ్చే నీటితో మొదటి పంటకు ఎలాంటి ఢోకా లేదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వరుణ దేవుడి అండ ఉందని.. ఇది శుభసూచకమని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పచేసినా.. తమ ప్రభుత్వంలో రైతులకు అండగా నిలబడ్డామని నొక్కిచెప్పారు. తొమ్మిది రోజుల్లో రూ. 9 వేల కోట్లు అన్నదాతల ఖాతాలో వేశామని స్పష్టం చేశారు. రైతును రాజు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. ప్రస్తుతం 400 క్యూసెక్కుల నీరు విడుదల చేశామని అన్నారు. రాబోయే 5 రోజుల్లో పూర్తిస్థాయి ఆయక ట్టుకు నీరువిడుదల చేస్తామని తెలియజేశారు. ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా రైతు పథకాలు అమలు చేస్తు న్నామని, రైతుభరోసా రైతులకు ఎకరాలకు రూ.12 వేలు అందించామని, రైతుల ఖాతాల్లో 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు- జమ చేశామని చెప్పారు. సన్న ధాన్యా నికి క్వింటాళ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నామని, రాబోయే రోజుల్లో మిగిలిన పంటలకు కూడా బోనస్ ఇస్తామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# కాలం కాదు.. కాంగ్రెస్ కాటేస్తోంది

- కాళేశ్వరం ఎత్తిపోతలపై తీవ్ర నిర్లక్ష్యం
- రైతులు ప్రశ్నిస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం
- ఎక్స్ వేదికగా కెటిఆర్ ఘాట విమర్శలు



**హైదరాబాద్, జూలై 14:** కాళేశ్వరం నీళ్లను ఎత్తిపో యకుండా చేసిన సర్కార్ నిర్లక్ష్యం వల్ల కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతు న్నాయని బిఆర్ఎస్ నేత కెటిఆర్ మండిపడ్డారు. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో వ్యవసాయాన్ని దండగ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో వచ్చిన నీళ్లు.. కాంగ్రెస్ పాలనలో ఎందు కు రావడం లేదని రైతులే ప్రశ్నిస్తున్నారన్నారు. రైతులకు కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని కేటీఆర్ ట్వీట్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి కేటీఆర్ ఫైర్ అయ్యారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా మాజీ మంత్రి స్పంది స్తూ.. 'కాలం కాటేయడం లేదు.. కాంగ్రెస్ కాటేస్తున్నది. కరువు కాటేయడం లేదు.. కాలువల్లో నీళ్లు వారించ కుండా కాంగ్రెస్ కాటేస్తున్న ది. బీఆర్ ఎస్ పాలనలో వచ్చిన కాళేశ్వరం నీళ్లు.. కాంగ్రెస్ పాల నలో ఎందుకు రావడం లేదని రైతన్నలు ప్రశ్నిస్తున్నా రు. దాదాపు ఆరువందల మీటర్ల ఎత్తున ఎగిసిన కాళేశ్వరం నీళ్లు సుమారు 450 కిలోమీటర్ల దూరం ప్రయాణించి సూర్యాపేట జిల్లా లోని పెన్‌పహాడ్ మండలంలో రావిచె రువు వరకు చేరి రైతుల పొలాలను తడిపిన నీళ్లు నేడెందుకు పారడం లేద ని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు. శ్రీరాం సాగర్ కింద 2001లో పూర్తయిన కాకతీయ వరద కాలువ 22 ఏళ్ల తర్వాత కాళేశ్వరం ఎత్తిపోతల మూలంగా 153 కిలోమీటర్లు ప్రయాణించి చివరి ఆయకట్టు-కు చేరాయి.

# తెలంగాణ హైకోర్టు సిజెగా జస్టిస్ ఆపరేష్ కుమార్ సింగ్

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించడంతో ఈ బదిలీ అమలులోకి వచ్చింది. సోమవారం విడుదల చేసిన కేంద్ర నోటిఫికేషన్ ప్రకారం నాలుగు రాష్ట్రాల హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల బదిలీలు జరిగాయి. అందులో భాగంగా త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌ను తెలంగాణ హైకోర్టుకు నియమించారు. జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌కు ఇది ఒక కీలక బాధ్యత. 2023 ఏప్రిల్ 11న ఆయన త్రిపుర హైకోర్టు సీఎంజేగా నియమితులయ్యారు. ఆయనకు పుట్టిన కోర్టుగా జార్ఖండ్ హైకోర్టు గుర్తింపు ఉంది. న్యాయరంగంలో ఆయనకు ఉన్న అనుభవం, తీర్పుల్లో ఆయన చూపిన నిష్పక్షపాతత, న్యాయశాస్త్రంపై గల లోతైన అవగాహన తెలం గాణ న్యాయవ్యవస్థకు తోడ్పాటును అందించనుందని న్యాయవర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

# కృష్ణా, గోదావరి జలాల్లో వాటాకు పట్టు

## - 16న జరిగే సమావేశంపై కసరత్తు



**/హైదరాబాద్, జూలై 14:** కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును సద్విని యోగం చేసుకోవాలని, న్యాయపరంగా రావాల్సిన నీటి వాటా ల సాధనకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయించారు. కృష్ణాపై తెలంగాణలో ఉన్న ప్రాజెక్టులకు వెంటనే క్లియరెన్స్ ఇవ్వాలని, నీటి కేటాయింపులతో పాటు- ప్రాజెక్టుల నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరనున్నారు. కృష్ణాతో పాటు- గోదావరి జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను పరిరక్షించుకోవటంతో పాటు-, ఇంతకాలం జరిగిన అన్యాయానికి శాశ్వతమైన పరిష్కారాలను సాధించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆయన సూచనలతో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర జల వనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్ కు లేఖ రాశారు. ఈనెల 16న ఢిల్లీలో కేంద్ర జల శక్తి మంత్రితో సమావేశమై తెలంగాణ నీటి వాటాల సాధనతో పాటు-, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులు, నీటి కేటాయింపులు, కొత్త ప్రాజెక్టులకు పట్టుబట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. 'కృష్ణా నదీ జలాల వినియోగంలో ఇంతకాలం తెలంగాణకు తీరని ద్రోహం జరిగింది. గడిచిన పదేండ్లలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కృష్ణా జలాల్లో న్యాయపరంగా రావాల్సిన నీటి కోటా సాధించటంలో దారుణంగా విఫలమైంది. తెలంగాణకు 299 టీ-ఎంసీలు మాత్రమే నీటి వాటాకు అంగీకరించి ఏపీకి 512 టీ-ఎంసీలు కట్టబెట్టింది. శ్రీశైలం ఎగువన ఏపీ అక్రమంగా నిర్మించుకున్న ప్రాజెక్టులన్నింటికీ వంత పాడి, కృష్ణా నీళ్లను ఏపీ యధేచ్ఛగా మళ్లించుకుంటే మౌనం వహించింది. ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణాపై నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు ఇవ్వకుండా అసంపూర్తిగా వదిలేసింది. అటు-గోదావరిపై తుమ్మిడిహెట్టిపై చేపట్టిన ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టును రూ.11 వేల కోట్లు- ఖర్చు చేసిన తర్వాత పక్కనబెట్టింది. దానికి బదులు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి రూ. లక్ష కోట్లకు పైగా ప్రజాధనం దుర్వినియోగం చేసిందని ప్రకటనలో పేర్కొన్నారు.

# కవిత త్వరలోనే కాంగ్రెస్‌లో చేరుతుంది: తీన్మార్ మల్లన్న

- కవిత తొత్తుగా మారిన మేడిపల్లి సీఐ
- ఎమ్మెల్సీ చింతపండు నవీన్ (తీన్మార్ మల్లన్న) విమర్శలు




**హైదరాబాద్, జూలై 14:** ప్రభుత్వ పెద్దలపై తీన్మార్ మల్లన్న విమర్శలు చేశారు. బిసి రిజర్వేషన్ల కోసం పోరాడుతున్న తనపై కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతి కార్యకర్తలు దాడి చేస్తే అండగా నిలవాల్సింది పోయి కవితకు మద్దతు తెలిపి తననే విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. పీర్జాదిగూడలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. తనపై తెలంగాణ జాగృతి జరిపిన దాడిని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కూడా స్వాగతించలేదని.. కానీ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ ఇతర కాంగ్రెస్ పెద్దలు ప్రెస్ మీట్ పెట్టి మరీ కవితకు అండగా నిలిచారని.. ఇంతకన్నా దరిద్రం ఇంకేం ఉంటుందని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పార్టీకి కల్వకుంట్ల కవితకు అనధికారిక ఒప్పందం నడుస్తుందని మల్లన్న ఆరోపించారు. ఇటీవల ముగ్గురు మంత్రుల ప్రమాణ స్వీకారం జరిగినప్పుడే కవిత సైతం మంత్రిగా ప్రమాణం చేసే అవకాశం ఉండేదని.. ఇది నిజమో కాదో కాంగ్రెస్ పెద్దలు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కవిత కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధమైందని జోస్యం చెప్పారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే ఆర్డినెన్స్ రాకంటే ముందే కవిత సంబరాలు చేయడం కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఆమెకు అండగా నిలవడం చూస్తుంటే కవిత కాంగ్రెస్ ములాకత్ కావడం అని స్పష్టమవుతుందన్నారు. మేడిపల్లి సిఐ గోవిందరెడ్డి ఎమ్మెల్సీ కవిత ఆదేశాల మేరకు పనిచేస్తున్నాడని, తనపై దాడి జరిగితే తనపైనే కేసులు నమోదు చేయడం ఏంటని ప్రశ్నించారు. సిఐ గోవింద్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిసిపికి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి సైతం ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ విషయంపై బిసి కమిషన్ సైతం స్పందించిందని ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

# బిసి రిజర్వేషన్లకు కేంద్రంపై ఒత్తిడి తెండి

- బిజెపి నేతలకు మంత్రి పొన్నం డిమాండ్



**హైదరాబాద్, జూలై 14:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఎందుకు ఆమోదించడంలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించాల్సిన బాధ్యత రాష్ట్ర భాజపా నేతలపై ఉందన్నారు. రాష్ట్రపతితో ఆమోదింపజేసి.. 9వ షెడ్యూల్‌లో చేర్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మంత్రివర్గం లేదా అఖిలపక్షం దిల్లీకి వచ్చేందుకు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. భారత రాష్ట్ర సమితి, భాజపాలో ఉన్న బీసీ నేతలు వాళ్ల అధిష్ఠానంపై ఒత్తిడి పెంచాలి. బీసీల రిజర్వేషన్లకు అడ్డుపడే పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి.

# అప్పులపాలయ్యా నా కారు ఫైనాన్స్ వాళ్లు తీసుకెళ్లారు

**తూర్పుగోదావరిజిల్లా :** గతంలో అష్టఐశ్వర్యాలతో తూగినటువంటి నా కుటుంబం.. ఈ రోజు చాలా పేదరికంలో ఉంది.. అప్పులపాలయ్యాం.. నా కారు కూడా ఫైనాన్స్ వాళ్లు తీసుకెళ్లారు. ప్రస్తుతం నా అల్లుడి కారు వాడుతున్నా".. అంటూ తూర్పు గోదావరి జిల్లా రాజానగరం జనసేన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ గా మారి ంది.. జనసేన పార్టీ నియోజవర్గ సమావేశంలో పాల్గొన్న జనసేన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఈ వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు గొప్పగా బతికిన మా కుటుంబం ఇప్పుడు పేదరికంలో ఉంద న్నారు. రాజకీయాల కారణంగా అప్పులపాలైపోయానని అన్నా రు. తన కారును కూడా ఫైనాన్స్ వాళ్లు తీసుకెళ్లిపోయారని.. ప్రస్తుతం తన అల్లుడి




కారును వాడుతున్నానని.. అలాంటిది కార్యకర్తల పరిస్థితి ఎలా ఉంటుందో తనకు తెలుసని.. మన లదరికీ మంచి రోజులు వస్తాయని బత్తుల బలరామకృష్ణ చెప్పుకొ చ్చారు. అయినా నమ్ముకున్న కార్యకర్తలకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.పదవుల కోసం రాజకీయాల్లోకి రాలేదని.. కమి ట్మెంట్ ముఖ్యమని బత్తుల బలరామకృష్ణ చెప్పారు. తన ఆస్తిని అమ్మానని.. అవసరమైతే పిల్లల ఆస్తి కూడా అమ్మి కార్యకర్తలను గెలిపిస్తానని జనసేన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. కాగా దీనికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది.

# వర్షాలు సమృద్ధిగా కురుస్తాయి మహమ్మారి వెంటాడుతుంది


**సికింద్రాబాద్:** సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి బోనాల జాతరలో ప్రధాన ఘట్టమైన రంగంకార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మాతంగి స్వర్ణలతభ విష్యవాణి వినిపించారు. ఈ ఏడాది వర్షాలు తప్పకుండా కురుస్తాయని, పాడి పంటలు సమృద్ధిగా పండుతాయని చెప్పారు. రాబోయే రోజుల్లో మహమ్మారి వెంటాడుతుందని, అగ్నిప్రమాదాలు కూడా సంభవిస్తాయని తెలిపారు. జాగ్రత్తగా ఉండాలని భక్తులను హెచ్చరించారు. రాష్ట్రాన్ని, దేశాన్ని కాపాడే భారం తనదని చెప్పారు. బాలబాలికలను మీరు విచ్చలవిడిగా వదిలేస్తున్నారని, కానీ నేను కడుపులో పెట్టుకుని కాచుకుంటున్నాని చెప్పారు. కాలం తీరితే ఎవరు ఏది అనుభవించాలో అది అనుభవిస్తారని, తాను అడ్డురానని పేర్కొన్నారు.'బోనాల జాతరకు సంతోషంగా సాకలు పోసి బాగా చేశారు. ప్రతీసారి చేసినట్టే ఈ సారి కూడా



పొరపాటు చేశారు. ప్రతి సంవత్సరం చెబుతునా.. నా బిడ్డలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటాను. నా పూజలు అన్ని సక్రమంగా జరిపించాలి. వేల రాసులు నేను రప్పించుకుంటున్న. నాకు రక్తం బలి ఇవ్వడం లేదు. మీరు మాత్రం ఆరగిస్తారు. నాకు మాత్రం ఇవ్వడం లేదు.. నాకు సరిగ్గా పూజలు చెయ్యక పోతే రక్తం కక్కుకొని చస్తారు.నాకు పూజలు సరిగ్గా జరిపించడం లేదు.. అందుకే మరణాలు పెరుగుతున్నాయి. నేను అస్సలు ఆ విషయంలో అడ్డుపడను. నాకు రక్తం బలి కావాలి. నన్ను కొలిచే వారికి నేను ఎప్పుడు తోడుగా నిలబడుతాను. రాబోయే రోజుల్లో మహమ్మారి వస్తుంది. ప్రజలు జాగ్రత్త ఉండాలి. అగ్ని ప్రమాదాలు బాగా జరుగుతాయి. ఈ సంవత్సరం కూడా వర్షాలు బాగా కురుస్తాయి. ఐదు వారాలు పాటు నాకు పూజలు, సాక పోసి ఆనంద పరచాలి. నాకు రక్తం చూపించండి లేకపోతే అల్లకల్లోలం జరుగుతుంది. నా రూపాన్ని పెట్టడానికి కూడా అడ్డుపడుతున్నారు.' అని మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు.

# అమరావతిలో రూ.2,200 కోట్లతో బిట్స్ క్యాంపస్ ఏర్పాటు

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే ప్రతిష్టాత్మక విద్యా సంస్థలకు వేదికగా మారుతోంది. ప్రఖ్యాత విద్యాసంస్థ బిర్లా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (బిట్స్) తన క్యాంపస్‌ను రాజధాని అమరావతిలో ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అమరావతిలో బిట్స్ క్యాంపస్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు బిర్లా గ్రూప్ ఛైర్మన్ కుమార మంగళం బిర్లా ప్రకటించారు. రూ. 2వేల కోట్ల పెట్టుబడితో, డిజిటల్ ఫస్ట్ ఆపరేషన్స్‌తో, ఏఐ, ఐఓటి ఇంటిగ్రేట్ క్యాంపస్‌ను నిర్మిస్తున్నట్టు తెలిపారు. 7000 మంది విద్యార్థులు చదువుకునే విధంగా ఈ క్యాంపస్ నిర్మిస్తామని ఆయన అన్నారు. 7,000 మంది విద్యార్థులకు చదువుకునేలా క్యాంపస్‌ఈ క్యాంపస్‌ను 7,000 మంది విద్యార్థులు చదువుకునేందుకు వీలుగా నిర్మించబోతున్నట్టు ఆయన తెలిపారు. ఇది తెలుగురాష్ట్రాల్లో అత్యున్నత విద్యకు మార్గ దర్శకంగా మారుతుందని ఆయన అన్నారు. అమరావతిలో ఇలాంటి శాస్త్రీయ, సాంకేతిక విద్యా సంస్థల ఏర్పాటు రాష్ట్ర విద్యారంగ అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్



విద్యార్థులకి ప్రపంచ స్థాయి అవకాశాలను కల్పించ డమే ఈ క్యాంపస్ లక్ష్యమని ఆయన తెలిపారు.అయితే రాజస్థా న్‌లోని పిలానీలో ఉన్న ఈ బిట్స్ విశ్వవిద్యాలయానికి ఇప్పటికే హైదరాబాద్, గోవా దుబాయ్‌లో పలు క్యాంపస్‌లు ఉండగా తాజాగా అమరావతిలోనూ బిట్స్ క్యాంపస్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు బిర్లా ఛైర్మన్ కుమార మంగళం బిర్లా ప్రకటించారు. అయితే అమరావతిలో 50 ఎకరాల విస్తీర్ణంలో ఈ క్యాంపస్‌ను నిర్మించే దుకు బిట్స్ ప్రతినిధులు కసరత్తు చేస్తున్నారు.ఈ అంశంపై ఇప్పటికే బిట్స్ ప్రతినిధులు రాష్ట్ర ప్రభు త్వంలో చర్చలు కూడా జరిపినట్టు లుస్తో ంది.వెంకటపాలెంలోని బైపాస్ వద్ద క్యాంసర్ ఏర్పాటుకు స్థలాన్ని కూడా చూశారు. అయితే గతంలో ఇక్కడ స్థలాన్ని పరిశీలించిన బిట్స్ ప్రతినిధులు అమరావతిలో తమ క్యాంపస్‌ను ఏర్పాటు చేసేందుకు ఉన్న అనుకూలతలను వారి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినట్టు తెలుస్తోంది. దీనిపై తమ ప్రతినిధులతో చర్చించిన ఛైర్మన్ కుమార మంగళం బిర్లా తాజాగా అమరావతిలో బిట్స్ క్యాంపస్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు.

# మహానగరంలో ట్రాఫిక్ సమస్యలకు చెక్

**హైదరాబాద్ :** నిత్యం వేల సంఖ్యలో రాకపోకలు సాగించే వాహనాలు. వాటి హారన్ల మోతల మధ్య ట్రాఫిక్ నియంత్రణ విధులు నిర్వర్తించాలంటే కత్తి మీద సామే! ప్రధానంగా భాగ్యనగరంలో ఈ తరహా విధులు అంటే సమస్యలతో కుస్తీ పట్టడమే. అయితే పలు కూడళ్లలో ట్రాఫిక్ పోలీసులకు అండగా ట్రాఫిక్? మార్షల్స్? నిలుస్తున్నారు. పోలీసుల విధుల్లో భాగస్వాములవుతూ ట్రాఫిక్‌కు చెక్ పెడుతున్నారు.అధికారిక గణంకాల ప్రకారం, హైదరాబాద్ మహానగరంలో రోజూ 80 లక్షల వాహనాలు రోడ్లపై రాకపోకలు సాగిస్తున్నాయి. వీటికి తోడు అదనంగా వెయ్యికి పైగా కొత్త వాహనాలు రోజూ రోడ్లపైకి వస్తున్నాయి. ప్రధాన కూడళ్లన్నీ ఉదయం, సాయంత్రం సమయాల్లో రద్దీగా ఉంటున్నాయి. ట్రాఫిక్ నియంత్రించే పోలీసుల మీద తీవ్ర ఒత్తిడి ఉంటోంది. ఒకవైపు నియంత్రణ మరోవైపు నిబంధనలు పాటించని వాహనదారులపై దృష్టి పెట్టడం కష్టతరంగా మారుతోంది. ఒత్తిడి తగ్గించడంతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను పూర్తిస్థాయిలో చేపట్టేందుకు సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ అధికారులు ట్రాఫిక్ మార్షల్స్ పేరిట కొందరికి ట్రైనింగ్ ఇచ్చి ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వాములను చేశారు.హైదరాబాద్ లో ట్రాఫిక్ సమస్యలకు చెక్ – త్వరలో మార్షల్స్? వచ్చేస్తున్నారు %118 మంది ట్రాఫిక్ మార్షల్స్ : వాహనాల రద్దీ క్రమబద్ధీకరణకు ట్రాఫిక్ కానిస్టేబుళ్లతో పాటు ట్రాఫిక్ మార్షల్స్ కూడా రహదారులపై విధులు నిర్వర్తిస్తున్నారు.



గతేడాది మేలో ట్రాఫిక్ మార్షల్స్ విధానం ప్రారంభమైంది. ప్రారంభంలో సైబరాబాద్ కమిషనరేట్ వ్యాప్తంగా ఎస్?ఎస్?సీ ద్వారా 50 మంది మార్షల్స్ నియామకం జరగ్గా, ప్రస్తుతం వారి సంఖ్య 118కి చేరింది. వీరిలో పురుషులతో పాటు మహిళలు కూడా ఉన్నారు. వీరంతా సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో పనిచేస్తున్నారు.ట్రాఫిక్ మార్షల్స్ ఉద్యోగులను ఎస్సీఎస్సీ కార్పొరేషన్ ద్వారా వారిని ఎంపిక చేస్తాం. వారిని టీటీఐలో ట్రైనింగ్ ఇచ్చి వారికి జంక్షన్ చూడటం, మిగతా అన్ని నేర్పించి వారిని కానిస్టేబుల్?గానే డ్యూటీలోకి తీసుకోవడం జరుగుతోంది. ప్రస్తుతం 118 మంది మార్షల్స్ ఉన్నారు. ఇంకొంతమందిని ట్రాఫిక్? మార్షల్స్?గా తీసుకుంటాం." – సాయి మనోహర్, మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీపదో తరగతి ఉత్తీర్ణత సాధించిన వారికి అవకాశం : ఏజెన్సీల ద్వారా ఎంపిక చేసిన చురుకైన వారు కనీసం ఇంటర్, పదో తరగతి ఉత్తీర్ణులైన వారికి అవకాశం కల్పిస్తున్నారు. సైబరాబాద్ పరిధిలోని ఐటి సంస్థలు కొందరిని ఎంపిక చేసి మార్షల్స్‌గా పంపిస్తున్నారు. అయితే వీరికి పోలీసులు ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై శిక్షణ ఇచ్చి విధుల్లోకి తీసుకుంటున్నారు. ప్రధానంగా రద్దీగా ఉండే గచ్చిబౌలి, కూకట్‌పల్లి, కేపీహెచ్?బీ, మియాపూర్, ఐటీ కారిడార్ వంటి ప్రాంతాల్లో వీరి సేవలను ఎక్కువగా వినియోగిస్తున్నట్లు ఉన్నతాధికారులు చెబుతున్నారు. పెరుగుతున్న అవసరాల దృష్ట్యా మార్షల్స్ సంఖ్యను 500 వరకు పెంచాలని పోలీసు అధికారులు భావిస్తున్నారు.వారు విధులు నిర్వహిస్తూ : సైబరాబాద్ కమిషనరేట్‌లో ఎక్కువగా ఐటీ సంస్థలు ఉండడంతో ఉదయం, సాయంత్రం వేళ వాహనాల రద్దీ అధికంగా ఉంటోంది. వాహనదారులు ట్రాఫిక్‌లో గమ్యస్థానాలకు చేరేందుకు గంటల తరబడి ప్రయాణించాల్సి వస్తోంది. ఇందుకోసం రద్దీ ఎక్కువగా ఉండే కూడళ్ల వద్ద ట్రాఫిక్ పోలీసులతో పాటు మార్షల్స్ కూడా విధులు నిర్వర్తిస్తున్నారు. సైబరాబాద్ కమిషనరేట్‌లో మార్షల్ విధానం సత్ఫలితాలివ్వడంతో ఇదే తరహాలో హైదరాబాద్, రాచకొండ కమిషనరేట్లలో కూడా ట్రాఫిక్ మార్షల్స్ నియామకంపై అధికారులు దృష్టి సారిస్తున్నారు.

# తెలంగాణ రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ ఏర్పాటు చేయాలి

**హనుమకొండ జులై 14:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కేంద్రంగా గత కొంతకాలంగా వరుసగా జరుగుతున్న కొన్ని సంఘటనల, అవినీతి ఆరోపణల దృష్ట్యా హెచ్‌సీఏని పూర్తిగా రద్దు చేయాల్సిన అవసరం ఎంతగానో ఉందని వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి మార్నేని ఉదయభానురావు పిలుపునిచ్చారు. ఆదివారం హనుమకొండలోని రామారావు క్రికెట్ క్లబ్(ఆర్ఎంసీసీ) ప్రధాన కార్యాలయంలో విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు.జిల్లా క్రికెట్ సంఘం ప్రధాన కార్యదర్శిగా 13 సంవత్సరాల క్రితం పనిచేసిన కాలంలో పలుమార్లు జిల్లా క్రికెట్ సంఘం అభివృద్ధిపై పలు విషయాలు హెచ్‌సీఏ రాష్ట్ర కార్యవర్గం దృష్టికి తీసుకెవెళ్లినప్పటికీ తూతూమంత్రంగా కంటి తుడుపు చర్యలు మాత్రమే చేసి చేతులు దులుపుకున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, బీసీసీఐ కలిసి రాష్ట్ర క్రికెట్ సంఘం అభివృద్ధి అలాగే గ్రామీణ, మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయి కార్యవర్గాలను ప్రక్షాళనచేసి హైదరా



బాద్ క్రికెట్ సంఘం స్థానంలో తెలంగాణ రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ ఏర్పాటు చేసి క్రికెట్ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.ఇదే విషయమై గతంలో మైసూర్ క్రికెట్ అసోసియేషన్‌గా ఉన్న కర్ణాటక ప్రాంత సంఘాన్ని అనంతరం కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్‌గా అలాగే మద్రాస్ క్రికెట్ అసోసియేషన్ పేరును తమిళనాడు క్రికెట్ అసోసియేషన్‌గా మార్చిన విధానాన్ని ఆయన సమావేశంలో గుర్తుచేశారు. హెచ్‌సీఏను గుప్పిట్లో పెట్టుకొని అవినీతి, బంధుప్రీతితో ప్రతిభగల క్రీడాకారులకు అన్యాయం చేస్తున్నారని, ఒక గ్రామీణ ప్రాంత యువకుడు రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి క్రికెట్ క్రీడాకారుడిగా రాణించే అవకాశాల్లేవన్నారు. ఈ సమావేశంలో జిల్లా క్రికెట్ సంఘం మాజీ సంయుక్త కార్యదర్శి బండారి ప్రభాకర్, జిల్లా క్రికెట్ సంఘం మాజీ కార్యవర్గ సభ్యులు మట్టెడ కుమారస్వామి పాల్గొన్నారు.

# 14 ప్రత్యేక రైళ్లను ప్రకటించిన దక్షిణ మధ్య రైల్వే.



**చర్లపల్లి** చర్లపల్లి–ధర్మవరం మధ్య 14 ప్రత్యేక రైళ్లు నడిపించనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ఈ రైళ్లు ఆదివారం నుంచి ఈ నెల 28 వరకు రాకపోకలు సాగిస్తాయని పేర్కొంది. చర్లపల్లి–ధర్మవరం (07003) రైలు ప్రతి ఆదివారం నడుస్తుందని, ఆయా రోజుల్లో రాత్రి 7.55 గంటలకు బయలుదేరి మరుసటి రోజు మధ్యాహ్నం 3 గంటలకు గమ్యస్థానం చేరుకుంటుందని పేర్కొంది. ధర్మవరం–చర్లపల్లి (07004) రైలు సోమవారం సాయంత్రం 4.40 గంటలకు బయలుదేరి.. మరుసటిరోజు సాయంత్రం 6.30 గంటలకు చర్లపల్లికి చేరుతుందని వివరించింది. ఈ రైలు నల్గొండ, మిర్యాలగూడ, నడికుడ, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, శ్రీకాళహస్తి, రేణిగుంట, తిరుపతి, పాకాల, పీలేరు, కలికిరి, మదనపల్లె, కదిరి స్టేషన్లలో ఆగుతుందని పేర్కొంది. ఈ రైలులో ఫస్ట్ ఏసీ, సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ, స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు అందుబాటులో ఉన్నాయని చెప్పింది.

# హై టెన్షన్ వైర్లు తగిలి గృహిణి మృతి

**ఖమ్మం రూరల్:** ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ ప్రజలకు హై టెన్షన్ కరెంటు తీగలు శాపంగా మారుతున్నాయి. కొన్ని సంవత్సరాలుగా ఈ సమస్య నుంచి తమను విముక్తి కల్పించాలని ప్రజాప్రతినిధులు, అధికారులకు విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోతున్నది. గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మండలంలో హై టెన్షన్ కరెంటు వైర్ల సమస్యను తీరుస్తామని హామీ



సైతం ఇవ్వడం జరిగింది. అయితే దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడి లాగానే మిగిలిపోతుంది. ఏడాది క్రితం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సాయి గణేష్ నగర్‌లో ఓ బాలుడు హై టెన్షన్ వైర్లకు బలై ప్రాణాలు విడిచాడు.ఆ సంఘటన మరువక ముందే తాళ్లేసి తండా చిన్నతండ తండాలో సైతం పలు విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. తాజాగా సోమవారం ఉదయం ఖమ్మం రూరల్ మండలం కసన తండాలో మరోసారి ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామంలోని మారుతీ ముత్తమ్మ అనే మహిళ ఇంటి గోడపై బట్టలు ఆరవేసే క్రమంలో హై టెన్షన్ వైర్లు తగలడంతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. దీంతో తండావాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐటెన్షన్ వైర్ల సమస్యను స్థానిక అధికారులు మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ ఫలితం కనిపించలేదని వాపోయారు. ఉత్తమ మరణంతో కాసనా తండ గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు నెలకొన్నాయి.

# జ్యోతీబాపూలే హాస్టల్ పైనుంచి దూకి ఐదో తరగతి విద్యార్థిని ఆత్మహత్య

**యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్:** చౌటుప్పల్ మండలం తుప్రాన్‌పేటలో విషాదం చోటుచేసుకున్నది. జ్యోతీబా పూలే హాస్టల్ భవనంపై నుంచి దూకి ఐదో తరగతి విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నది. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన సంధ్య తూప్రాన్‌పేటలోని జ్యోతీబా పూలే గురుకుల పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్నది. ఇంటీవలే ఇంటికి వెళ్లిన సంధ్య.. ఆదివారమే గురుకులానికి వచ్చింది. సోమవారం ఉదయం హాస్టల్ భవనం నాలుగో



అంతస్థు పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. హాస్టల్‌లో ఉండటం ఇష్టం లేక బలవన్మరణం చెందినట్లు సమాచారం. కాగా, ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

# మహిళా రోగిపై వార్డుబాయ్ అత్యాచారయత్నం

**హైదరాబాద్ :** మహిళలకు బయటే కాదు ఆస్పత్రుల్లో కూడా రక్షణ లేకుండా పోయింది. బెడ్ మీద చికిత్స తీసుకుంటున్న రోగులను కూడా కామాందులు వదలడం లేదు. హైదరాబాద్ లో నగరం నడిబొడ్డున ఉన్న ఆస్పత్రిలో దారుణం చోటు చేసుకుంది. పేషెంట్‌పై అత్యాచారయత్నం చేశారు వార్డ్ బాయ్. మహిళా అరుపులతో వెంటనే అప్ర




మత్తయ్యారు సిబ్బంది. విద్యానగర్‌లోని ఆంధ్రా మహిళా సభ ఆస్పత్రిలో చోటు చేసుకుంది ఈ దారుణం.మహిళా పేషెంట్‌పై వార్డ్ బాయ్ అత్యాచారయత్నానికి ప్రయత్నించాడు. బాధితురాలి కేకలతో బంధువులు అప్రమత్తమయ్యారు. వార్డ్ బాయ్‌ని చితకబాదారు బాధితురాలి కుటుంబ సభ్యులు. అనంతరం నల్లకుంట పోలీసులకు ఫిర్యాదు చేడయంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఆస్పత్రిలో అత్యాచారయత్నానికి పాల్పడ్డ నిందితుడిని కఠినంగా శిక్షించాలని బాధితురాలి కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు.

# ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును ఢీకొన్న లారీ ఇద్దరికీ తీవ్ర గాయాలు

**ఖమ్మంజిల్లా కారేపల్లి, జూలై 14 :** ప్రయాణికులను దింపేందుకు ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును లారీ ఢీకొనడంతో ఇద్దరు ప్రయాణికులతో పాటు ఆర్టీసీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం ఖమ్మం జిల్లా కారేపల్లి మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం వైపు నుండి ఇల్లెందు వెళ్తున్న ఆర్టీసీ బస్సు కామేపల్లి స్టేజీలో ప్రయాణికులను దింపేందుకు ఆగింది. దీంతో



వెనుక నుండి వేగంగా వస్తున్న యాష్ లారీ అదుపుతప్పి ముందున్న ఆర్టీసీ బస్సును బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ఆర్టీసీ డ్రైవర్ అంజితో పాటు ప్రయాణికులు రమాదేవి, శ్రీవిద్య భూక్యశౌర్య, సీతకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ప్రమాద స్థలానికి చేరుకున్న కామేపల్లి, కారేపల్లి పోలీసులు క్షతగాత్రులను 108 సహాయంతో ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 47 మంది ప్రయాణికులు ఉన్నట్లు కండక్టర్ బి.ఉపేందర్ తెలిపారు. లారీ డ్రైవర్ ని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# ముదిగొండ గిరిజన బాలికల ఆశ్రమ

## పాఠశాలలో ఫుడ్ పాయిజన్ 13 మందికి అస్వస్థత



**దేవరకొండ రూరల్, జూలై 14 :** నల్లగొండ జిల్లా దేవరకొండ మండలం ముదిగొండలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో 13 మంది విద్యార్థినిలు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలతో ఇబ్బంది పడుతున్న విద్యార్థినులను చికిత్స కోసం సోమవారం దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆదివారం సాయంత్రం విద్యార్థినిలకు స్నాక్స్ గా బొబ్బెర్లు, రాత్రి చికెన్‌తో కూడిన భోజనం అందించారు. కొద్దిసేపటి తర్వాత పలువురు విద్యార్థినులు వాంతులు, విరోచనాలు చేసుకున్నారు. దీంతో ఆశ్రమ పాఠశాల ఏఎన్ఎం పాఠశాలలోనే ప్రాథమిక చికిత్స చేయడం జరిగింది. సోమవారం ఉదయంవిద్యార్థినిలకు స్నాక్స్ గా బొబ్బెర్లు, పులిహోర తిన్న తర్వాత విద్యార్థినిలకు మళ్లీ వాంతులు, విరోచనాలు కావడంతో దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## మనీలాండరింగ్ కేసు ఈడీ విచారణకు హాజరైన రాబర్ట్ వాద్రా



**హర్యానా:** ప్రముఖ వ్యాపార వేత్త, వయనాడ్ ఎంపీ ప్రియాంకా గాంధీ భర్త రాబర్ట్ వాద్రా ఈడీ విచారణకు హాజరయ్యారు. ఇవాళ ఉదయం భార్య ప్రియాంకా గాంధీతో కలిసి ఈడీ కార్యాలయానికి వెళ్లారు. ఈడీ ముందు విచారణకు హాజరయ్యారు.కాగా, యూకేకు చెందిన ఆయుధాల కన్సల్టెంట్ సంజయ్ భండారీ కి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో రాబర్ట్ వాద్రా వాంగ్మూలాన్ని రికార్డ్ చేయడానికే ఈడీ సమన్లు జారీ చేసింది. వాస్తవానికి జూన్? 10నే రాబర్ట్ వాద్రా ఈడీ విచారణకు హాజరు కావాల్సి ఉంది. కానీ 56 ఏళ్ల వాద్రా తనకు జూన్? 9న ఫ్లూ లాంటి లక్షణాలు ఉన్నాయని, ప్రోటోకాల్ ప్రకారం కొవిడ్ టెస్ట్ చేయించుకున్నానని చెప్పి గైర్హాజరు అయ్యారు. దీంతో ఆయనకు ఈడీ మరోసారి సమన్లు పంపింది. జూన్? 17న తమ ముందు హాజరు కావాలని రాబర్ట్ వాద్రాను ఈడీ కోరింది. అయితే, అప్పుడు కూడా ఈడీ సమన్లను రాబర్ట్ వాద్రా దాటవేశారు. ఇప్పుడు తాజాగా విచారణకు హాజరయ్యారు. మరోవైపు హర్యానాలో 2008 భూ ఒప్పందానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో రాబర్ట్ వాద్రాను ఈ ఏడాది ఏప్రిల్‌లో ఈడీ పలుమార్లు ప్రశ్నించిన విషయం తెలిసిందే.

## యెమెన్‌లో కేరళ నర్సుకు మరణశిక్ష ఏమీ చేయలేమన్న కేంద్రం



**న్యూఢిల్లీ:** యెమెన్‌లో వ్యాపార భాగస్వామిని హత్య చేసిన కేసులో కేరళ నర్సు నిమిష ప్రియను ఈనెల 16వ తేదీన ఉరి తీయనున్న విషయం తెలిసిందే. ఆమెకు మరణశిక్ష అమలు చేసేందుకు యెమెన్ సర్కారు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో ఆ మరణదండనను అడ్డుకోవాలని కోరుతూ ఆమె కుటుంబం ఇవాళ భారత సుప్రీంకోర్టును ఆశ్రయించారు. నిమిష ప్రియ ఉరిశిక్షను ప్రభుత్వం అడ్డుకోలేదన్న అభిప్రాయాన్ని సుప్రీంకోర్టు వ్యక్తం చేసింది. ఈ అంశంపై ఇవాళ కోర్టుకు ప్రభుత్వం తన అభిప్రాయాన్ని వెల్లడించింది. ఇది చాలా దురదృష్టకరమని, కానీ ఏం చేయాలన్న దానిపై పరిమితులు ఉంటాయని అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి కోర్టుకు తెలిపారు. నిమిషి ప్రియ మరణశిక్ష అమలును అడ్డుకునేందుకు ఒకే ఒక్క దారి ఉందని, బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తే నిమిష ప్రియకు శిక్ష తప్పే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వం చెప్పింది. బ్లడ్ మనీ రూపంలో బాధిత కుటుంబానికి 8.6 కోట్లు సమర్పించేందుకు కేరళ నర్సు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.నిమిష ప్రియ ఉరిని అడ్డుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేసినట్లు అటార్నీ జనరల్ కోర్టులో తెలిపారు. ఇది చాలా సంక్లిష్టమైన కేసు అని ఆయన పేర్కొన్నారు. దీంట్లో ప్రభుత్వం చేయాల్సింది ఏమీ లేదన్నారు. వీలైనన్ని రకాలుగా ప్రయత్నాలు చేసినట్లు చెప్పారు. అన్ని విధాలుగా తమ ప్రయత్నం తాము చేసినట్లు ఆయన తెలిపారు. కానీ దురదృష్టకరమని, ప్రభుత్వానికి కూడా తన విధానంలో కొన్ని పరిమితులు ఉంటాయన్నారు. బ్లడ్‌మనీ రూపంలో కూడా ఈ సమస్యను పరిష్కరించలేకపోతున్నట్లు అటార్నీ జనరల్ తెలిపారు.

## ఢిల్లీలోని పలు పాఠశాలలకు బాంబు బెదిరింపులు పోలీసులు అలర్ట్



**ఢిల్లీ :** దేశంలో బాంబు బెదిరింపులు కొనసాగుతున్నాయి. తాజాగా ఢిల్లీ లోని పలు పాఠశాలలకు సోమవారం ఉదయం ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఆయా పాఠశాలల్లో తనిఖీలు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఢిల్లీలోని చాణక్యపురి లో గల నేవీ స్కూల్ , ద్వారకప్రాంతంలోని సీఆర్‌పీఎఫ్ పాఠశాలకు సోమవారం ఉదయం బాంబు బెదిరింపులు వచ్చాయి. రెండు పాఠశాలలకు ఫోన్ చేసిన ఆగంతకులు స్కూల్స్ ఆవరణలో బాంబులు పెట్టినట్లు బెదిరించారు. దీంతో అప్రమత్తమైన పాఠశాలల యాజమాన్యాలు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన ఢిల్లీ పోలీసులు రెండు పాఠశాలల్లోనూ తనిఖీలు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సాయంతో క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

## పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో జాతీయ క్రీడా బిల్లు: మంత్రి మాండవీయ



**న్యూఢిల్లీ:** రాబోయే వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో.. జాతీయ క్రీడా పరిపాలన బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు కేంద్ర క్రీడాశాఖ మంత్రి మన్సూక్ మాండవీయ తెలిపారు. జూలై 21వ తేదీ నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభంకానున్న విషయం తెలిసిందే. ఓ ఈవెంట్‌లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ బహుళ దేశాలు పాల్గొనే ఈవెంట్లలో భాగంగా ఇండియాలో జరిగే టోర్నీలకు వచ్చే పాకిస్థాన్ అథ్లెట్లను అడ్డుకోబోమని ఆయన స్పష్టం చేశారు. క్రీడా బిల్లుకు సంబంధించిన సమగ్రమైన వివరాలను త్వరలో వెల్లడించనున్నట్లు ఆయన తెలిపారు. జాతీయ క్రీడా సమాఖ్యలకు నిధుల అంశాన్ని ఆ బిల్లులో ప్రస్తావించనున్నట్లు చెప్పారు. క్రీడా నిర్వహణదారుల కోసం రెగ్యులేటరీ బోర్డును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అత్యున్నతమైన పరిపాలనా, ఆర్థిక, నైతిక ప్రమాణాలు పాటించే రీతిలో ఆ బోర్డు వ్యవహరించనున్నట్లు చెప్పారు. ప్రస్తుతం పాకిస్థాన్‌తో సంబంధాలు సరైన రీతిలో లేకున్నా.. భారత్‌కు వచ్చే ఆ దేశ క్రీడాకారుల్ని అడ్డుకోబోమన్నారు.

## కత్తితో పొడిచి చంపిన ఫ్రెండ్

**బెంగళూరు:** పెళ్లి తర్వాత జరిగిన పార్టీలో మరింత చికెన్ వడ్డించాలని ఒక వ్యక్తి అడిగాడు. ఇది ఘర్షణకు దారి తీసింది. దీంతో ఆగ్రహించిన ఫ్రెండ్ అతడ్ని కత్తితో పొడిచి చంపాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. కర్ణాటకలోని బెళగావి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అభిషేక్ కొప్పాడ్‌కు ఇటీవల పెళ్లి జరిగింది. ఈ నేపథ్యంలో ఆదివారం అతడి ఫార్మ్ హౌస్ వద్ద స్నేహితులకు ప్రత్యేక విందు ఏర్పాటు చేశాడు.కాగా, 30 ఏళ్ల వినోద్ మలశెట్టి ఈ పార్టీలో పాల్గొన్నాడు. అతడి ఫ్రెండ్ విట్టల్ హరుగోప్ అందరికి ఫుడ్, చికెన్ వడ్డించాడు. అయితే తనకు తక్కువగా చికెన్ వడ్డించినట్లు వినోద్ ఆరోపించాడు. మరింత కావాలని అడిగాడు. ఇది వారిద్దరి మధ్య ఘర్షణకు దారి తీసింది. ఆగ్రహించిన విట్టల్ ఉల్లిపాయలు కోసేందుకు వినియోగించిన కత్తితో వినోద్‌ను పొడిచాడు. అధిక రక్తస్రావం వల్ల అతడు అక్కడికక్కడే మరణించాడు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అదృశ్యమైన ఆరు రోజుల తర్వాత యమునా నదిలో శవమై తేలిన ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థిని




**ఢిల్లీ :** ఆరు రోజులుగా అదృశ్యమైన ఓ విద్యార్థిని యమునా నదిలో శవమై తేలింది. ఈ ఘటన దేశ రాజధాని ఢిల్లీలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. త్రిపురకు చెందిన 19 ఏళ్ల స్నేహ దేబ్‌నాథ్ తన ఫ్యామిలీతో కలిసి ఢిల్లీలోని పర్యవరణ్ కాంప్లెక్స్ ప్రాంతంలో నివాసం ఉంటోంది. ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని ఆత్మ రామ సనాతన్ ధర్మ కళాశాలలో బీఏ మ్యాథమెటిక్స్ చదువుతోంది. అయితే, స్నేహ జులై 7వ తేదీ ఉదయం నుంచి కనిపించకుండా పోయింది.స్నేహితురాలు పిటునియాను కలిసేందుకు సరాయ్ రోహిల్లా రైల్వే స్టేషన్‌కు వెళ్తున్నానని చెప్పి ఈనెల 7న ఉదయం 5:15 గంటలకు స్నేహ ఇంటి నుంచి క్యాబ్‌లో బయల్దేరింది. 8:45 గంటల సమయంలో కుటుంబ సభ్యులు స్నేహను సంప్రదించగా ఫోన్ స్విచ్ఛాఫ్ అని వచ్చింది. దీంతో వారు స్నేహ స్నేహితురాలు పిటునియాకు ఫోన్ చేయగా.. తన వద్దకు రాలేదని చెప్పింది. దీంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు వెంటనే పోలీసులను సంప్రదిం చారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు స్నేహ కోసం తీవ్రంగా గాలించారు. ఈ క్రమంలో స్నేహ సిగ్నేచర్ బ్రిడ్జి వద్ద కనిపించినట్లు స్థానికులు తెలిపారు. వారు ఇచ్చిన సమాచారం ప్రకారం.. పోలీసులు ఎన్డీఆర్ఎఫ్ సాయంతో యమునా నదిలో విద్యార్థిని కోసం గాలించారు. ఈ క్రమంలో అదృశ్యమైన ఆరు రోజుల తర్వాత ఆదివారం సాయంత్రం సిగ్నేచర్ బ్రిడ్జికి పది కిలోమీటర్ల దూరంలోని గీతా కాలనీ ఫ్లైఓవర్ సమీపంలో స్నేహ మృతదేహాన్ని గుర్తించారు. స్నేహ కొంతకాలంగా మానసిక ఒత్తిడిలో ఉన్నట్టు ఆమె స్నేహితులు తెలిపారు.

## ప్రమాదానికి గురైన విమానంలో ఎలాంటి లోపాలూ లేవు : ఎయిర్ ఇండియా సీఈవో



**.అహ్మదాబాద్ :**.అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం పై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో కేంద్ర ప్రభుత్వానికి శనివారం ప్రాథమిక నివేదిక సమర్పించిన విషయం తెలిసిందే. మొత్తం 15 పేజీలతో ప్రాథమిక నివేదికలో కీలక విషయాలు వెల్లడించింది. విమానం టేకాఫ్ అయ్యాక ఇంధన కంట్రోలర్ స్విచ్‌లు సెకన్ పాటు ఆగిపోయినట్లు వెల్లడించింది. ఈ నివేదికపై ఎయిర్ ఇండియా సీఈవోక్యాంప్‌బెల్ విల్సన్‌తాజాగా స్పందించారు. ప్రమాదానికి గురైన విమానంలో ఎలాంటి లోపాలూ లేవని తెలిపారు.విమానం నిర్వహణకు సంబంధించి తప్పనిసరి పనులన్నీ పూర్తిచేసినట్లు చెప్పారు. ఇంధన నాణ్యతలో లోపాలు, టేకాఫ్ సమయంలో ఎలాంటి అసాధారణ పరిస్థితులూ లేవని పేర్కొన్నారు. ప్రయాణానికి ముందు చేసిన బ్రీత్ అనలైజర్ ఫలితాల్లో పైలట్లు పాసైనట్లు వెల్లడించారు. అధికారుల సూచనల ఆధారంగా ఎప్పటికప్పుడు విమానాల్లో తనిఖీలు కొనసాగుతూనే ఉంటాయని చెప్పారు. ప్రమాదానికి కొన్ని రోజుల ముందే విమానాన్ని తనిఖీలు చేశామని.. సేవలకు అనుకూలంగా ఉన్నదని నిర్ధారించుకున్నాకే ఉపయోగించినట్లు చెప్పారు. ఏఏఐబీ సమర్పించిన ప్రాథమిక నివేదిక విషయంలో అప్పుడే తుది నిర్ణయానికి రావొద్దు అంటూ విజ్ఞప్తి చేశారు.జూన్ 12న అహ్మదాబాద్‌లో కూలిపోయి అగ్నికి అహుతైన ఎయిరిండియా విమాన ప్రమాదం ఇంధనం అందనందు వల్లే జరిగిందని విమాన ప్రమాద దర్యాప్తు బ్యూరో (ఏఏఐబీ) కేంద్ర ప్రభుత్వానికి శనివారం ప్రాథమిక నివేదిక సమర్పించింది. ఈ నివేదిక ప్రకారం విమానం టేకాఫ్ అయ్యాక ఇంధన కంట్రోలర్ స్విచ్‌లు సెకను తేడాలో ఆగిపోయాయి. పైలట్ ఎందుకు స్విచ్ ఆఫ్ చేసినట్టని మరో పైలట్‌ను ప్రశ్నించాడని, తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చినట్టు రిపోర్టులో ఉంది.కాక్‌పిట్‌లో అవే పైలట్ల ఆఖరి మాటలని ఏఏఐబీ వెల్లడించింది. తర్వాత పైలట్లు మేడే కాల్ ఇచ్చినట్టు తెలిపింది. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ స్పందించినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదన్న ఏఏఐబీ.. ఈలోపే విమానం కూలిపోయిందని వివరణ ఇచ్చింది. 'క్షణాల్లో రెండు ఇంజిన్లకు ఫ్యూయల్ సరఫరా నిలిచిపోయింది. గాల్లోనే రెండు ఇంజిన్లు ఆగిపోయాయి' అని నివేదిక తెలిపింది. విమానం టేకాఫ్ అయిన తర్వాత రెండు స్విచ్‌లు ఎందుకు ఆగిపోయాన్న దానిపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు ఇంధన స్విచ్‌లను ఎయిర్ ఇండియా సంస్థ రెండుసార్లు మార్చినట్లు సమాచారం.

## అమాంతం గోడ దూకిన జమ్ముకశ్మీర్ సీఎం



**జమ్ముకశ్మీర్:** సీఎం ఒమర్ అబ్దుల్లా సోమవారం ఉదయం అమాంతం గోడ దూకారు. మహారాజా హరిసింగ్ కు చెందిన డోగ్రా బలగాలు 1931లో కాల్చిచంపిన వీరుల స్మారకంగా ఉన్న శ్మశానం గోడ దూకి ఆయన లోపలికి వెళ్లారు. అక్కడ అమరవీరులకు నివాళులు అర్పించి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు.మహారాజా హరిసింగ్‌కు చెందిన డోగ్రా బలగాలు 1931 జూలై 13న వందల మంది కశ్మీరీ ఆందోళనకారులను కాల్చిచంపాయి. ఆ దుర్ఘటనను స్మరించుకుంటూ ప్రతి ఏడాది జూలై 13న అమరవీరుల దినం జరుపుకుంటున్నారు. అయితే ఆ రోజు ఎలాంటి అల్లర్లు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తారు.అమరవీరుల దినం సందర్భంగా వారి స్మారక శ్మశానమైన మజర్ ఎ శుహాదాకు వెళ్లాలనుకుంటున్నానని ఒమర్ అబ్దుల్లా భద్రతాబలగాలకు సమాచారం ఇచ్చాడు. అంతే.. ఆ తర్వాత కొన్ని నిమిషాల్లోనే ఒమర్ నివాసం ముందు బంకర్ ఏర్పాటు చేసి ఆయనను హౌస్ అరెస్ట్ చేశారు. ఆయనతోపాటు పలువురు నేషనల్ కాన్ఫరెన్స్ నేతలను కూడా గృహాల్లో నిర్బంధించారు.ఆదివారం అర్ధరాత్రి తర్వాత ఒమర్ అబ్దుల్లా ఇంటి ముందు బంకర్‌ను ఎత్తేశారు. దాంతో సోమవారం ఉదయం ఆయన ఎవరికీ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా స్వయంగా కారు నడుపుకుంటూ అమరవీరుల స్మారక శ్మశానానికి చేరుకున్నారు. అక్కడ భద్రతా సిబ్బంది అడ్డుకోవడంతో వారితో వాగ్వాదానికి దిగారు. అయినా వారు లోపలికి అనుమతించక పోవడంతో అమాంతం గోడదూకి వెళ్లారు.అక్కడ అమరవీరులకు నివాళులు అర్పించారు. వారి ఆత్మ శాంతిని కాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనం తరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తమను శాంతిభద్రతల పరిరక్షణ పేరుతో అమరవీరుల స్మారకం వద్దకు వెళ్లకుండా గృహ నిర్బంధం చేశారని, మరి ఇవాళ ఎందుకు అడ్డుపడ్డారని ప్రశ్నించారు. కేంద్రం తమను వారి బానిసలుగా భావిస్తోందని, కానీ తాము ప్రజలకు తప్ప ఎవరికీ బానిసలము కాదని వ్యాఖ్యానించారు.

## మరాఠా సంస్థ నేతపై సిరా దాడి బీజేపీ నేత ప్రమేయంపై ఆరోపణలు



**ముంబై:** మహారాష్ట్రకు చెందిన మరాఠా సంస్థ సంభాజీ బ్రిగేడ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్ గైక్వాడ్‌పై నల్ల సిరాతో దాడి జరిగింది. ఆదివారం సోలాపూర్ జిల్లా అక్కల్‌కోట్‌లో ఒక కార్యక్రమానికి హాజరైన ఆయనను కొందరు వ్యక్తులు అడ్డుకున్నారు.ప్రవీణ్ గైక్వాడ్ తల, ముఖంపై నల్ల సిరా పోశారు. 'జై భవానీ, జై శివాజీ' వంటి నినాదాలు చేశారు. కారు ఎక్కిన ఆయనను బలవంతంగా బయటకు లాగారు. ఈ సందర్భంగా ఇరువర్గాల మధ్య స్వల్ప ఘర్షణ జరిగింది. ఇంతలో అక్కడకు చేరుకున్న పోలీసులు సిరా పోసిన వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. కాగా, సిరా దాడి జరిగినప్పటికీ ప్రవీణ్ గైక్వాడ్ ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివవ్యాఖ్యాతక్ శివరత్న షెటే బిరుదుతో ఆయనను సత్కరించారు. పంధర్‌పూర్‌లోని శంభాజీ బ్రిగేడ్ సభ్యులు ప్రవీణ్ గైక్వాడ్‌ను పాలతో స్నానం చేయించారు. తనపై కుట్ర, హత్యాయత్నం జరిగిందని అనంతరం ఆయన ఆరోపించారు. కార్యక్రమం వద్ద పోలీసులు లేకపోవడం, భద్రతా లోపానికి సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ బాధ్యత వహించాలని డిమా ండ్ చేశారు. ఈ సంఘటనపై తగిన సమయంలో స్పందిస్తానని అన్నారు.మరోవైపు 'సంభాజీ బ్రిగేడ్' పేరు మార్చాలని డిమాండ్ చేస్తున్న శివధర్మ ఫౌండేషన్‌కు చెందిన వ్యక్తులు ప్రవీణ్ గైక్వాడ్‌పై సిరాతో దాడి చేసినట్లు తెలుస్తున్నది. ఆ సంస్థ ఇందాపూర్ అధ్యక్షుడు, బీజేపీ యువ మోర్చా కార్యదర్శి దీపక్ కేట్ ఈ బృందాన్ని లీడ్ చేసినట్లు అనుమానిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయనపై చర్యలు తీసుకోవాలని, ఈ సంఘటనపై దర్యాప్తు చేయాలని శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ నేతలు.

## షేక్ హసీనా కుమార్తెను సెలవుపై పంపిన ప్రపంచ ఆరోగ్య సంస్థ




**బంగ్లాదేశ్ :** మాజీ ప్రధాన మంత్రి షేక్ హసీనా కుమార్తె సైమా వాజెద్ ను ప్రపంచ ఆరోగ్య సంస్థ సెలవుపై పంపింది. బంగ్లాదేశ్ ప్రభుత్వం సైమా వాజెద్‌పై అవినీతి కేసులు నమోదుచేసిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. షేక్ హసీనా కుమార్తె సైమా వాజెద్ ప్రపంచ ఆరోగ్య సంస్థలో ఆగ్నేయ ఆసియా ప్రాంత రీజనల్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అయితే బంగ్లాదేశ్‌లోని అవినీతి నిరోధక కమిషన్.. సైమాపై అధికార దుర్వినియోగం, మోసం, ఫోర్జరీ తదితర అభియోగాలు మోపింది. దాంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ చర్యలు చేపట్టిందిసైమా వాజెద్‌ను సెలవుపై పంపించి ఆమె స్థానంలో డాక్టర్ కేథరినా బోహ్మ్‌కు తాత్కాలికంగా బాధ్యతలు అప్పగించింది. అయితే ఈ వ్యవహారంపై స్పందించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ నిరాకరించింది. సైమాను బాధ్యతల నుంచి తొలగించారా అన్న మీడియా ప్రశ్నకు.. ప్రస్తుతం ఆమె సెలవులో ఉన్నారని మాత్రమే చెప్పింది.వ్యోమగాములు భూమికి చేరిన తర్వాత ఏడు రోజులపాటూ క్వారంటైన్‌కు రలించనున్నట్లు ఇస్రో ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. జీరో గ్రావిటీలో గడిపి వచ్చిన వ్యోమగాముల శరీరాలు భూ వాతావరణానికి అలవాటు పడేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఇస్రోకు చెందిన ఫ్లైట్ సర్జన్లు వారం రోజుల పాటూ వ్యోమగాముల ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను నిరంతరం పర్యవేక్షిస్తారని వెల్లడించింది.కాగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆగ్నేయ ఆసియా ప్రాంత రీజనల్ కార్యాలయం లో ఉంది. అక్కడే విధులు నిర్వహించే సైమా వాజెద్ ప్రస్తుతం సెలవుపై వెళ్లారు. కాగా రిజర్వేషన్‌లకు సంబంధించి విద్యార్థులు ఆందోళనలకు దిగడంతో షేక్ హసీనా అనూహ్య రీతిలో ప్రధాని పదవిని కోల్పోయారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా ఈ ప్రయోగాన్ని చేపట్టిన విషయం తెలిసిందే. ఈ మిషన్‌లో భాగంగా పాటు నలుగురు వ్యోమగాములు ఐఎస్ఎస్‌కు వెళ్లారు. అంతరిక్షంలోకి వెళ్లిన రెండోవ్యోమగామిగా రికార్డు క్రియేట్ చేశారు. 1984లో సోవియట్ యూనియన్‌కు చెందిన ఇంటర్‌కాస్మోస్ మిషన్ కింద సూయజ్ టీ-11 వ్యోమనౌకలో భారత వ్యోమగామి రాకేశ్‌శర్మ తొలిసారిగా అంతరిక్షం లోకి వెళ్లి ఎనిమిది రోజులపాటు ఉండి తిరిగి వచ్చారు. తాజా ప్రయోగంతో 41 ఏండ్ల తర్వాత రోదసిలోకి వెళ్లి వస్తున్న రెండోగారికార్డు సృష్టిం చారు. ఐఎస్ఎస్‌లోకి వెళ్తున్న తొలి భారతీయుడు కూడా ఇతనే. తిరుగు ప్రయాణం నేపథ్యంలో ఆదివారం అంతరిక్ష కేంద్రంలో ఫేర్‌వెల్ సెర్మనీ జరిపారు.దాంతో గత ఏడాది ఆగస్టు 5 నుంచి ఆమె భారత్‌లో తలదాచుకు ంటున్నారు. బంగ్లాదేశ్‌లో యూనస్ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటైంది. ఆ ప్రభుత్వం హసీనాపై హత్య సహా పలు అభియోగాలు మోపుతూ కేసులు నమోదు చేసింది. ఆమెను స్వదేశానికి రప్పించుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది.

# అప్పులు చేసిన వారికి శిక్షలు లేవా ?

గత పాలకుల ధోరణి కారణంగా ..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అప్పులకుప్పగా మారింది. విభజన వల్ల జరిగిందిదే. రెండు కుటుంబాలు బాగు పడ్డాయి. రాష్ట్రాలు మాత్రం నీరసించాయి. ఈ అప్పులకు వడ్డీలు కట్టలేక మళ్లీ మళ్లీ అప్పులు చేస్తున్నారు. అప్పులు చేసి అభివృద్ధి చేస్తున్నామని చెప్పిన కెసిఆర్,జగన్ ఇద్దరూ రాష్ట్రాలను దివాళా తీయించారు. దీనికి కేంద్రంలోని బిజెపి కూడా ఓ కారణం. అప్పులకుప్పగా రాష్ట్రాలు మారుతున్నా చోద్యం చూసిన మోడీ ప్రభుత్వం..ఇప్పుడు నీతి వాక్యాలు పలుకుతోంది. తెలంగాణలో అయితే బిజెపి నేతలకు వేరే పనేమి లేనట్లుగా విమర్శలతో కాలయాపన చేస్తున్నారు. కేంద్రంలో అంతా బ్రహ్మాండంగా చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ కాలం గడిపేస్తున్నారు. అప్పులు చేయకుండా రాష్ట్రాలను కట్టడి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారు. ఇలా పాలకులు ఇష్టానుసారం అప్పులు చేసి వెళితే దాని బాధ్యత ఎవరిదన్న చర్చ చేయాలి. జీతాలు సకాలంలో ఇవ్వలేక, అభివృద్ధి పనులు చేపట్టలేక, ఉన్నది ఉచితంగా దోచిపెడుతూ తామేదో ఘనకార్యం చేసామనుకుంటున్న కెసిఆర్, జగన్‌లు కళ్లు తెరిపించాలి. అసవరమైతే అందుకు వారిని బాధ్యతులను చేయాలి. చేసిన అప్పులకు శిక్షలు పడేలా చేయాలి. ఇకముందు రాజకీయ పార్టీలు, నేతలు ఇలా బాధ్యతా రహితంగా వ్యవహరించకుండా కట్టడి చేయాలి. ఇప్పటికైనా పథకాల కోసం కొత్తగా డబ్బుల వేట మొదలు పెట్టడం, అప్పులు చేయడం సరైనపని కాదని పాలకులు గుర్తించాలి. ఉన్న అప్పులను తీర్చడమెలా అన్నది పక్కన పెట్టి కొత్త అప్పులు చేయడమెలా అన్నదానిపైనా పాలకులు దృష్టి పెట్టడం దారుణం కాక మరోటి కాదు. పాలన అంటే పంచిపెట్టడం కాదని గుర్తించాలి. నగదు బదిలీలతో ప్రజలను మచ్చిక చేసుకుని ఓటు బ్యాంకు రాజకీయాలు చేసే పద్దతులు ఇకనుంచి పోవాలి. మరీ ముఖ్యంగా దుబారా పథకాలపై సమీక్షించాలి. ఇకపోతే వీరు చేసిన అప్పులకు తోడు మరిన్ని అప్పులు చేస్తున్నారే తప్ప ఉభయ తెలుగు రాష్ట్రాల సిఎంలు పద్దతి మార్చుకోవడం లేదు. వడ్డీలు కట్టలేక పోతున్నామని ఇద్దరు సిఎంలు అంటున్నారే తప్ప ఖర్చులు తగ్గించుకోవడం లేదు. ఏ రకంగా ఆదాయం పెంచుదామా, ఎలా ప్రజల నడ్డి విరుద్దామా అన్న ఆలోచనలే తప్ప..దుబారా పథకాలకు కళ్లెం వేయడం లేదు. సన్నబియ్యం అంటే కిలో రూపాయి బియ్యం, పెన్షన్లలో బోగస్ లబ్దిదారులను ఏరివేసే కార్యక్రమం చేయడం లేదు. ఇకపోతే విభజన వల్ల రెండు తెలుగు రాష్ట్రాలను కోలుకోకుండా చేసిన ఘనత కెసిఆర్, జగన్‌లకే దక్కుతుంది. ఈ ఇద్దరి కారణంగా విభజన లక్ష్యం వెనక్కి పోయింది. ఇద్దరూ గోబెల్స్‌ను మించి అభివృద్ధి పేరుతో అతిగా ప్రచారం చేశారు. ఇప్పుడేమో వాటిని మరచిపోయేలా ప్రజల్లో మళ్లీ సానుభూతి పొందేలా ఎదురుదాడి విమర్శలకు దిగుతున్నారు. సిగ్గూ ఎగ్గూ లేకుండా చేస్తున్న విమర్శలు చూస్తే మతిపోతుంది. ఇటు కెటిఆర్, హరీష్ రావు, కవితలు, అటు జగన్ ఆయన పరివారం అబద్దాల మూటలతో ప్రజలను వంచించే పనిలో పడ్డారు. ఎపిలో కనీసం 14.70 లక్షల కోట్లు అప్పుపెట్టి పోయారు జగన్ మహాశయులు. తెలంగాణలో కూడా ఏడులక్షల కోట్లను అప్పుగా పెట్టి పోయారు కెసిఆర్. ఇద్దరూ ఇద్దరే అన్నట్లుగా పాలన సాగించారు. అప్పులనుచి ఇప్పటి కిప్పుడు బయటపడడం సాధ్యం కాదు. రైతుభరోసా విషయంలో ఇప్పుడిప్పుడే తెలంగాణ ప్రభుత్వం సరైన అడుగులు వేస్తోంది. అర్హులకే ఇవ్వడంతో పాటు, గతంలో అప్పనంగా రైతుబంధు సాయం పొందిన వారి జాబితాను సిద్దం చేస్తోంది. దాదాపు 25వేల కోట్లు వృధా అయినట్లు చెబుతున్నారు. ఇలాంటి దుబారాకు సంబంధించి నిక్కచ్చిగా వ్యవహరించాల్సిందే. ఎందుకంటే ఆస్తుల మాట ఎలా ఉన్నా ఏటేటా రాష్ట్రాల్లో అప్పుల మూట పెరుగుతోంది. కొత్త కొత్త పథకాలతో ప్రజలకు దోచిపెడుతూ దానకర్ణుడిలా గొప్పలు చేసామని తెలుగు వల్లభులు కెసిఆర్, జగన్‌లు చాటుకున్నారు. చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాలతో ఖజానాను ఊడ్చేసారు. ఇదంతా అభివృద్దిగా చూపుతూ..దేశమంతా ఇదే పాటించాలన్న




డిమాండ్‌ను పెట్టారు. కిలో రూపాయి బియ్యం పక్కదారి పడుతు న్నా.. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, ఎపి సిఎం చంద్రబాబులకు పట్టడం లేదు. ఎన్ని రేషన్ కార్డులు ఉన్నాయి..ఎంతమంది పేదలు ఉన్నారు..ఎంతమంది కిలో బియ్యం వాడుతు న్నారన్నది గమనించడం లేదు. బియ్యం పక్కదారి పట్టి అమ్ముకుంటున్నా పట్టించుకోవడం లేదు. రూపాయికే కిలో బియ్యం అన్నది అర్థం లేని పథకంగా ఇప్పటికే గుర్తించాల్సింది. అయినా దానిని సమీక్షించడం లేదు. ఇలాంటి పథకాలు గుదిబండగా మారు తున్నాయి. ఓ రకంగా చెప్పాలంటే దళారీలకు దందాలు చేసే పథకంగా మారింది. ఉచిత విద్యుత్ కూడా ఇప్పుడు ఆందోళ నలకు కారణం అవుతోంది. నిజానికి రైతులకు ఎంత ఉచిత విద్యుత్ అవసరమో లెక్కలేదు. ఎవరికి ఎంత పొలం ఉంది.. వారికి ఎంత విద్యుత్ అసవరం.. వారు ఏ పంటలు పండిస్తు న్నారో లెక్కలు తీయాలి. ఉచిత విద్యుత్ పొందుతున్న వారిలో ఎందరు పంటలు పండిస్తున్నారు.. ఏ పంటలు పండి స్తున్నారు..అన్న లెక్కలు కూడా లేవు. కొందరు ఇతరత్రా పనులకు ఉచిత విద్యుత్‌ను ఉపయోగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. నిజానికి ఉచిత విద్యుత్‌ను కూడా లెక్కగట్టి ఇవ్వాలి. ఏ పంట పండిస్తారో చూడాలి. ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బులతో విద్యుత్ కొని ఇస్తున్న ప్పుడు దానికి లెక్కా పత్రం ఉండాలి. ప్రజలను ఆదుకోవడం వేరు..ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం పథకాలను అమలు చేయడం వేరన్న పద్దతిలో పాలన సాగాలి. రైతుభరోసా కావచ్చు...ఇతర పథకాలు కావచ్చు..దుబారాను అరికట్టాలి. దూరదృష్టి లేకుండా పథకాల పేరుతో దుబారా చేస్తే నష్టపోయేది రాష్ట్రం.. ప్రజలే అని గుర్తించాలి. ముఖ్యంగా ఉభయ తెలుగు రాష్ట్ర సిఎంలు దీనిపై పాఠాలు నేర్చుకోవాలి. ఇబ్బడి ముబ్బడిగా పోటీపడి కొనసాగించిన ఉచిత పథకాలను రద్దు చేయాలి. రైతుబంధు, రైతు రుణమాఫీలు, ఉచిత గొర్రెల పథకం, దళితబంధు వంటి పథకాల ద్వారా లక్షల కోట్లు దుర్వినియోగం అయ్యాయి. విపక్షాలు కూడా విమర్శలు మాని ఈ పథకాలపై చర్చించి దుబారాను అరికట్టడానికి సహకరించాలి. మంచి సూచనలు ఇవ్వాలి. లేకుంటే వారు కూడా ఇందుకు బాధ్యులు కాగలరు. ఒక్కో పథకంలో ఎంతమంది పేదలు, అందులో అర్హులు ఉన్నారో లెక్కగట్టాలి. ప్రచారార్భాటాలు కాకుండా ప్రజలు తమంతగా తాము బాగు పడ్డామని చెప్పగలిగినప్పుడే సుపరిపాలన అందించిన వారం అవుతాం.ప్రజలకునేరుగా డబ్బులు పందేరం అన్నది వారిని సోమరులను తయారు చేసే ప్రయత్నం మాత్రమే కాగలదు. ఎసి గదుల్లో కూర్చుని నిర్ణయాలు చేయడం..అవి ప్రజలకు చేరుతున్నాయో లేదో గమనించక పోవడం సరికాదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే విధంగా చేసేందుకు అవసరమైన కఠిన నిర్ణయాలు తీసుకుంటే మంచిది. అంతేగానీ కులాలు, మతాలు పేరుతో విభజించి పథకాలు అమలు చేయడం సరికాదు. బొక్కసం వెక్కిరించేలా చేయడం వల్ల..అప్పులు చేయడం వల్ల భవిష్యత్ తరానికి కోలుకోలేని దెబ్బ తగలగదని గుర్తించాలి.

# ప్రజల్లో ఆదరణ కోల్పోయిన పార్టీలు




## - ఆ ఇద్దరినీ ప్రజలు ఆదరించడం కష్టమే

**హైదరాబాద్,జూలై14:** ప్రజల్లో ఆదరణ కోల్పోతున్నా..ఎదురుదాడి విమర్శలతో పాతకాపులు మళ్లీ బయలుదేరారు. రాష్ట్రాలను అప్పులకుప్పగా మార్చి, కుటుంబ సక్షేమమే ప్రజల సంక్షేమంగా మార్చిన నేతలు మళ్లీ ప్రజల్లో ఆదరణ కోసం నానా తంటాలు పడుతున్నారు. తెలుగు రాష్ట్రాలను ఒకప్పుడు నిరంకుశంగా ఏలిన జగన్, కెటిఆర్‌లు సుద్దులు చెబుతున్నారు. అటు అధికారం లేక, ఇటు విపక్షంగా రాణించలేక, మిగతా విపక్షాలతో కలవలేక విసిరివేయబడ్డ వీరు ఉనికి కోసం నానా తంటాలు పడక తప్పడం లేదు. వీరి చరిత్ర చూస్తే మరోమారు వీరికి ప్రజలు అధికారం కట్టబెడతారన్న నమ్మకం మాత్రం లేదు. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలనుకుని నానా హడావిడి చేసిన కెసిఆర్ ఇప్పుడు ఒంటరి అయ్యాడనే చెప్పాలి. విపక్ష పార్టీలు కూడా కెసిఆర్‌తో కలవాలని కానీ లేదా కలుపుకోవాలని కూడా కోరుకోవడం లేదు. ఈ కోవలోజగన్ కూడా ఉన్నారు. బిఆర్ఎస్ ఏర్పాటు తరవాత అడపాదడపా మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో మాత్రం కెసిఆర్ కొంత హడావిడి చేశారు. కెసిఆర్ గతంలో కలసి చర్చించిన విపక్ష నేతలంతా ఇప్పుడు కెసిఆర్ వైపు చూడడం లేదు. వారంతా కాంగ్రెస్‌కు దగ్గరగా కూటమిలో ఉన్నారు. అలా కొందరు అధికార బిజెపికి దగ్గరగా కూడా వున్నారు. మొత్తానికి ప్రజలతో పాటు, ఇతర పార్టీలు కూడా కెసిఆ÷–ను, జగన్‌లను దూరం పెట్టారు. నితీశ్ కుమార్ వ్యూహాత్మకంగా బిజెపికి దగ్గరయి ఎన్‌డిఎలో భాగస్వామి అయ్యారు. జగన్, కెసిఆర్‌లను బిజెపి కోవర్టులుగా మిగతా పార్టీల నేతలు భావిస్తున్నారు. అందుకే బిజెపికి వ్యతిరేక కూటమిలో వీరికి స్థానం దక్కడంలేదు. ఈ క్రమంలో జాతీయ పార్టీని ఏర్పాటు చేసి జాతీయ రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషించాలనుకున్న కేసీఆర్ అధికారం పోవడంతో పాటు, ఉన్న నేతలంతా జారుకోవడంతో ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఏకాకి అయ్యారు. కేవలం ఫామ్‌హౌజ్‌కు పరిమితం అయ్యారు. ప్రజల్లోకి వచ్చి పోరాటాలు చేసే ప్రయత్నాలు కూడా చేయడం లేదు. ఆయన బాధ్యతలను ఇప్పుడు కొడుకు కెటిఆర్, అల్లుడు హరీష్, కూతురు కవితలు మోస్తున్నారు. తన నాయకత్వం కోసం దేశమంతా ఎదురుచూస్తోందని తెలంగాణ ప్రజలను నమ్మించే ప్రయత్నాలను గతంలో ముమ్మరం చేసినప్పుడు కూడా కెసిఆర్‌ను ప్రజలు నమ్మలేదు, రైతులు, రైతు నాయకుల పేరిట ఆ మధ్య ఉత్తరాదికి చెందిన కొంతమందిని సొంత ఖర్చులతో రప్పించుకొని అతిథి మర్యాదలు చేసి వారంతా తన నాయకత్వాన్ని కోరుకుంటున్నారని ప్రకటించారు. కాలం చెల్లిన కొందరు నేతలు వచ్చి కెసిఆర్‌ను కలిశారు. ఇప్పుడిదంతా చూస్తుంటే కెసిఆర్ భావి ప్రధాని కాబోతున్నారన్న హడావిడి చేశారు. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది. కర్ణాటకలో కుమారస్వామికి బలం లేదని మొన్నటి ఎన్నికల్లో ప్రజలు తేల్చేశారు. దీంతో ఆయన ఉనికి కోసం బిజెపి పంచన చేరి కేంద్రమంత్రి అయ్యారు. కేసీఆర్ నాయక త్వాన్ని అంగీకరించి ,ఆయన నాయకత్వంలో ప్రతిపక్షాలను ఏకం చేయడానికి జరిగిన ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. కెసిఆర్ దేశానికి ప్రధానమంత్రి ఎందుకు కాకూడదని బిఆర్ఎస్ నేతలు ఊరూరా ప్రచారం చేసి బొక్కబోర్లా పడ్డారు. కెసిఆర్ రంగు తెలియడంతో ఎన్నికలకు ముందే కమ్యూనిస్టులు కూడా జారుకున్నారు. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమంటే.. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా కమ్యూనిస్టులు పూర్తిగా బలహీనపడ్డారు. బెంగాల్లో కూడా ఎక్కడా పెద్దగా ప్రభావం లేదు. ఒకప్పుడు కమ్యూనిస్టులకు పెట్టని కోటగా ఉన్న పశ్చిమబెంగాల్లో ఇప్పుడు ఆ పార్టీ ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఈ తొమ్మిదేళ్లలో కేసీఆర్‌కు ఎంతో మంది ఆప్తులను, ఉద్యమనేతలను దూరం పెట్టారు. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీతో పోల్చితే ప్రతిపక్షాలన్నీ ఆర్థికంగా బలహీనంగా ఉన్నాయి.ఉచిత విద్యుత్, ఉచిత మంచినీరు వంటి నినాదాలతో దేశ ప్రజలు అందరినీ తన వైపు తిప్పుకో గలనని కేసీఆర్ నమ్మారు. అందుకే అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అన్న నినాదం లేవనెత్తారు. దేశవ్యాప్తంగా రైతులకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని తాను చేసిన ప్రకటనకు విశేష స్పందన వచ్చిందని ప్రచారం చేయించుకున్నారు. మొత్తంగా మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో జీరోతో డరౌట్ అయ్యారు. ఇప్పుడు మరోమారు తెలంగాణ సెంటిమెంట్‌తో ప్రజలను నమ్మించ వచ్చని అనుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో సెంటిమెంట్ ఇక ఏ మాత్రం పనికిరాదని కెసిఆర్ గ్రహించలేక పోయారు. కెసిఆర్ పాలనలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు పెద్దగా నేరవేర లేదనే అభిప్రాయం చాలా మందిలో బలపడింది. అందుకే కెసిఆర్‌ను ఓడించారు. ఎపిలోనూ జగన్ స్వయంకృతంతో దెబ్బతిన్నారు. వైకాపా అధినేత, ఎపి మాజీ సిఎం మారోమారు ప్రజలతో మమేకం కావాలని చూస్తున్నారు. రైతులకు పరామర్శల పేరుతో అలజడి సృష్టిస్తున్నారు. ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకోవడం లేదు. రాజకీయం చేయడం ద్వారా పబ్బం గడుపుకుని , మళ్లీ ప్రజల్లో సానుభూతి కోసం యత్నిస్తున్నారు. ఈ క్రమంలో తనతో పాటు, పార్టీ నేతలు అనవసర రాద్దాంతం చేస్తూ దుమ్మెత్తి పోయడం అలవాటుగా చేసుకున్నారు. గతంలో పాదయాత్రతో నేనున్నాను...నేను విన్నాను అని నమ్మబలికి నట్టేట ముంచినందుకు ..ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. మీరు వినలేదని గుర్తించామని ప్రజలు చెప్పారు. పక్కనే ఉన్న అమరావతి రైతులు ఐదేళ్లుగా ఆందోళనలు చేసినా ఏ ఒక్కనాడూ పలకిరించిన పాపాన పోలేదు. రాష్ట్రంలో రాక్షస రాజ్యం నడిపిస్తూ దోపిడీలు చేస్తున్నా మిన్నాకున్నారు. ఈ క్రమంలో అధికారం పోవడంతో జ్ఞానోదయం అయిన జగన్ ఇప్పుడు మళ్లీ ప్రజలకు చేరువ కావాలని చూస్తున్నారు. ప్రజలతో మమేకం అయ్యేందుకు సిద్ధమవుతున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో సమావేశమైన ఆయన పార్టీ ఓటమి సంబంధించి నేతలకు భరోసాను కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలకు మంచి చేశామని, కానీ ఎందుకో ఓడిపోయామంటూ వెల్లడించారు. ప్రజల్లో ఉంటూ ప్రజలకు మంచి చేసే ప్రయత్నం చేయడం ద్వారా మళ్ళీ అధికారాన్ని దక్కించుకుంటా మన్న భరోసాను కల్పించారు. ఆ ప్రకాశం, పల్నాడు, చిత్తేరు. పులివెందులలోనూ జగన్ పర్యటించారు.



# జనాభా పెరుగుదలకు ఏదీ ముకుతాడు?

ప్రపంచ జనాభా 2025లో 8.2 బిలియన్లను దాటడంతో వనరులు, పర్యావరణం, సామాజిక, – ఆర్థిక స్థిరత్వంపై మానవ విస్తరణ ప్రభావం ఇంతకు ముందెన్నడూ లేనంతగా స్పష్టంగా కనిపిస్తున్నది. ప్రతి సంవత్సరం జులై మాసంలో జరుపుకునే ప్రపంచ జనాభా దినోత్సవం, ఈ సవాళ్లను గుర్తు చేస్తూ, విధాన నిర్ణేతలు, ప్రభుత్వాలు, వ్యక్తులు స్థిరమైన అభివృద్ధి, లింగ సమానత్వం, అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలను పొందే దిశగా కృషి చేయాలని కోరుతోంది. ప్రపంచ జనాభా చారిత్రాత్మక గరిష్ట స్థాయికి చేరుకుంది. 2025 నాటికి 8.2 బిలియన్లను అధిగమించింది. ఈ సంఖ్య సుమారు 71 మిలియన్ల మంది వార్షిక పెరుగుదలను ప్రతిబింబిస్తుంది. ఇది మునుపటి సంవత్సరంతో పోలిస్తే 0.89% వృద్ధి రేటును సూచిస్తుంది.గత దశాబ్దాల కంటే ఈ వృద్ధి నెమ్మదిగా ఉన్నప్పటికీ, ప్రపంచం ఇప్పటికీ పట్టణీకరణ, వనరుల వినియోగం, పర్యావరణ ప్రభావం, ఆర్థిక అసమానతలకు సంబంధించిన సవాళ్లను ఎదుర్కొంటోంది. నానాటికీ పెరుగుతున్న జనాభా, దాని ద్వారా తలెత్తే దుష్పరిణామాలను ప్రజలకు వివరించేందుకు, జనాభా పెరుగుదల సమస్యలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగించేందుకు ఏటా జులై 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహిస్తున్నారు. 1987 జులై 11వ తేదీన ప్రపంచ జనాభా ఐదు బిలియన్లకు చేరుకున్న (డే ఆఫ్ ఫైవ్ బిలియన్)రోజున పురస్కరించుకొని జనాభా పెరుగుదల గురించి ఆందోళనలు వ్యక్తమయ్యాయి. అలా క్లిష్టమైనటువంటి జనాభా సమస్యలపై దృష్టిని ఆకర్షించడానికి ఐక్యరాజ్యసమితి ప్రపంచ జనాభా దినోత్సవాన్ని 1989లో ప్రారంభించింది. అప్పటినుండి ఇప్పటివరకు ప్రతి సంవత్సరం జూలై 11వ తేదీన జనాభా దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతున్నది. జనాభా పెరుగుదల కేవలం సంఖ్యల గురించి కాదు. ఇది మానవహక్కులు, లింగ సమానత్వం, ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత, వాతా వరణ స్థితిస్థాపకత, ప్రపంచ వనరుల బాధ్యతాయుతమైన ఉపయోగం గురించి కూడా. ఆర్థిక వృద్ధిని పర్యావరణ పరిరక్షణ, మానవ శ్రేయస్సుతో సమతుల్యం చేసే వినూత్న పరిష్కారాలను కనుగొనడానికి ప్రభుత్వాలు, రాజకీయ నాయకులు, మేధావులు, పరిశోధకులు, సంఘాలు కలిసి పనిచేయాలి. అంతే కాకుండా జనాభా ధోరణులను స్థిరీకరించడంలో మహిళా సాధికారత, పునరుత్పత్తి హక్కులు కీలక పాత్ర పోషిస్తాయి.అధిక సాంద్రత కలిగిన జనాభాను నిర్వహించడానికి సాంకేతిక పురోగతి, స్మార్ట్ అర్బన్ ప్లానింగ్ కూడా చాలా అవసరం. జనాభా నియంత్రణకు సంబంధించిన బిల్లులను రూపొందించి, వాటిని అమలు చేయాలి. అయితే, బిల్లులు రూపొందించేటప్పుడు, ప్రజల హక్కులు, మతపరమైన, సామాజిక అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. ప్రభుత్వం కూడా ఈ ప్రాథమిక సమస్య అయిన జనాభా గురించి ఆలోచించడం లేదు. 20వ శతాబ్దం మొదట ప్రపంచ జనాభా 160 కోట్లు. ఈ రోజు ఒక శతాబ్దం తరువాత మనం 720 కోట్ల జనాభా. 2050 నాటికి 960 కోట్ల జనా భా అవ్వవచ్చని అంచనా వేస్తున్నారు. ఇది కేవలం బాధ్యత రహితమైన పునరుత్పత్తి. భారతదేశంలో 1947 సంవత్సరంలో మన జనాభా 33 కోట్లు. ఇవ్వాళ 120 కోట్లు, ఎన్ని చెట్లు పెంచినా, ఎన్ని చట్టాలు చేసినా, ఎటువంటి సాంకేతికతను తెచ్చినా జనాభా నియంత్రణ లేనిదే పరిష్కారం లేదు. జనాభా నియంత్రణ చేయకుండా, పర్యావరణ, భూమి లేదా నీరు పరిరక్షణ గురించి మాట్లాడడం వల్ల ఏమీ జరగదు.

# ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న ఆదోని సబ్ కలెక్టర్



**ఆదోని :** సోమవారం సబ్ కలెక్టర్ వారి కార్యాలయం సమావేశ మందిరంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వినతులను సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఈ కార్యక్రమంలో డిఎల్డిఓ బాలకృష్ణా రెడ్డి, డిఎల్పిఓ తిమ్మక్క, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, శ్రీనివాసరాజు, ఆర్టీసీ డిపో మేనేజర్ మహ్మద్ రఫీ, డిప్యూటీ డీఈవో వెంకట రమణ రెడ్డి, ఇరిగేషన్ డిప్యూటీ ఇంజినీర్ షఫీ వుల్లా, ఆదోని డివిజన్ వ్యవసాయశాఖ అధికారులు బాల వర్ధి రాజు, ఉప తహశీల్దారు బాబు, పౌర సరఫరాల శాఖ ఉప తహశీల్దారు రుద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# కళ్ళచెరువు పంచాయితీలో గండిగూడెం గ్రామంలో ఇళ్ల పట్టాలు ఇప్పించమని ఎమ్మెల్యే రోషన్ కుమార్ ని కోరిన గ్రామస్తులు



**ఏలూరు జిల్లా :** కళ్లచెరువు పంచాయతీ గండిగూడెం గ్రామానికి సంబం ధించి ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇప్పించాల్సింది గా గౌరవ శాసన సభ్యులకు వినతి పత్రం అందిం చిన కళ్లచెరువు పంచాయతీ నాయకులు, తహసీల్దార్ తో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్.

# గంగవరం: పార్టీ అభివృద్ధికి కృషి చేయండి



**అల్లూరి జిల్లా :** టిడిపి అభివృద్ధికి అందరూ సమైక్యంగా కృషి చేయాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గంగవరంలో మంత్రి ఆదివారం పర్యటించారు. అత్యధిక ప్రభుత్వా లు చేర్పించి సురుకైన పాత్ర నిర్వ హిస్తున్న టిడిపి ముఖ్య కార్యకర్త లను ఆయన సత్కరించారు. మంత్రి మాట్లాడుతూ.... పార్టీలో కష్టపడి పని చేస్తే తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. ఎమ్మెల్యే శిరీష దేవి, మాజీ ఎమ్మెల్యేలు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# రాజవొమ్మంగి మండలంలో ఒకరి అరెస్టు



**అల్లూరి జిల్లా :** రాజవొమ్మంగి మండలం చిన్న రేల్లంగిపాడు గ్రామానికి చెందిన ఓ వ్యక్తిని ఆదివారం అరెస్టు చేశామని ఎస్ ఐ నరసింహమూర్తి తెలిపారు. గ్రామం సమీపంలో అతడు నిర్వహిస్తున్న సారా బట్టి పై దాడి చేసి 100 లీటర్ల బెల్లం ఊట, బట్టి పొయ్యిల ధ్వంసం చేసామని పేర్కొన్నారు. నిందితుడు వద్ద నుంచి ఆరు లీటర్ల సారా స్వాధీనం తీసుకున్నామన్నారు

# రంపచోడవరం : గ్రీవెన్స్ కి 94 దరఖాస్తులు



**అల్లూరు జిల్లా :** రంపచోడవరం ఐటీడీఏలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ 94 దరఖాస్తులు వచ్చినట్లు ఐటిడిఏ పిఓ కట్టా సింహాచలం తెలిపారు. మారుమూల ప్రాంతాల సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించామన్నారు. అత్యవసరమైన సమస్యలకు వెంటనే పరిష్కారం చేయాలన్నారు. రంపచోడవరం దేవీపట్నం మండలాల్లో అటవీ క్లియరెన్స్ లేక నిలిచిపోయిన రహదారుల నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరారు.

# అడ్డతీగల: ఇరువురి అటవీ అధికారుల సస్పెండ్



**అల్లూరి జిల్లా .** అడ్డతీగల అటువీ క్షేత్ర పరిధిలో ఇద్దరు అటవీ ఉద్యోగులపై ఆదివారం సస్పెన్షన్ వేటు పడింది. అడ్డతీగల కు చెందిన రైతు పొలంలో ఎటువంటి అనుమతులు లేకుండా టేకు చెట్లు నరికి రవాణా చేశారు. ఈ వ్యవహారంలో నిబంధనలు పాటించని అధికారులు పై చర్యలు తీసుకున్నారు. అడ్డతీగల డిఆర్ఓ రాజారావు వేటమామిడి బీట్ ఆఫీసర్ బసవయ్యను సస్పెండ్ చేస్తూ రాజమహేంద్రవరం సి సి ఎఫ్ బి ఎన్ ఎన్ మూర్తి ఉత్తర్వులు జారీ చేశారు.

# పుట్లూరుమండల కేంద్రంలో వీరబ్రహ్మం గుడిదగ్గర 91వ సోమవారం అన్నదాన కార్యక్రమం





**అనంతపురం :** పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి దగ్గర 91వ సోమవారం అన్న ప్రసాద కార్యక్రమం మండలంలోని ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ఉన్నటువంటి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి దగ్గర 91వ సోమవారం అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమం ఈ గుడిని అభివృద్ధి చేయడానికి జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో దాతలు ఆర్. ఓబులేసు ఎం వి సుబ్బయ్య, మొద్దుగాల్ల గంగాధర్ మరియు భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి ఈ కార్యక్రమంలో భాగం కావడం జరిగింది.

# నైపుణ్య యువతే ప్రపంచ భవిత

## (15 జూలై "ప్రపంచ యువత నైపుణ్యాల దినోత్సవం" సందర్భంగా)

ప్రపంచంలోని 8.2 బిలియన్ల జనాభాలో 15 నుంచి 24 ఏండ్ల వయస్సు కలిగిన యువత జనాభా 1.22 బిలియన్లు (దాదాపు 15.4 శాతం) ఉన్నారు. అదే విధంగా ప్రపంచవ్యాప్తంగా 15 నుంచి 64 ఏండ్ల వయస్సు కలిగిన పని చేసే లేదా వర్కింగ్ క్లాస్ జనాభా 78 శాతం అనగా 6.4 బిలియన్లు ఉన్నారు. నేడు భారత జనాభా 1.46 బిలియన్లు ఉన్నది. ఇందులో 15 నుంచి 29 ఏండ్ల యువత జనాభా 40 శాతం వరకు ఉన్నది. మన దేశంలో 15 నుంచి 64 ఏండ్ల వయస్సు కలిగిన పని చేసే లేదా వర్కింగ్ క్లాస్ జనాభా 96.1 కోట్లు (లేదా 0.961 బిలియన్లు), అనగా 68 శాతం వరకు ఉన్నది. ఇండియాలో 15 ఏండ్ల లోపు జనాభా 24 శాతం, 64 ఏండ్లు దాటిన వారి జనాభా 7 శాతం వరకు ఉన్నది. ఇతర దేశాలతో పోల్చితే భారత జనాభా సగటు వయస్సు చాలా తక్కువగా 28.8 ఏండ్లు మాత్రమే ఉన్నది. జపాన్ ప్రజల సగటు వయస్సు 49.9 ఏండ్లు ఉన్నది. అందువల్లనే ఇండియాను "యువ భారత్" అని, జపాన్‌ను "ఓల్డ్ జపాన్" అని పిలుస్తున్నాం. యువత జనాభా అధికంగా ఉండడం వల్ల రాబోయే రోజుల్లో విశ్వ దేశాల్లో భారత్ ముందుండా తన సత్తాను గట్టిగా చాటుకోనున్నది.

**దేశాభివృద్ధికి నైపుణ్య యువతే పునాది:**

యువత అధికంగా ఉండడంతో పాటు ఆ యువత నైపుణ్య విద్యను పొందింతే భారత భవిత ఉజ్వలంగా ఉండనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అధిక యువ జనాభా కలిగిన యువ భారతాన్ని పలు సవాళ్లు కూడా వెంటాడుతున్నాయి. నేడు పరిశ్రమ ఆశిస్తున్న నైపుణ్యాలకు, నేటి మన యువత కలిగి ఉన్న నైపుణ్యాలకు మధ్య వ్యత్యాసం లేదా గ్యాప్ అధికంగా ఉండడంతో మన యువ శక్తి దేశాభివృద్ధికి అంతగా వినియోగపడడం లేదు. యువతలో అవసర నైపుణ్యాలు కొరవడితే నిరుద్యోగం పెరగడం, తక్కువ స్థాయి ఉద్యోగాలు చేయడం లాంటి ప్రతికూల ఫలితాలు వెక్కిరిస్తున్నాయి. తగిన నైపుణ్యాలు లేని యువతతో నిరుద్యోగ సమస్యలు పెరిగి సమ్మిళిత ఆర్థిక అభివృద్ధి, సమానత్వ భావనలు పలుచబడతాయి. పౌర సమాజ సుస్థిరాభివృద్ధికి, ఆరోగ్యకర సమాజ స్థాపనకు నైపుణ్య యువత మాత్రమే పునాది అవుతారు. బహుళ జాతి కంపెనీలు (ఎంఎన్‌సిలు) లేదా పరిశ్రమలు కోరుతున్న నైపుణ్యాలను నేటి విద్యాలయాలు బోధిస్తూ, తగు శిక్షణలు ఇవ్వాలి.

**ఏఐ, డిజిటల్ నైపుణ్యాల్లో యువత సాధికారత:**

2014లో ఐరాస తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రతి ఏట 15 జూలై రోజున "ప్రపంచ యువత నైపుణ్యాల దినోత్సవం (వరల్డ్ యూత్ స్కిల్స్ డే)" పాటించడం కొనసాగుతున్నది. నేడు మనం 10వ ప్రపంచ యువత నైపుణ్యాల దినం జరుపుకుంటున్న వేళ 2025 ఇతివృత్తంగా "కృత్రిమ మేధ,డిజిటల్ నైపుణ్యాల్లో యువత సాధికారత" అనబడే అంశాన్ని తీసుకున్నారు. నేడు ప్రపంచం 4వ పారిశ్రామిక విప్లవం సాకారం కావడానికి "ఏఐ, సాంకేతిక, వృత్తి విద్య మరియు శిక్షణ" రంగాలు నడుం బిగిస్తే నేటి యువత రేపటి పరిశ్రమలో పనిచేయడానికి సిద్ధం అవుతారు. నేడు ఏఐ రంగం ప్రపంచాన్ని శాసిస్తున్నది. మన జీవితాలు, లెర్నింగ్, చేసే పనులను ఏఐ నిర్ణయించనున్నది. పరిశ్రమ కోరుకున్న నైపుణ్యాల్లో మాత్రమే మన యువతను సదా సిద్ధం చేయాలి. నైపుణ్య యువతతో సమాజ శాంతి, సమ్మిళిత సుస్థిరాభివృద్ధి సుసాధ్యం అవుతాయని నేటి విద్యాలయాలు, ప్రభుత్వాలు, యువత, పౌర సమాజం, పాలసీ తయారు చేసే వారు గట్టిగా నమ్మాల్సిన అగత్యం ఏర్పడింది. ఉత్తమ వృత్తి శిక్షణ, ఏఐ నైపుణ్యాల్లో వృద్ధి, డిజిటల్ సాధికారత వంటి అంశాల్లో యువత దృష్టి పెట్టాలి. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా మన చదువులు కొనసాగాలి. ఉత్తమ శ్రేణి బోధనలు, అవసర మౌళిక వసతులు, నైపుణ్యాల వృద్ధికి తగిన నిధులను వెచ్చించడం, నాణ్యమైన విద్యా బోధనలు నేటి తక్షణ కర్తవ్యం అని మరువరాదు. నేటి యువత నాణ్యమైన నైపుణ్య విద్యను పొందితే మన యువశక్తి దేశానికి వరంగా మారుతుంది. యువతలో నైపుణ్యాలు కొరవడితే యువ శక్తి శాపంగా మారి, అశాంతికి ఆజ్యం పోస్తుంది. మన యువతను నైపుణ్య శక్తిగా మార్చుదాం, అగ్ర రాజ్యాల సరసన సగర్వంగా నిలబడదాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# ముస్లింలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారు





**ఏలూరు :** ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం దొరమామిడి గ్రామం మస్జిద్ లో దొరమామిడి, అంకన్నగూడెం, నిమ్మలగూడెం, గురుగుమిల్లి మసీదుల పెద్దలతో జంగారెడ్డిగూడెం జేఏసీ సభ్యులు సమావేశం అవటం జరిగింది. ప్రస్తుతం ముస్లిం లో అన్ని రంగాల్లోనూ వెనుకబడి ఉన్నారని దానికి కారణం ముస్లిం సమాజంలో చదువుకున్నవారు చాలా తక్కువ మంది ఉన్నారని, భారతదేశం లో ముస్లింలలో డిగ్రీ చదువుకున్న వాళ్ళు కేవలం 3% శాతం మంది మాత్రమే ఉన్నారు .ఐఏఎస్ ఐపిఎస్ లాంటి ఉద్యోగాల్లో చాలా తక్కువ మంది ముస్లింలు ఉన్నారు. రాజకీయంగా కూడా తక్కువమంది శాసనసభ్యులు ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రంలో కేవలం ఒక పార్లమెంట్ సభ్యులు మాత్రమే కలిగి ఉన్నారని జెఎసి సభ్యులు షేక్ ముస్తఫా తెలిపారు. దొరమామిడి గ్రామంలో 84 కుటుంబాలు ఉంటే కేవలం ఒక్కరు మాత్రమే ప్రభుత్వ ఉద్యోగం కలిగి ఉన్నారని మిగిలిన వారంతా చేతివృత్తుల మీద ఆధారపడి జీవిస్తున్నారని కనుక ముస్లిం పిల్లలని కనీసం డిగ్రీ వరకైనా చదివించి వారిని ఉన్నత స్థానంలో ఉంచడానికి ప్రయత్నం చేయటానికి తీర్మానించడం అయినది. ఆర్థికంగా వెనుకబడి పిల్లలను చదివించాలేని కుటుంబాల లోని పిల్లలను జంగారెడ్డిగూడెం జేఏసీ బాధ్యత తీసుకుని వారినీ చదివి స్తుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ ముస్తఫా, షేక్ బాజీ (టిప్ టాప్) షేక్ ఆదిల్, షేక్ పర్వేజ్, పఠాన్ సైదు ఖాన్, షేక్ సుభాని, పటాన్ మీరా ఖాన్, షేక్ అన్సర్ భాష,మీరా, మొగల్ రఫీ, పండు, మోబీనా తదితరులు పాల్గొన్నారు.

# వాతావరణ భీమా,ఫసల్ భీమా పంటలభీమా ప్రీమియాన్ని రైతులకు ప్రభుత్వమే ప్రభుత్వ భీమా సంస్థలకు చెల్లించాలని



**తాడిపత్రి :** పెద్దవడుగూరుమండలతహశీల్దార్ కు వినతిపత్రము అందించడము జరిగింది. ఈ సంధర్భంగా జిల్లారైతు సంఘము ఉపాధ్యక్షులు వి.వెంకటరాముడుయాదవ్ మాట్లాడుతూ,రైతులు పంటలకు సాగు చేయడానికి రైతులు దగ్గర నగదు లేక విత్తనాలు ఎరువులు మైక్రో ఫైనాన్స్ ల దగ్గర అధికవడ్డీలకు అప్పులుచేసి సాగు ఖర్చులు,ఒక ప్రక్క పిల్లల చదువులు, ఒకప్రక్క అనారోగ్యసమస్యలతో రైతులపరిస్థితి దుర్భరంగా ఉన్నది, ప్రతి సంవత్సరం సంవత్సరం అప్పులు చేసి సాగు చేస్తున్న ప్రకృతి వైపరీత్యాల వలన చీడపీడల వలన పంటలు సరిగా పండక అరకొర పండిన పంటలకు గిట్టుబాటు ధర లేక ప్రతియేటా అప్పులు పెరిగిపోతున్నాయి తప్పా పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదు ప్రభుత్వాలు కరువు మండలా లుగా ప్రకటించినా కేంద్రరాష్ట్రప్రభుత్వాల నుంచి ఎటువంటి కరువు సహాయక చర్యలు అందించడం లేదు పంటలునష్టపోతే పంటల బీమా అనేది దరిదాపుల్లోనే కనబడడం లేదు పంట నష్టపరిహారం ప్రకటనలు తప్ప రైతులకు అందడం లేదు కావున ప్రభుత్వం కనీసం ఉచిత పంటల బీమావిధానాన్ని ప్రవేశపెట్టాలి ,వేరుశనగహెక్టారుపంటకు1600పత్తిహెక్టారుకు1600దానిమ్మ,హెక్టారుకు,9375 చీని6875రూ"టమోటహెక్టారుకు4000 అరటిహెక్టారుకు7500 తోపాటు వాతావరణ పంటల బీమాను ప్రీమియాన్నిమరియు ప్రభుత్వమే భరించాలి గడువును జూలై నెల అఖరువరకు పోడగించాలని ఫసల్ పంటల బీమాలో కంది, జొన్న మొక్కజొన్న ఆముదం ఎండుమిరప తదితర పంటలకు ఈనెల 31 లోపు చెల్లించాలని సూచించారు ఆగడువును కూడా ఆగస్టు 15 వరకు పొడిగించాలి ఆ పంటల భీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే రైతుల తరపున చెల్లించాలని ప్రీమియాన్ని ప్రభుత్వ రంగ సంస్థలకే చెల్లించాలి పంట నష్టపోతే నష్టపోయిన 15 రోజుల్లోనే పంట నష్టపరిహారం,పంటలు బీమా పరిహారాన్ని అందించాలి,రైతులకు పూర్తిగా ఉపశమనం కలగాలంటే ఒకేసారి రైతుల తీసుకున్న పంట రుణాలన్నీ మాఫీ చేసి తిరిగి కొత్త రుణాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ద్వారా డిమాండ్ చేస్తున్నమన్నారు ఈ కార్యక్రమములో సీపీఐ సీనియర్ నాయకులు,నారాయణ,సీపీఐవడుగూరుకార్యదర్శిరంగనాయకులు, ఏఐటీయుసి నాయకులు ఉశెన్ పీరా రైతుసంఘము నాయకులు సుధాకరగౌడు, నాగేంద్ర, రఘురామయ్య, శ్రీనివాసరెడ్డి, నారాయణ స్వామి, మల్లికార్జునయ్య ,ఓంనారాయణ ,అంజినేయులుతదితరులుపాల్గోనడమైనది.

# అక్రమాల నుండి ప్రభుత్వ స్థలాలను కాపాడండి



**అనంతపురం :** సిపిఐ మండల కార్యదర్శి సాకే గంగాధర మాట్లాడుతూనార్పల మండల కేంద్రంలోని స్థానిక మేజర్ పంచాయతీ లోని సర్వేనెంబర్ 197/2 లేటర్ గతంలో పేదలకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేయడం జరిగింది. అక్కడ కొందరు అక్రమాలకు(కబ్జా)కు పాల్పడుతున్నారు.ప్రభుత్వ పాఠశాలకు కేటాయించినటువంటి స్థలంలో ముళ్లపొదలను తొలగిస్తున్నారని తెలియడంతో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అధ్వర్యంలో స్థానికులు ఆ కాలనీ వాసులతో కలిసి మండల తాసిల్దార్ అరుణకుమారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.వెంటనే ఈ అక్రమాల పై చర్యలు తీసుకోవాదమే కాకుండా ఆ స్థలాన్ని సర్వే చేయించి చుట్టూ కంచ వేయించాలని ప్రభుత్వ స్థలాలను అది కారులు అక్రమాలను కట్టడి చేయాలని సిపిఐ భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సాకేగంగాధర్ ,సహాయ కార్యదర్శి సుధాకర్,వ్యవసాయ కార్మికసంఘం మండల కార్య దర్శిపెద్దపెద్దయ్యా,నారయనప్ప,సూరి,రాజశేఖర్,శివమ్మ,నాబి,పాల్గొన్నారు

# కామవరపుకోటలో సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



**ఏలూరు జిల్లా :** కామవరపుకోటలో బాబు గారి సుపరిపాలన తోలి అడుగు కార్యక్రమం లో ఏలూరు పార్లిమెంట్ ఎంపీ శ్రీ పుట్టా మహేష్ కుమార్ మరియు చింతల పూడి నియోజకవర్గం శాసనస భ్యులు శ్రీ సొంగ రోషన్ కుమార్ తో పాల్గొన్న చింతలపూడి నియోజకవర్గం నాయకులు నందిగం సీతారామ తిలక్ (బాబీ)మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు.

# చింతలపూడి డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర విద్యార్థులకు జాబ్ మేళా



**ఏలూరు జిల్లా :** చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర విద్యార్థుల కు జాబ్ మేళా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతలపూడిలో ది.14/7/20 25 న దివిస్ లేబోరేటరీ వారు రసాయన శాస్త్ర పట్టభద్రులకు ఇంటర్వ్యూలు నిర్వహించారని కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. శ్రీనివాసరావు ఈ ప్రకటనలో తెలియజేశారు. ఉద్యోగం పొందిన అభ్యర్థులకు నెల రోజుల లోపు వారి మెయిల్ కు అపాయింట్మెంట్ ఆర్డర్ పంపిస్తామని దివిస్ లేబోరేటరీ హెచ్ ఆర్ రాజేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్ జే కే నరేంద్ర కుమార్, కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ డా. బి లవకుశ,రసాయన శాస్త్ర విభాగాధిపతి డా.ఏ వెంకటేశ్వర రావు, రసాయనశాస్త్ర అధ్యాపకురాలు డి.విన్ని తేజ మరియు జే కే సి కోఆర్డినేటర్ బి శ్రీనివాసరావు, జె కే సి మెంటార్ పి .కల్పన ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## పెద్ద పప్పూరు మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన తాడిపత్రి శాసనసభ్యులు జెసి అష్మిత్ రెడ్డి




**తాడిపత్రి :**ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులను పరిశీలించారు .విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసు కున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు.పాఠశాల లో పలు సమస్యలను ప్రిన్సిపాల్ ఎమ్మెల్యే జెసి అష్మిత్ రెడ్డి కి తెలియజేశారు.జెసి అష్మిత్ రెడ్డి త్వరలోనే సమస్యలను పరిష్కరింప చేస్తామని హామీ చేశారు.పాఠశాలను పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థి విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై ఎమ్మెల్యే అవగాహన కల్పించారు

## శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయం గుర్తుందా



**ఏలూరు జిల్లా :** ఏలూరు జిల్లా లింగపాలెం మండలం రంగాపురం పంచాయతీ మెట్ట గొల్లగూడెం గ్రామంలో వెలసియున్న అభయాంజనేయ స్వామి ఆలయంలో ఆంజనేయస్వామి వారికి పూజల సమర్పించిన శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ గారు, సరిగ్గాసంవత్సరకాలం క్రితం శాసనసభ్యుల వారు, మరోసారి స్వామివారిని దర్శించుకుని కొబ్బరికాయ కొట్టి పూజలు సమర్పించి ఎల్లకాలం నియోజవర్గ ప్రజలందరినీ సురక్షితంగా చూడాలని అందరూ బాగుండాలని ప్రత్యేక పూజలు సమర్పించిన శాసనసభ్యులు, ఈ కార్యక్రమంలో రంగాపురం పంచాయతీ సర్పంచ్ ముసునూరి రాము, మండల రైతు సంఘ అధ్యక్షులు బొల్లిన పుల్లారావు,రంగాపురం గ్రామపార్టీ ప్రెసిడెంట్ ఓబిళ్లనేని శేషగిరిరావు, ములగలంపాడు గ్రామపార్టీ ప్రెసిడెంట్ ఇనుగంటి సుధీర్ బాబు, బొంతు కనక వెంకట సుబ్బారావు మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీలో అనంతపురంని నెంబర్ వన్ గా నిలుపుతాను సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి




**అనంతపురం :** అనంతపురం లోని26వ డివిజన్ హమాలీ కాలనీలో సుపరి పాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు హమాలీకాలనీలో పదేళ్ల నుంచి రోడ్లు వేయలేదన్న కాలనీ వాసులు ప్రస్తుతం రోడ్డు సమస్య ఉందన్న కాలనీ వాసులుగత ఐదేళ్లలో ఒక్క చిన్న డ్రైన్, రోడ్డువేసిన పాపాన పోలేదునగరాన్ని అధ్వాన్నంగా మార్చారన్న ఎమ్మెల్యే దగ్గుపాటిఏడాది కాలంలోనే 118కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని తెలిపార గత ఐదేళ్లలో జగన్ రెడ్డి అన్ని వ్యవస్థల్ని సర్వనాశనం చేశారని ప్రజల్లోకి రావాలన్న వైసిపి నాయకులు పరదాలు కట్టుకుని వచ్చే వారురాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా నాశనం చేసి పెట్టారుఈ వ్యవస్థల్ని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ గాడిలో పెట్టారుప్రతి ఇంటికీ ఒక ఎంటర్ ప్రెన్యూర్ ఉండాలన్న లక్ష్యంతో పని చేస్తున్నారుఏపీని దేశంలోనే నెంబర్ -1 సీఎం చంద్రబాబు చేస్తారు..ఎమ్మెల్యే దగ్గుపాటి

## భారతీయ జనతా పార్టీ తాడిపత్రి మాజీ పట్టణ అధ్యక్షులు మైదుకూరు ఆంజనేయులు ఆధ్వర్యంలో మహిళలు చేరిక



**తాడిపత్రి :**తాడి పత్రి పట్టణంలోని నందలపాడు కాలనీ,చెందిన మహిళలు పార్టీ లోకి రావడం జరిగినదిఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి భారతీయ జనతా పార్టీ కర్నూలు జిల్లా ఇన్చార్జ్ జంగం రెడ్డి అంకాల్ రెడ్డి మరియు రాష్ట్ర లీగల్సన్ కన్వీనర్ పి.వీ ప్రతాపరెడ్డి మహిళలకు పద్మావతి, రాధా,నాగలక్ష్మి, అమరావతి, గంగమ్మ, లక్ష్మీదేవి, హెచ్ ఆర్ ఆనందరెడ్డి, పండు, అంజి, నాగేంద్ర ల కి పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించడం జరిగినది. అలాగే మన దేశ ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అటువంటి అనేక సంక్షేమ పథకాలను వారికీ వివరించడం జరిగినదిఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తాడిపత్రి నియోజకవర్గం కన్వీనర్ చవ్వా రంగనాథరెడ్డి పట్టణ అధ్యక్షులు కృష్ణ మోహన్ రాజుచెన్న రంగనాయకులు పట్టణ ప్రధాన కార్యదర్శి ఓబుల్ రెడ్డి,మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు అమరవాణి విజయ లక్ష్మి,భద్రయ్య, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మంద ల శివ,పాల్గొన్నారు

## కామ్రేడ్ వి కె పార్వతమ్మ మృతి వామపక్ష, ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని లోటు నివాళులు అర్పించిన సిపిఎం నాయకులు




**అనంతపురం :** స్వాతంత్ర్య సమర యోధులు వి కె ఆదినారాయణ రెడ్డి సతీమణి వి కె పార్వతమ్మ నిన్నటి రోజున మరణించారు.సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ ఓబులు వికె పార్వతమ్మ భౌతిక కాయం పై పూలమాలవేసి.నివాళులర్పించారు.ఆయన మాట్లాడుతూ పార్వతమ్మ జిల్లా కమ్యూనిస్టు ఉద్యమంలో కీలకంగా పనిచేసారు. మహిళా ఉద్యమ పోరాటాల్లో పనిచేసారు.అనేక మంది కమ్యూనిస్టు కార్యకర్తలకు అండగా ఉన్నారు. భర్తకు తోడుగా ఉంటూ కార్యకర్తలను, నాయకులను కమ్యూనిస్టు ఉద్యమం లో పాల్గొనేటట్లు ప్రోత్సహించేవారు.వంద సంవత్సరాలకు పైగా జీవించి కమ్యూనిస్టు విలువల కోసం పని చేసారు.కామ్రేడ్ వి కె పార్వతమ్మ మృతి వామపక్ష, ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జి.ఓబులు, జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప, సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు వి.సావిత్రి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.రామిరెడ్డి, ఐద్వా జిల్లా నాయకురాలు చంద్రిక పాల్గొన్నారు.

## సిపిఐ మండల తాడిపత్రి కార్యదర్శిగా నాగ రంగయ్య ఎన్నిక




**తాడిపత్రి :** అనంతపురం జిల్లా తాడిపత్రి: సిపిఐ తాడిపత్రి మండల కార్యదర్శిగా నాగ రంగయ్యను రెండో సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టి.రంగయ్య పేర్కొన్నారు. సోమవారము పట్టణంలోని రంగప్ప కాలనీలో ఉన్న సిపిఐ పార్టీ కార్యాలయం వద్ద సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టి.రంగయ్య ఆధ్వర్యంలో సిపిఐ మండల నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ తాడిపత్రి మండల కార్యదర్శిగా నాగ రంగయ్య సహాయ కార్యదర్శిగా నారాయణరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తాడిపత్రి మండల కార్యదర్శిగా ఎన్నికైన నాగరంగయ్య మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రజా సమస్యలు తెలుసుకొని, ఉద్యమాల రూపంలో ప్రభుత్వానికి తెలియజేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అలాగే తనపై నమ్మకం ఉంచి రెండవసారి సిపిఐ తాడిపత్రి మండల కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్ సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్ సిపిఐ తాడిపత్రి నియోజకవర్గం ఇంచార్జ్ రాజారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలని తెలిపారు.

## స్మార్ట్ మీటర్లు,ట్రూ ఆఫ్ చార్జీలను తక్షణమే రద్దు చేయాలి ఐకమ్స్

**ఆదోని :** అఖిల భారత రైతు కూలీ సంఘం స్థానిక ఆదోని పట్టణము నందు అఖిల భారత రైతు కూలీ సంఘం(AIKMS) ఆధ్వర్యంలో ఆదాని స్మార్ట్ మీటర్లు వద్దు! ట్రూ ఆఫ్ చార్జీలను రద్దు చేయాలని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సార్ గారికి అందించడం జరిగింది.ఈ కార్యక్రమానికి రాజు అధ్యక్షత వహించగా జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల బిగింపు,ట్రూ ఆఫ్ చార్జీల పెంపుదల వల్ల ప్రజల మీద పడుతున్న భారాన్ని వివరిస్తూ ప్రభుత్వం వీటిని ఉపసంహరించుకోవాలని విద్యుత్ సంస్థను ప్రైవేటీకరణను ఆపాలని లేని పక్షంలో మీటర్ల బిగింపును, ట్రూ ఆఫ్ చార్జీలను వ్యతిరేకిస్తూ ప్రజల్ని సమీకరించి ఆందోళనకు సిద్ధం చేస్తామని ధర్నాను ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మణి,పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు అఖండ, జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున,భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా కార్యదర్శి వెంకప్ప,రాజు, మహాదేవమ్మ తదితర రైతులు పాల్గొని ధర్నాను ఉద్దేశించి మాట్లాడారు




## అర్జీలను సత్వరమే పరిష్కారించాలి

**కర్నూలు :** కర్నూలు నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 22 అర్జీలు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కారించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్‌యస్ 22 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్‌ఓ జునైద్, ఎంఈలు శేషసాయి, లీల ప్రసాద్, టిపిఆర్‌ఓ వెంకటలక్ష్మి టిడ్కో అధికారి పెంచలయ్య పారిశుధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



వచ్చిన అర్జీల్లో కొన్ని..

1. వెంకటాద్రి కాలనీ నందు తమ ఇళ్ళ వద్ద పైప్‌లైన్ వేయించాలని స్థానికురాలు బొగ్గుల రాజేశ్వరి విన్నవించారు.
2. క్లాప్ ఆటో డ్రైవర్లకు బకాయి వేతనాలను చెల్లించాలని, ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు చూపించాలని సిఐటియూ ప్రతినిధులు అంజి, మద్దిలేటి, అశోక్, తదితరులు కోరారు.
3. హెచ్‌డిసిటి ఆసుపత్రి నుంచి బియస్‌ఎన్‌ఎల్ కార్యాలయానికి వెళ్ళు మార్గంలో, సీతారామనగర్, కారల్ మార్క్స్ నగర్ నందు వీధి దీపాల సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరారు.
4. పెద్దపాడు లక్ష్మి విల్లాస్ వద్ద వీధి దీపాలు ఏర్పాటు చేయాలని స్థానికులు పి.కాశిరెడ్డి, వి.లక్ష్మి, సంజన్న, తదితరులు కోరారు.
5. ఏ.క్యాంపు భరత్ నగర్ నందు మౌలిక సదుపాయాల కల్పించాలని సరోజమ్మ, వేణుగోపాల్ తదితరులు కోరారు

## కోసిగిలో విద్యుత్ సబ్ స్టేషన్ ముందు సిపిఎం ధర్నా

**కోసిగి :**స్మార్ట్ మీటర్లు వద్దు విద్యుత్ సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కోసిగి విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా నుద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు విద్యుత్ చార్జీలు పెంచబోమని స్మార్ట్ మీటర్లు బిగించమని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ సర్దుబాటు చార్జీలను 15 వేల కోట్ల రూపాయలు ప్రజల పైన భారాలు వేసిందని ఆయన విమర్శించారు దీంతో చాలక స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజల పైన భారాల మోపడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు జగన్ ప్రభుత్వంలో విద్యుత్ సర్దుబాటు చార్జీలను వ్యతిరేకించిన కూటమి ప్రభుత్వము తాను అధికారం లోకి వచ్చిన జగన్ అనుసరించిన విధానాల్ని అనుసరిస్తుందని ఆ ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి ఎటువంటి తేడా లేదని ఆయన విమర్శించారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి స్మార్ట్ మీటర్లు బిగించకుండా పెంచినవిద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించాలని ఆయన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో రానున్న కాలంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు అనంతరం డిమాండ్స్ తో కొన్ని వినతి పత్రాన్ని లైన్ ఇన్స్పెక్టర్ శివానందకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కోసిగి మండల నాయకులు రాముడు వీరేష్ నాగేంద్ర గోపాల్ చిన్నన్న పూజారి శ్రీనివాసులు వెంకటేష్ జేజప్ప ప్రజాసంఘాల నాయకులు ఫిలిప్ హనుమేష్ హనుమంతు కోసిగయ్య మండలంలోని ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది



## అడ్డతీగల లో నిలిచిన అక్రమ నిర్మాణాలు తొలగింపు జాప్యానికి కారకులు ఎవరు కోర్టు ఆదేశాల అమలు చేయండి

**అడ్డతీగల :** ఏ ఎస్ పి . మండల అధ్యక్షురాలు కారు అరుణకుమారి. అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల మండలం కేంద్రంలో రోడ్డుకి ఇరువైపులా ఉన్న అక్రమ నిర్మాణాల తొలగింపు కార్యక్రమములో సంబంధిత అధికారులు అక్రమ దారులకు నోటీసులు ఇవ్వడం జరిగిందని అనంతరం అక్రమణదారులను స్వచ్ఛందంగా తమ అక్రమ నిర్మాణం తొలగింపు కొనసాగింపులు మొదలు పెట్టాలని అయితే కాలక్రమమేన ఆ తొలగింపు కార్యక్రమాలను నిలిచిపోయాయని ఆదివాసి సంక్షేమ పరిషత్ (274/16) అడ్డతీగల మండల అధ్యక్షురాలు కారు అరుణకుమారి అన్నారు. అయితే ఈ కార్యక్రమాన్ని నిర్మాణాలు తొలగింపు మధ్యలో నిలిచిపోవడానికి అధికారి పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు యొక్క సన్నిహితు లేనని ఆరోపణలు వచ్చాయని తమ పార్టీ అధికారులతో ఉందని



అలాగే ఎమ్మెల్యే కూడా అధికార పార్టీకి చెందిన వారేనని అందువల్ల తాను ఏమైనా చేయగలనని చెప్పకుండా అక్రమణా దారులు యొక్క నుంచి డబ్బులు దండుకుంటున్నారని




వదంతాలు వినిపిస్తున్నాయని అందువలన కార్యక్రమ నిర్మాణాలను తొలగింపు కార్యక్రమం జాప్యానికి కారుకులని అధికార పార్టీకి సంబంధించిన ప్రజా ప్రతినిధుల యొక్క స్థానిక సన్నిహితులేనని ఆమె అన్నారు ఏది ఏమైనా అక్రమ నిర్మాణాలు తొలగింపు కార్యక్రమాలు కోర్టు ఆదేశాల మేరకు అమలు చేయాలని సంబంధిత అధికారులను కోరుతున్నారని ఆమె అన్నారు

## జనసేన ఆఫీసుకు విచ్చేసిన రోడ్లు భవనాలశాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి




**మదనపల్లి :** తంబళ్లపల్లె నియోజకవర్గం ములకలచెరువు మండలం ములకలచెరువు నందు. జనసేన పార్టీ ఆఫీస్ కి విచ్చేసిన టిడిపి (రోడ్లు మరియు భవనాలు శాఖ మంత్రి. బీసీ జనార్దన్ రెడ్డి మరియు టిడిపి ఇన్చార్జ్ జయ చంద్రా రెడ్డి ని. జనసేన పార్టీ ఆఫీస్ కి ఆహ్వానించిన మన తంబళ్లపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ పోతుల సాయినాథ్ కురబలకోట మండల లీడర్ శెట్టి రాజేష్ అలాగే మన తంబళ్లపల్లి నియోజకవర్గం సమస్యలు మంత్రి బిసి జనార్దన్ రెడ్డికి తెలియజేశారు. మంత్రివర్యులు ఆ సమస్యలు విని కచ్చితంగా జనసేన టిడిపి కూటమి సమస్యలు తీరుస్తామని హామీ ఇచ్చారు. ఇందులో పాల్గొన్న మండల అధ్యక్షులు పి టి ఎం శంకర, కురబలకోట శెట్టి రాజేష్, పెద్దమండలం శంకర.మరియు జనసేన సీనియర్ నాయకులు షోరూం సురేంద్ర,ప్రసాద్, సుదర్శన్, కామాక్షి, అంజి, పవన్ రెడ్డి, ఆవుల శంకర, సత్తన్న, భరత్ రెడ్డి, అధికారి ప్రతినిధి దేవేంద్ర, బాబ్జాన్, మహేష్, సోము, గల్లాఅంజి,హేమంత్,మణికంఠ, మూర్తి, నరేంద్ర, ప్రభాకర, ప్రభావతి జనసేన సీనియర్ వీర మహిళ, ప్రకాష్ రెడ్డి, ధన, తోట చంద్రమోహన్, నాగేంద్ర, అడపాల మురళి మరియు కురబలకోట నాయకులు కాకర్ల సుధీర్, బండి వినోద్,శెట్టి రంగనాథ్, పూల రామచంద్ర, రెడ్డి శేఖర్, శెట్టి చంద్రశేఖర్, జబ్బీబుల్లా, రామచంద్ర, బాలాజీ, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మండల ప్రభుత్వ కార్యాలయాలను ఒకే దగ్గర ఏర్పాటు చేయండి

### ప్రజావాణిలో కలెక్టర్ కి బిజెపి కొత్తపల్లి మండల శాఖ వినతి...





**కొత్తపల్లి** మండలంలోని మండల ప్రభుత్వ కార్యాలయాల ను ఒకటే చోట ఏర్పాటు చేయాలని కోరుతూ మండల అధ్యక్షులు కుంట తిరుపతి ఆధ్వర్యంలో సోమవారం రోజున ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు.కొత్తపల్లి మండలం లో ప్రధానమైన తాహసిల్దార్, మండల పరిషత్ , మండల అగ్రికల్చర్ ఆఫీసర్, మండల విద్యాధికారి, కార్యాలయాలు ఒక్క దగ్గర కాకుండా వేరు వేరు ప్రాంతాలలో ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ తెలిపారు. కొన్ని మండలంలోని వేరువేరు ప్రాంతాల్లో ఉంటే మరికొన్ని కరీంనగర్ పట్టణంలో ఉన్నాయని పేర్కొన్నారు. తాసిల్దార్ కార్యాలయం పద్మ నగర్ లో, అగ్రికల్చర్ ఆఫీసర్ కార్యాలయం కారా?నా గడ్డలో, అలాగే మండల పరిషత్ కార్యాలయం సప్తగిరి కాలనీలో ఉండడం వలన ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని , కొందరు కార్యాలయాల చిరునామాల విషయంలో కన్ఫ్యూజ్ అవుతున్నారని తెలిపారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, మండల ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఒకే ప్రాంతంలో ఏదో ఒకచోట ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఉంచాలని భారతీయ జనతా పార్టీ కొత్తపల్లి మండల నాయకులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే కరీంనగర్ పట్టణానికి కుత వేటు దూరంలో ఉండే మండల గ్రామాల యొక్క సబ్ రిజిస్టర్ ఆఫీసు గంగాధరలో ఉండడం కూడా సమస్యగా ఇబ్బందికరంగా మారిందని తెలిపారు. జిల్లా కేంద్రానికి దగ్గర ఉన్న తమ మండల ప్రజలను , రిజిస్ట్రేషన్ కోసం 20 కిలోమీటర్ల దూరంలో ఉండే గంగాధరకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని , దీన్ని కూడా మార్పు చేసి కరీంనగర్ సబ్ రిజిస్టర్ పరిధిలోకి కొత్తపల్లి మండలంలోని గ్రామాలను కూడా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుంట తిరుపతి, నాయకులు జవ్వాజి రమేష్, కడార్ల రతన్ కుమార్ ,కోమటిరెడ్డి అంజన్ కుమార్ ,వేముల అనిల్ కుమార్ ,బోనాల నరేష్ ,పొర్తి అనిల్, కడారి శ్రీనివాస్, బైరెడ్డి వంశీ, ఇల్లెందుల ఆనంద్, మెరుగు మల్లేశం, ఆరె నరేష్, చిన్నబోయిన శ్రీనివాస్, సంపత్ చారి తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

**- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**- రూ.7 లక్షల 50 వేల విలువైన ఎల్ఓసిల అందజేత**



**పటాన్ చెరు :**ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఆపన్న హస్తం అందిస్తోందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని జిన్నారం మండలం అందూర్ గ్రామానికి చెందిన మన్నే ఆంజనేయులు వైద్య చికిత్స కోసం 3 లక్షల 50 వేల రూపాయలు, రామచంద్రాపురం ఎస్ఎన్ కాలనీకి చెందిన బచ్చు మయాంక్ దత్త వైద్య చికిత్స కోసం 4 లక్షల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరయ్యాయి. ఈ మేరకు వారి కుటుంబ సభ్యులకు సోమవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జీఎంఆర్ చేతుల మీదుగా ఎల్ఓసి అనుమతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా పాలన అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, గోపాల్, నర్రా బిక్షపతి, రాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి





**- కలిసి కట్టుగా ముందుకు నడవండి**
**- స్థానిక ఎన్నికలకు సమాయత్తం కండి**
**- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**
**- మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ నేతలతో సన్నాహక సమావేశం**
**- పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నీలం మధు ముదిరాజ్**

**పటాన్ చెరు :**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని టీపీసీసీ మెదక్ ఇంచార్జ్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్ గాంధీభవన్ లో మెదక్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన టీపీసీసీ ఇంచార్జ్ వైస్ ప్రెసిడెంట్ నవాబ్ ముజాహిద్ ఆలం ఖాన్, జనరల్ సెక్రటరీలు, డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జిలు, ముఖ్య నేతలు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సన్నాహక సమావేశంలో నీలం మధు పాల్గొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కార్యకర్తలు అంతా విభేదాలను పక్కనపెట్టి సమిష్టి కృషితో పని చేయాలని కోరారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తల పనితీరు ఆధారంగానే టికెట్ల కేటాయింపు జరుగుతుందని తెల్చి చెప్పారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన 42 శాతం బీసీ రిజర్వేషన్లు, సంక్షేమ పథకాల అమలు పట్ల ప్రజల్లో మంచి స్పందన వస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 90 శాతానికి పైగా సీట్లను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని భీమా వ్యక్తం చేశారు.

# 20 కోట్ల రూపాయలతో పటాన్ చెరులో ఆడిటోరియం

**- త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం**
**- ఆడిటోరియానికి మాజీ ప్రధాని పివి నరసింహారావు పేరు**
**- ఆడిటోరియానికి ఎదురుగా పివి కాంస్య విగ్రహం**
**- ఆధునిక వసతులు, 4000 మంది సీటింగ్ సామర్థ్యం**
**- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు :**భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా 20 కోట్ల రూపాయలతో పటాన్ చెరు పట్టణంలో చేపడుతున్న ఆడిటోరియం నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, ఆధునిక వసతులతో అందరికీ ఉపయోగపడేలా 4000 మంది సీటింగ్ సామర్థ్యంతో ఆడిటోరియం నిర్మిస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం పటాన్ చెరు పట్టణంలోని బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో నిర్మిస్తున్న ఆడిటోరియం పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలో విప్లవాత్మక ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు, తెలంగాణ గొప్పతనాన్ని విశ్వవ్యాపితం చేసిన దేశ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరుని ఆడిటోరియానికి పెడుతున్నట్టు ఆయన తెలిపారు. అదే విధంగా ఆడిటోరియానికి ఎదురుగా పివి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. భవిష్యత్తు తరాలకు పీవీ నరసింహారావు గొప్పతనాన్ని తెలియజేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు, సమీక్షలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సదస్సులు నిర్వహించుకునేందుకు వీలుగా 6000 స్క్వేర్ ఫీట్స్ సామర్థ్యంతో రెండు అంతస్తుల్లో 2 వేల మంది చొప్పున 4 వేల మంది సీటింగ్ సామర్థ్యంతో, ఆధునిక సౌండ్ సిస్టం ఏర్పాటు చేసి ఆడిటోరియాన్ని అందంగా తీర్చిదిద్దబోతున్నట్లు తెలిపారు. ఆడిటోరియం నిర్మాణానికి గతంలో ఎంఎస్ఎన్ ఫార్మా పరిశ్రమ 8 కోట్ల రూపాయలు, అరబిందో సంస్థ రెండు కోట్ల రూపాయల సీఎస్ఆర్ నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇటీవల జిహెచ్ఎంసి నుండి నాలుగు కోట్ల రూపాయలు నిధులు



మంజూరయ్యాయని తెలిపారు. వివిధ పరిశ్రమల సహకారంతో మిగిలిన 6 కోట్ల రూపాయల నిధులు ఆడిటోరియం అభివృద్ధికి కేటాయించనున్నట్లు తెలిపారు. అతి త్వరలో నిర్మాణ పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఈఈ సురేష్, డిఈ నరేందర్, ఏఈ శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పి ఎన్ పి అగ్రి ఫారెస్ట్ ఉచిత మొక్కలు పంపిణీ





**అడ్డతీగల ప్రతినిధి :** అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల మండలం ఎల్లవరం పంచాయతీ మట్లపాడు పంచాయతీ లో రైతులకు పి ఎన్ పి అగ్రో ఫారెస్ట్ ద్వారా ఉచిత మొక్కల పంపిణీ జరిగింది ఒకటి మామిడి మొక్కలు. 2.000/ రెండు జీడి మామిడి మొక్కలు. 3. 4000/ మొక్కలు. ఎనీ మీటర్. జర్త సత్యసాయి శివ శంకర్ వరప్రసాద్ ( పండు) రైతులకు ఉచితంగా మొక్కలు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.

# రసాయన శాస్త్రంలో తుమ్మూరి సుధీర్ రెడ్డికి పీహెచ్ డీ



**పటాన్ చెరు :**హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి తుమ్మూరి సుధీర్ రెడ్డి డాక్టరేట్ కు అర్హత సాధించారు. హెటెరోసైక్లిక్, సుగంధ సమ్మేళనాల యొక్క సమర్థవంతమైన సంశ్లేషణ, స్పెక్ట్రల్, గణన, జీవ అధ్యయనాలు చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఎం.ఎస్. సురేంద్ర బాబు సోమవారం ఈ విషయాన్ని వెల్లడించారు. ఎగోనాల్,హెూమియోగోనాల్‌వంటి బయో యాక్టివ్ సమ్మేళనాల కోసం డాక్టర్ రెడ్డి నూతన, ఖర్చుతో కూడుకున్న సింథటిక్ పద్ధతులను అభివృద్ధి చేసినట్టు తెలిపారు. ఇవి కోవిడ్-19 ప్రధాన ప్రోటీజ్, రొమ్ము క్యాన్సర్ ప్రోటీన్లు BRCA1 and BRCA2 లతో బలమైన అనుబంధాలను చూపించాయన్నారు. ఆయన సమగ్ర అధ్యయనంలో గణన విశ్లేషణలు (DFT, HOMO-LUMO, MEP), ADMET అంచనాలు, ఫార్మకోకైనెటిక్ ప్రొఫైలింగ్ ఉన్నట్టు తెలిపారు. ఇవి అధిక ఔషధ సారూప్యత, జీవ సామర్థ్యాన్ని వెల్లడిస్తాయన్నారు. 2,3-డైహైడ్రోబెంజోఫ్యూరాన్-5-కార్బాక్సమైడ్ స్కాఫోల్డ్ ను కలిగి ఉన్న సల్ఫోనిల్ పైపెరిడిన్ అనలాగ్ల సంశ్లేషణ ఉన్నాయని, ఇది MCF-7 రొమ్ము క్యాన్సర్ కణాలను నిరోధించడం ద్వారా గణనీయమైన క్యాన్సర్ వ్యతిరేక చర్యను ప్రదర్శించిందని తెలియజేశారు. మిమోసిఫోలియోల్ ఉత్పన్నాలు, కీటోప్రోఫెన్ వంటి అదనపు సమ్మేళనాలను కూడా సంశ్లేషణ చేసి చికిత్సా సామర్థ్యం కోసం మూల్యాంకనం చేశారన్నారు. డాక్టర్ రెడ్డి అధ్యయనం భవిష్యత్తులో ఔషధ అభివృద్ధికి మార్గం సుగమం చేస్తుందని, ఎగోనాల్, డైహైడ్రోబెంజోఫ్యూరాన్ స్కాఫోల్డ్ కోవిడ్-19, రొమ్ము క్యాన్సర్ రెండింటినీ లక్ష్యంగా చేసుకుని ద్వంద్వ చర్య చికిత్సలకు ఆశాజనక మార్గాలుగా ఉద్భవించాయని పేర్కొన్నారు. డాక్టర్ సుధీర్ రెడ్డి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు పేర్కొన్నారు.

# మల్లె పువ్వుల టీ గురించి తెలుసా..? దీన్ని తాగితే ఎన్నో అద్భుతమైన లాభాలు..!



మల్లె పువ్వులను సాధారణంగా మహిళలు తమ జుట్టులో ధరిస్తుంటారు. అలాగే శుభ కార్యాల్లో, దైవ పూజ కోసం కూడా వినియోగిస్తారు. మల్లె పువ్వుల్లో చాలా రకాలు ఉంటాయి. అయితే బొండు మల్లె పువ్వులతో చేసిన టీ పొడి మనకు మార్కెట్‌లో లభిస్తుంది. దీన్ని మనం హెర్బల్ టీగా సేవించవచ్చు. ఈ క్రమంలోనే మల్లె పువ్వుల టీ తయారు చేసి తాగితే అనేక లాభాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పలు వ్యాధులకు ఈ టీ ఔషధంగా పనిచేస్తుందని, అలాగే అనేక పోషకాలను కూడా అందిస్తుందని అంటున్నారు. మల్లె పువ్వుల టీలో పాలిఫినాల్స్ అధికంగా ఉంటాయి. ఎల్-థియానైన్ అనే సమ్మేళనం కూడా అధికంగా ఉంటుంది. అందువల్ల ఇవి మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మల్లె పువ్వుల టీని రోజుకు ఒకటి లేదా రెండు కప్పుల మోతాదులో తాగితే అనేక లాభాలను పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.గుండె ఆరోగ్యానికి..మల్లె పువ్వుల టీలో ఉండే పాలిఫినాల్స్ శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. ఇవి మన శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలించడంలో సహాయ పడతాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. వృద్ధాప్యం రాకుండా అరికట్టవచ్చు. ముఖంపై ఉండే ముడతలు పోతాయి. చర్మం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తారు. అలాగే గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. మల్లె పువ్వుల టీని సేవిస్తుంటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీని వల్ల రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. బీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.మానసిక ప్రశాంతతకు..మల్లె పువ్వుల టీలో కెఫీన్, కాటెకిన్స్ అనే సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ టీని రోజూ రెండు కప్పులు తాగితే మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనే ప్రణాళికలో ఉన్నవారు మల్లెపువ్వుల టీని సేవిస్తుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఈ టీని సేవించడం వల్ల మనకు ఎల్-థియానైన్ అనే సమ్మేళనం లభిస్తుంది. ఇది మానసిక ప్రశాంతతను అందిస్తుంది. ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్‌ను తగ్గిస్తుంది. దీంతో మైండ్ రిలాక్స్ అవుతుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు.జీర్ణ వ్యవస్థకు..మల్లె పువ్వుల టీలో సహజసిద్ధమైన యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. అందువల్ల జీర్ణ వ్యవస్థలో ఉండే చెడు బ్యాక్టీరియా పోయి మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీని వల్ల అజీర్తి, కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. మల్లె పువ్వుల టీలో ఉండే కాటెకిన్స్ నోటిని ఆరోగ్యంగా ఉంచుతాయి. నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. దీంతో నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. ఈ టీని సేవించడం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని సైంటిస్టుల పరిశోధనల్లో తేలింది. ఈ టీని రోజూ సేవిస్తుంటే క్యాన్సర్ కణాలు నాశనం అవుతాయి. దీంతో క్యాన్సర్ నుంచి రక్షణ పొందవచ్చు. ఇలా మల్లె పువ్వుల టీతో అనేక లాభాలను పొందవచ్చు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



**మరికల్, జూలై 14:** రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ ఆర్డినెన్స్ జారీ చేస్తుండడం పట్ల మరికల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీహరి, నారాయణ పేట ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బెలగొంది వీరన్న మాట్లాడుతూ బీసీలు రాజకీయంగా ఎదిగేందుకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ ఆర్డినెన్స్ జారీ చేసేందుకు సిద్ధమవడం బీసీల పట్ల కాంగ్రెస్‌కు ఉన్న నిబద్ధతకు నిదర్శనం అన్నారు.రాజకీయంగా బీసీలు ఉన్నత స్థానంలో నిలిచేందుకు ఈ రిజర్వేషన్లు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు హరీష్ కుమార్, మాజీ ఎంపీటీసీ గోపాల్, నాయకులు లంబడి రాములు,రామకృష్ణ, గోవర్ధన్, టైసన్, మంగలి రఘు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కాటకొండ ఆంజనేయులు, శ్రీనివాసులు, గొల్ల రాజు, చెన్నయ్య, నాగరాజు, పెంట మీద రఘు, సూర్య ప్రకాష్, సురేందర్ గౌడ్, ఆనంద్, మేస్త్రి కురుమన్న, జంగిడి రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అండగా బీఆర్ఎస్ : శ్రీనివాస్‌రెడ్డి



**త్రిపురారం, జూలై 14 :** ప్రజలకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని బీఆర్ఎస్ నల్లగొండ జిల్లా త్రిపురారం మండల మాజీ అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ఇన్‌చార్జి అధ్యక్షుడు పామోజు వెంకటాచారి అన్నారు. సోమవారం మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో అర్హులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అనే అంశంపై విస్తృతంగా పర్యటించారు. ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, రైతుబీమా, రైతు భరోసాపై ప్రజలు, రైతులను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నారని ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నాయకుల దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై వారు స్పందిస్తూ.. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేంతవరకు ప్రజలకు అండగా ఉంటామని హామి ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా అధికారులతో మాట్లాడడం జరుగుతుందని, లేనిపక్షంలో ఉన్నతాధికారులకు వినతిపత్రం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ కామెర్ల జానయ్య, పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ గుండెబోయిన వెంకన్నయాదవ్, రైతుబంధు మాజీ డైరెక్టర్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, బైరం కృష్ణ, కలకొండ వెంకటేశ్వర్లు,మజ్జిగపువెంకట్‌రెడ్డి,జంగిలి శ్రీనివాస్, దైద రవి, కృష్ణ, చందునాయక్ పాల్గొన్నారు.

# రాజాపేటలో పాడి రైతులకు గడ్డి, న్యూట్రీఫీడ్ విత్తనాలు అందజేత



**యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట, జూలై 14 :** రాజాపేట మండల కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో సోమవారం పశుగ్రాస ముగింపు వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పశు వైద్యశాఖ అధికారి డాక్టర్ మోతీలాల్ హాజరై మాట్లాడారు. పాడి పోషణ చేసే రైతులందరూ విరివిగా పశ్రుగాసాలు సాగు చేయాలని సూచించారు. పప్పు జాతి పశ్రుగాసాలైన దశరథ గడ్డి, మునగ, స్వీట్ పొటాటో, సుబాబుల్, లూసెర్న్, అలసంద, పిల్లి పెసర మొదలైన పప్పు జాతి పశ్రుగాసాలను సాగు చేయాలన్నారు. దాంతో రైతులు దాణా ఖర్చు తగ్గించుకోవడంతో పాటు పాడి పశువులు ఆరోగ్యంగా ఉంటాయని తెలిపారు. వివిధ రకాల పశ్రుగ్రాసాలను ప్రదర్శించారు. అనంతరం 84 మంది పాడి రైతులకు దశరథ గడ్డి, న్యూట్రీఫీడ్ విత్తనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ కె.గోపిరెడ్డి, డాక్టర్ ఎం.చంద్రారెడ్డి, డాక్టర్ రామచంద్రారెడ్డి, డాక్టర్ భాస్కర్, రాజపేట మిల్క్ సొసైటీ ఛైర్మన్ సందిల భాస్కర్ గౌడ్, పాల సీతలీకరణ కేంద్ర మేనేజర్ శేఖర్, కిషన్, ఉదయ్, రామ్ చందర్, శ్రీశైలం, మహేశ్, శ్రీకాంత్, ఆదర్శ రైతులు అంజిరెడ్డి, ఐలేశ్, లింగం పాల్గొన్నారు.

# గంగాధర పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన అడిషనల్ డీసీపీ



**కరీంనగర్ గంగాధర, జులై 14 :** కరీంనగర్ జిల్లా గంగాధర మండల పోలీస్ స్టేషన్ ను కరీంనగర్ అడిషనల్ డీసీపీ భీమ్ రావ్ సోమవారం తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలించారు. భవనం నిర్మించిన భూమి వివరాలు, స్టేషన్ లో పట్టుకుని ఉంచిన వాహనాలు, వాటి వివరాలు, ప్రమాదానికి గురైన వాహనాల వివరాలు, పోలీస్ స్టేషన్ లో అమలు చేస్తున్న 5-ఎస్ విధానం, స్టేషన్ రికార్డుల గురించి అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ లో ఉన్న క్వార్టర్స్ ఉపయోగంలో ఉన్నాయా..? లేదా..? అనే వివరాలు, పోలీస్ స్టేషన్ కి నీటి సరఫరా, కరెంటు సరఫరా, సీసీటీవీల పనితీరు, మొక్కల పెంపకం, స్టేషన్ కి కేటాయించిన ప్రాపర్టీ వివరాలు, పోలీసు వాహనాల పనితీరు, స్టేషన్ పరిసరాలు తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో గంగాధర ఎస్సై వంశీ క్రిష్ణ, ఆర్ ఎస్సై తిరుపతి, ఏఎస్సైలు మల్లేశం, భగవాన్ రెడ్డి, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా పల్లెల్లో పాలన సాగాలి



**కరీంనగర్ పెద్దపల్లి, జూలై 14:** గ్రామ పంచాయతీల్లో ప్రభుత్వ పాలన పకడ్బందీగా సాగాలని జరగాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులకు సూచించారు. ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇండ్లు, వన మహోత్సవం, తదితర అంశాల పై మండల అధికా రులతో సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ సమావేశమయ్యారు. ప్రతి మండలంలో వన మహోత్సవం కింద నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు.మొక్కలు నాటేందుకు ఉపాధి హామీ పనుల కింద గుంతల తవ్వకం పనులు చేపట్టాలన్నారు. ఈజీఎస్ కూలీలకు కనీస సరాసరి వేతనం రోజుకు రూ.307 వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి మండలంలో కనీసం 20 ఎకరాలను ఎంపిక చేసి కమ్యూనిటీ ప్లాంటేషన్ చేపట్టాలని, ప్రతీ గ్రామంలో కనీసం 5 చోట్ల సామాజిక ఇక్కడ గుంతల తవ్వకం చేపట్టాలని, వారం రోజుల్లో పనులను ప్రారంభించాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజనతో లింక్ చేస్తుందని, దీనికి సంబంధించిన యాప్‌లో సర్వే పనులు మరో 70 గ్రామాలలోపెండింగ్‌ఉన్నాయన్నారు.సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు.

# నిర్బంధంలో కాదు స్వేచ్ఛ వాతావరణంలో పండుగలు జరగాలి: తలసాని



**హైదరాబాద్, జులై 14:** ఉజ్జయినీ మహంకాళి బోనాల జాతర సందర్భంగా ఎంతో మంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. సాయంత్రం పలారం బండి ఊరేగింపు ఉంటుందన్నారు. పండుగ అనేది నిర్బంధాల మధ్యన జరిగితే భక్తులు ఇబ్బంది పడతారని అభిప్రాయపడ్డారు. అనేక సంవత్సరాల నుంచి కొందరి కోఆర్డినేషన్‌తో పండుగను నిర్వహించుకున్నామని గుర్తుచేశారు. 2014 లో తెలంగాణ వచ్చినప్పటి నుంచి రాష్ట్ర పండుగగా బోనాల ఏర్పాట్లు చేశామన్నారు. సహకరించినటువంటి స్థానిక ప్రజలకు, ఆర్గనైజేషన్లకు, అధికారులకు అభినందనలు తెలియజేశారు. దేవాలయంలో పనిచేసే వారికి, ఆర్గనైజేషన్ అందరికీ అభినందనలు తెలిపారు. పండుగలు, జాతరలు అనేది నిర్బంధనంలో జరగవద్దని.. స్వేచ్ఛ వాతావరణంలో జరగాలని చెప్పుకొచ్చారు. నాలుగు గంటల పది నిమిషాలకు బ్రహ్మ ముహూర్తం అని ఎవరు చెప్పారని ప్రశ్నించారు. గతంలో ఎన్టీ రామారావు మూడు గంటలకు వచ్చేవారని.. మొదటి పూజ మూడు గంటలకే జరిగేదని నిన్న మాత్రం ఆలస్యంగా జరిగిందన్నారు. అందరి సహకారంతో పండుగను జయప్రదం చేయాలన్నారు. పలారం బండి ఊరేగింపులో చాలా ఆటంకాలు జరుగుతున్నాయని.. అధికార యంత్రాంగం పూర్తిగా సహకరించాలని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు.

# కుత్బుల్లాపూర్‌లో కల్తీ కల్లు కలకలందంపతులకు అస్వస్థత



**కుత్బుల్లాపూర్/జీడిమెట్ల, జూలై 14 :** నగరంలో కల్తీ కల్లు పంజా విసురుతుంది. ఇటీవల కూకట్‌పల్లి, బాలానగర్ పరిధిలో కల్లు కాంపౌండ్ లో కల్తీ కల్లు కాటేసింది. ఇది మరువక ముందే కుత్బుల్లాపూర్‌లో కల్లు కాంపౌండ్‌లో కల్లు సేవించిన ఓ ఇద్దరు దంపతులు అస్వస్థతకు గురి కావడంతో కలకలం రేపింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.నిజామాబాద్ జిల్లా భూపాల్ మండలం మంచి గ్రామానికి చెందిన ధరావత్ లచ్చిరాం (50), సాక్రిభాయ్(45) దంపతులతోపాటు కుమారుడు నిశాంత్‌లు గత ఆరు నెలల కిందట నగరానికి వలస వచ్చి సుభాష్ నగర్ డివిజన్ రామ్ రెడ్డి నగర్‌లో నివాసం ఉంటున్నారు. వీరు ముగ్గురు జీడిమెట్ల పారిశ్రామిక వాడలో పలు కంపెనీలలో రోజువారి కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు.ఈ క్రమంలో శనివారం సాయంత్రం కుమారుడు నిశాంత్ రామ్ రెడ్డి నగర్, షాపూర్ నగర్ ప్రాంతాల్లో ఉన్న కల్లు కాంపౌండ్‌ల నుండి కల్లు ప్యాకెట్లను పార్సిల్ చేసి ఇంటికి తీసుకెళ్లాడు. శనివారం రాత్రి తల్లిదండ్రులు లచ్చిరాం, సాక్రిభాయ్‌లు సేవించగా మిగిలిన కల్లును ఆదివారం సాయంత్రం తిరిగి సేవించారు. దీంతో వారికి కాలు చేతులు లాగడంతోపాటు శరీరంలో కరెంట్ షాక్ తగిలినట్టు కావడంతోపాటు పిచ్చి చూపులు చూస్తూ ఉండడంతో కుమారుడు ఆదివారం రాత్రి 108 చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించాడు.అక్కడ చికిత్స పొందిన అనంతరం తిరిగి సోమవారం ఉదయం తమ సొంత ఊరైన నిజామాబాద్‌కు వెళ్లారు. అయితే వారి ఆరోగ్యం ఇంకా మెరుగుపడకపోవడంతో నిజామాబాద్‌లో ఉన్న ఆస్పత్రిలో చూపించుకుంటామని బాధిత కుటుంబ సభ్యులు తీసుకెళ్లినట్టు సమాచారం. కాగా ఆయా కల్లు కాంపౌండ్‌లలో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ డీఎస్పీ మాధవయ్య, డీటీఎఫ్ ఇన్‌స్పెక్టర్ నర్సిరెడ్డి, ఎస్ఐ ఆర్ రవితోపాటు సిబ్బంది జీడిమెట్ల పోలీసులు తనిఖీలు చేపట్టారు.శాంపిల్స్ సేకరించాం : కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ సీఐ యాదయ్యషాపూర్ నగర్, రామ్ రెడ్డి నగర్ ప్రాంతాల్లో ఉన్న కల్లు కాంపౌండ్లలో పర్యటించి అందులో అమ్ముతున్న కల్లు శాంపిల్స్ సేకరించి ల్యాబ్ తరలించాము. అయితే పరీక్షల అనంతరం వచ్చిన రిపోర్టు ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు.

# హామీలు అమలు చేసే సత్తా లేక, హౌస్ అరెస్టులా



**నల్లగొండ, జూలై 14 :** ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ తుంగలో తొక్కిందని, వాటిని అమలు చేసే సత్తా లేక ప్రశ్నించే వారిని అక్రమ అరెస్టులు, హౌస్ అరెస్టులు చేస్తుందని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేటి సూర్యాపేట జిల్లా తుంగతుర్తి పర్యటన నేపథ్యంలో నిన్న అర్ధరాత్రి నుండి బీఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేస్తూ స్టేషన్లకు తరలిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌ను సైతం హైదరాబాద్‌లోని హబ్సీగూడలో గల ఆయన నివాసంలో పోలీసులు హౌజ్ అరెస్ట్ చేశారు. దీనిపై ఆయన స్పందిస్తూ.. ఇది ప్రజా పాలనా లేక అరెస్టుల పాలనా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల గోస పట్టడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నుంచి గోదావరి జలాలు విడుదల చేయకపోవడం, రైతు భరోసా అందక, రుణమాఫీ కాక, ఎరువులను సకాలంలో సరఫరా చేయకుండా రైతులన్నలను అరిగోస పెడుతున్న రేవంత్ రెడ్డి ఏ ముఖం పెట్టుకుని తుంగతుర్తికి వస్తున్నాడన్నారు. ప్రజలకిచ్చిన హామీల అమలు గురించి ప్రజల పక్షాన పోరాటం చేస్తే అక్రమ కేసులు పెడుతున్నరని దుయ్యబట్టారు. తాటాకు చప్పుళ్లకు బీఆర్ ఎస్ నాయకులు అదిరేది లేదు, బెదిరేది లేద న్నారు. తమకు పోరాటాలు, ఉద్యమాలు, కేసులు, జైళ్లు, అరెస్టులు కొత్త కావన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకుని పబ్బం గడుపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల బలం ఉపయోగించి, ప్రతిపక్షాలను, ప్రజల గొంతుకను అణిచివే యాలని చూడటం అప్రజాస్వామిక మన్నారు. కాంగ్రెస్ నాయకులు తుంగతుర్తిలోని ప్రతి గ్రామంలో రాజకీయ గొడవలు సృష్టించి కక్షలు, కార్పణ్యాలు రెచ్చగొడుతున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో శాంతియుతంగా ఉన్న నియోజకవర్గంలో అలజడులు రేపుతున్నారన్నారు. పొలాలు ఎండిపోతున్నాయి గోదావరి నీళ్లు ఇవ్వండి అంటే, కాంగ్రెస్‌లో చలనమే లేదని పేర్కొన్నారు.

# ఘనపూర్ ప్రాజెక్టు ఆయకట్టుకు సాగు నీటిని విడుదల చేయాలి



**మెదక్ జిల్లా :** 4 రోజుల్లో సింగూరు నుండి ఘనపూర్ ప్రాజెక్టు ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేయాలని లేదంటే మెదక్, నర్సాపూర్ నియోజక వర్గాల రైతులతో పెద్ద ఎత్తున మెదక్ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తామని మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షు రాలు పద్మా దేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మా రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి హెచ్చరించారు. సోమ వారం మెదక్ కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణిలో కలెక్టర్ రాహు ల్ రాజ్‌కు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం వారు కలెక్టరేట్ ఆవరణలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత రైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు కంట కన్నీళ్లు పెట్టిస్తుం దన్నారు. స్థానిక ఎమ్మెల్యే మాటి మాటికి సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్లా అంటారు తప్ప ఇక్కడి రైతుల పరిస్థితి పట్టించుకున్న పాపాన పోవడం లేదని విమర్శించారు. సింగూరులో నీళ్లు ఉన్నపటికీ ఘనపూర్ ప్రాజెక్టుకు 0.4 టీఎంసీలు వాటాగా రావాల్సినవి విడుదల చేయడం లేదని విమర్శించారు.గతంలో కేసీఆర్ ప్రభుత్వం హయాంలో సమయానికి నీళ్లు వదిలించామని చెప్పారు. గత పది సంవత్సరాల్లో రైతులు ఎన్నడూ రోడ్డెక్కిన పరిస్థితి లేదన్నారు. సింగూరు, కాళేశ్వరం జలాలు, కొండపోచమ్మ సాగర్ నుండి హల్దీ ప్రాజెక్టుకు సాగు నీటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ప్రొటోకాల్ పాటించండి నర్సాపూర్ నియోజక వర్గంలో దుబ్బాక నియోజక వర్గంలోని నార్సింగ్, చేగుంట, గజ్వేల్ నియోజకవర్గంలోని తూప్రాన్ మండలాలలో అధికార పార్టీ నాయకులు ఎమ్మెల్యేలను కాదని ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు ఎమ్మెల్యేలు కానీ అధికార పార్టీ ఇంచార్జీలు, నాయకులు చేస్తున్నారని, అధికారులు ప్రొటోకాల్ పాటించండం లేదని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యేకు ఎస్కార్ట్ ఇవ్వకుండా అధికార పార్టీ నేతలకు పోలీసులు ఎస్కార్ట్ ఇస్తున్నారని మండి పడ్డారు.ప్రొటోకాల్ విషయంలో సంబంధిత అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి ఇలాంటి సంఘటనలు పునరావృతం జరగకుండా చూడాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున గౌడ్, బట్టి. జగపతి, జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు యం లావణ్య రెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, కోకన్వీనర్ కృష్ణ గౌడ్, లింగారెడ్డి జుబేర్, న్యాయవాది జీవన్ రావు, మాజీ కౌన్సిలర్లు జయరాజ్ ఆర్కే శ్రీనివాస్, మాయ మల్లేశం, ఏడుపాయల మాజీ ఛైర్మన్ బాలగౌడ్, మెదక్ నర్సాపూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల మాజీ జడ్పిటిసిలు ఎంపీపీలు సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెండు నెలలుగా రాని మిషన్ భగీరథ నీళ్లు

## – ఆ గ్రామస్తులకు బోరుబావులే దిక్కు



**రాయపోల్, జూలై 14 :** రెండు నెలలుగా మిషన్ భగీరథ నీళ్లు రాక గ్రామస్తులు పడరాన్ని పాట్లు పడుతున్నారు. గ్రామంలో పంచాయతీ బోరు మోటర్ కాలిపోవడం, మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో మంచినీటి కోసం మహిళలు. గ్రామస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం లింగారెడ్డిపల్లి గ్రామంలో గత రెండు నెలల నుంచి మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదు. దీంతో గ్రామస్తులు మంచినీళ్లు రావడం లేదని సంబంధిత అధికారులకు మొరపెట్టుకున్నా ఇంతవరకు సమస్య పరిష్కారం కాలేదని గ్రామస్తులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని పలుమార్లు పంచాయతీ కార్యదర్శి అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని గ్రామస్తులు సోమవారం పంచాయతీ కార్యాలయం ముందు నిరసనకు దిగారు. మంచి నీళ్లు రాక బోరు బావుల వద్ద నుంచి ఆటోలో నీళ్లు తెచ్చుకునే దుస్థితి నెలకొందని గ్రామస్తులు పేర్కొన్నారు. గత పది సంవత్సరాల నుంచి తమకు మంచినీళ్ల బాధ లేకుండేదని ప్రస్తుతం మిషన్ భగీరథ మంచి నీళ్లు రెండు నెలలుగా రాకపోవడంతో తమ సమస్యను ఎవరు పరిష్కరించడం లేదని గ్రామస్తులు మండిపడుతున్నారు.ఎస్సీ కాలనీలో బోర్ ఉండగా అది కాలిపోయి రోజు తరబడి ఉన్నప్పటికీ పట్టించుకునేవారు కరువైపోయారని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మిషన్ భగీరథ నీళ్లు వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని లింగారెడ్డి పల్లి గ్రామస్తులు కోరుతున్నారు. పడకేసిన పారిశుధ్యం..లింగారెడ్డి పల్లి గ్రామంలో పారిశుధ్యం పడకేసింది. వీధులన్నీ అపరిశుభ్రంగా ఉండడంతో పాటు దోమ లు విపరీతంగా పెరిగిపోయాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు. పంచాయతీ చెత్త ట్రాక్టర్ తీరగడం లేదని దీంతో గ్రామంలో ఎక్కడ వేసిన చెత్తాచెదారం అక్కడే ఉండిపోతుందని పేర్కొంటు న్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శిని నిలదీస్తే ట్రాక్టర్ డీజిల్ పైసలు కూడా రావడంలేదని. ఇప్పటికే తమ చేతి నుండి లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి గ్రామంలో పర్యటించాలని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# చేదుగా ఉండే ఈ ఆహారాలను దూరం పెట్టకండి.. వీటితో ఎన్నో లాభాలు ఉంటాయి..!



ప్రస్తుత తరుణంలో చాలా మంది కేవలం తీపి రుచికే అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారు. తీపి పదార్థాలు అంటే సహజంగానే చాలా మందికి ఎంతో ఇష్టం ఉంటుంది. అందుకనే ఇతర రుచులు ఉండే ఆహారాలను తక్కువ తింటుంటారు. అయితే వాస్తవానికి తీపి పదార్థాలను అతిగా తినడం మంచిది కాదు. ఆయుర్వేదం కూడా రోజూ మనం అన్ని రకాల రుచులు కలిగిన ఆహారాలను తినాలని చెబుతుంటుంది. కనుక అన్ని రుచులను మనం ప్రతి రోజూ తీసుకోవాల్సి ఉంటుంది.అయితే కొందరు చేదు రుచిని పక్కన పెడుతుంటారు. చేదుగా ఉండే ఆహారాలను కనీసం ముట్టుకోరు. కానీ వీటిని తింటే అనేక ప్రయోజనాలు కలుగు తాయని ఆయుర్వేదం చెబుతోంది. చేదుగా ఉండే ఆహారాలను కూడా తరచూ తినాల్సి ఉంటుంది. ఈ పదార్థాలు మనకు కలిగే పలు వ్యాధులను నయం చేస్తాయి. ప్రస్తుత తరుణ ంలో చాలా మంది కేవలం తీపి రుచికే అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారు. తీపి పదార్థాలు అం టే సహజంగానే చాలా మందికి ఎంతో ఇష్టం ఉంటుంది. అందుకనే ఇతర రుచులు ఉండే ఆహారాలను తక్కువ తింటుంటారు.

**ఉసిరికాయలు..**

ఉసిరికాయలు అంటే చాలా మందికి ఇష్టమే. చాలా మంది నేరుగా వీటిని తింటుంటారు. కొందరు వీటితో పులిహోర, పచ్చడి, పప్పు వంటివి చేస్తుంటారు. అయితే ఉసిరికాయల్లో సహజంగానే పులుపు అధికంగా ఉంటుంది. కానీ వాస్తవానికి ఇవి కాస్త చేదు రుచిని కూడా కలిగి ఉంటాయి. కనుక ఉసిరికాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. దీని జ్యూస్‌ను కూడా తాగవచ్చు. ఉసిరికాయల్లో విటమిన్ సితోపాటు యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. శరీరంలోని వాపులు, నొప్పులను తగ్గిస్తాయి. ఉసిరికాయలు యాంటీ ఏజింగ్ గుణాలను కలిగి ఉంటాయి. కనుక వీటిని తీసుకుంటే చర్మ కాంతి పెరుగుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. కలబంద రసం కూడా కాస్త చేదు రుచిని కలిగి ఉంటుంది. కనుక దీన్ని కూడా ఆహారంలో భాగం చేసుకోవాల్సి ఉంటుంది.

**కలబంద, పసుపు..**

కలబందలో విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. కలబంద రసాన్ని తాగుతుంటే జీర్ణ సమస్యలు తగ్గుతాయి. చర్మం కాంతివంతంగా మారి మృదువుగా ఉంటుంది. రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. ఇక పసుపును మనం నిత్యం వంటల్లో వేస్తుంటాం. ఇది కూడా చేదు రుచినే కలిగి ఉంటుంది. పసుపుతో టీ తయారు చేసి తాగవచ్చు. లేదా పాలలో పసుపు కలిపి తాగవచ్చు. పసుపులో యాంటీ ఇన్ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. పసుపులో ఉండే కర్ క్యుమిన్ అనే సమ్మేళనం రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. దీంతో వ్యాధులు, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది.

**వేపాకులు..**

వేపాకులు చేదుగా ఉంటాయనే విషయం తెలిసిందే. కానీ వీటిని కూడా తరచూ తినాలి. ముఖ్యంగా రోజూ ఉదయాన్నే పరగడుపునే వేపాకులను తింటే అనేక ప్రయోజనాలు కలుగుతాయి. చర్మం ఆరోగ్యంగా ఉండడంతో పాటు షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. కాకరకాయ కూడా చేదుగా ఉంటుందనే విషయం తెలిసిందే. దీన్ని తీసుకుంటున్నా కూడా షుగర్, కొలెస్ట్రాల్, అధిక బరువును తగ్గించుకోవచ్చు. దీంతో బీపీ కూడా అదుపులోకి వస్తుంది. ఇక చేదుగా ఉండే మరొక పదార్థం మెంతులు. వీటిని రాత్రి పూట నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం తింటే అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటారు. అనేక రోగాలు రాకుండా అడ్డుకోవచ్చు.ఇలా పలు రకాల చేదు ఆహారాలను తరచూ తింటుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉంటారు.

# అనేక వ్యాధులను తగ్గించే కరక్కాయ.. దీంతో ఎలాంటి లాభాలు కలుగుతాయంటే..?



ఆయుర్వేదంలో త్రిఫలాలకు ఎంతో ప్రాధాన్యత ఉంటుందన్న సంగతి తెలిసిందే. త్రిఫలాలు అంటే.. కరక్కాయ, తానికాయ, ఉసిరికాయ లను త్రిఫలాలుగా పిలుస్తారు. ఈ మూడింటినీ సమ పాళ్లల్లో కలిపి తయారు చేసిన త్రిఫల చూర్ణాన్ని ఔషధంగా ఉపయోగిస్తుంటారు. ఆయుర్వేదంలో త్రిఫలాల కు ఎంతో ప్రాధాన్యత ఉంటుందన్న సంగతి తెలిసిందే. త్రిఫలాలు అంటే.. కరక్కాయ, తానికాయ, ఉసిరికాయలను త్రిఫలాలుగా పిలుస్తారు. ఈ మూడింటినీ సమ పాళ్లల్లో కలిపి తయారు చేసిన త్రిఫల చూర్ణాన్ని ఔషధంగా ఉపయోగిస్తుంటారు. అయితే త్రిఫలాల్లో ఒకటైన కరక్కాయను నేరుగా తీసుకోవచ్చు. దీన్ని త్రిఫల చూర్ణంలో భాగం చేయాల్సిన పనిలేదు. కరక్కాయను పొడి చేసి నేరుగా తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. పలు రకాల వ్యాధులను తగ్గించేందుకు కరక్కాయ ఎంతగానో పనిచేస్తుంది. కరక్కాయను ఏ విధంగా ఉపయోగిస్తే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.

**జీర్ణ వ్యవస్థకు..**

కరక్కాయను తినడం వల్ల మన జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. కరక్కాయ జీర్ణక్రియను పెంపొందిస్తుంది. మలబద్దకాన్ని తగ్గిస్తుంది. విరేచనం సాఫీగా అయ్యేలా చేస్తుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. కరక్కాయ సహజసిద్ధమైన డిటాక్సిఫైర్‌లా పనిచేస్తుంది. శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్లను బయటకు పంపుతుంది. దీని వల్ల అనేక రోగాల బారి నుంచి బయట పడవచ్చు. ఆరోగ్యంగా ఉంటారు. కరక్కాయను తరచూ తీసుకుంటే శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. రోగ నిరోధక వ్యవస్థ బలంగా మారుతుంది. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులు, క్రిములకు వ్యతిరేకంగా పోరాడుతుంది.

**వాపులు, నొప్పులు..**

కరక్కాయలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల దీన్ని తీసుకుంటే శరీరంలోని వాపులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ లేదా గౌట్ ఉన్నవారికి కరక్కాయ ఎంతగానో మేలు చేస్తుంది. ఆయా వ్యాధుల నుంచి బయట పడవచ్చు. కరక్కాయ మన శ్వాసకోశ వ్యవస్థకు కూడా ఎంతో మేలు చేస్తుంది. ఇది దగ్గు, ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి సమస్యలను తగ్గిస్తుంది. వాపుల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. దీంతో ముక్కు దిబ్బడ కూడా తొలగిపోతుంది. కరక్కాయ మన హృదయ సంబంధ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. దీంతో శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. గుండె కండరాలు బలంగా మారుతాయి. దీని వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు తగ్గుతాయి.

**లివర్ ఆరోగ్యానికి..**

కరక్కాయ లివర్ ఆరోగ్యాన్ని కూడా మెరుగు పరుస్తుంది. లివర్ శుభ్రంగా మారేలా చేస్తుంది. దీన్ని తింటుంటే లివర్‌లోని వ్యర్థాల, టాక్సిన్లు బయటకుపోతాయి. ఫ్రీ ర్యాడికల్స్, టాక్సిన్ల వల్ల లివర్‌కు కలిగే నష్టం నివారించబడుతుంది. అలాగే చర్మాన్ని సంరక్షించే గుణాలు కూడా కరక్కాయలో ఉంటాయి. మొటిమలు, గజ్జి, తామర, సోరియాసిస్ వంటి చర్మ సమస్యలను కరక్కాయ తగ్గిస్తుంది. కరక్కాయలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. దీని వల్ల వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. చర్మంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. ముఖం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తుంది. ఇలా కరక్కాయతో మనం అనేక ప్రయోజనాలను పొందవచ్చు. దీన్ని పొడిగా చేసి కూడా ఉపయోగించవచ్చు. లేదా చిన్న ముక్కను నోట్లో వేసుకుని చప్పరిస్తూ రసం మింగవచ్చు. ఇలా కరక్కాయను తీసుకుంటే పైన తెలిపిన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# ఈ కొత్త ఏడాదిలో ఈ తప్పులు మాత్రం అస్సలు చేయకండి!

కొత్త ఏడాది వస్తోందంటే చాలు.. మనలో చాలామంది ఏవేవో తీర్మానాలు చేసేస్తూంటాం. జనవరి మొదలు ఇది చేసేద్దాం.. అది చేసేద్దాం అని ఎన్నో కలలు, దృఢ నిర్ణయాలు తీసుకుంటాం. అయితే వాటిల్లో 80 శాతానికిపైగా నిర్ణయాలు మొదటి నెల ముగిసేలోగానే అటకెక్కేస్తాయి. కొత్త ఏడాది వస్తోందంటే చాలు.. మనలో చాలామంది ఏవేవో తీర్మానాలు చేసేస్తూంటాం. జనవరి మొదలు ఇది చేసేద్దాం.. అది చేసేద్దాం అని ఎన్నో కలలు, దృఢ నిర్ణయాలు తీసుకుంటాం. అయితే వాటిల్లో 80 శాతానికిపైగా నిర్ణయాలు మొదటి నెల ముగిసేలోగానే అటకెక్కేస్తాయి. అలాంటి వాటిల్లో డబ్బులు ఆదా చేయాలనేది కూడా ప్రధానంగా ఉంటుంది. కానీ ఖర్చు చేసే విషయంలో మాత్రం వెనక్కి తగ్గం. అలా అదనపు ఆదాయం, ఖర్చుల నియంత్రణలో క్రమశిక్షణ పాటించక పోతే ఇబ్బందులు తప్పవు. అందుకే ఈ నూతన సంవత్సరంలో ఈ పొరపాట్లు అస్సలు చేయకండి.

**ప్లానింగ్‌పై అశ్రద్ధా..**

ప్రతీ ఒక్కరికీ ప్లాన్ తప్పక అవసరం. ఈ ఏడాది ప్రపంచమంతటా ఉద్యోగ కోతలు, మాంద్యం, ద్రవ్యోల్బణమే. ఏ రంగం లో పనిచేస్తున్నా.. వీటి ప్రభావం నుంచి బయట పడే అవకాశం మాత్రం లేదు. అందుకే వచ్చే ఏడాది ఆరంభంలో మనం చేసే కొద్దిపాటి ప్లానింగ్ మనల్ని, మన కుటుంబ సభ్యుల్ని కాస్త నిబ్బరం గా ఉంచుతుంది. చక్కని ఆర్థిక ప్రణాళికతో రాబోయే సమస్యల్ని సులభంగా అధిగమించవచ్చు.

**బీమా కవరేజీ**

ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని దుస్థితిలో ఇప్పుడు మానవ జాతి పడిందంటే ఎంతమాత్రం అతిశయోక్తి కాదు. ఆరోగ్యంగానే ఉన్నాం.. ఏమవుతుందిలే అన్న దీమా అస్సలు పనికిరాదు. కరోనా దెబ్బకు ఎంతోమంది మంచంపట్టారు. అందుకే ఆరోగ్య బీమాలు తప్పనిసరి. ముఖ్యంగా ఫ్యామిలీ ఫ్లోటర్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీని కనీసం పది లక్షలకైనా తీసుకోవాలి. జీవిత బీమా విషయంలో కూడా అజాగ్రత్త వద్దు. మనీబ్యాక్ గురించి వెంపర్లాడకుండా ప్యూర్ టర్మ్ ఇన్సూరెన్స్ తీసుకోండి. మీ ఏడాది జీతానికి పదిరెట్ల కవరేజీ ఉండేలా చూసుకోండి. అంటే మీకు ఏడాదికి రూ.6 లక్షల జీతం ఉంటే.. రూ.60 లక్షలకు పాలసీ తీసుకోండి.

**అత్యవసర నిధి**

గడిచిన 2-3 ఏండ్లుగా ప్రతీ ఒక్కరి ఆదాయంలోనూ ఒడిదుడుకులు సాధారణమైపోయాయి వ్యయ నియంత్రణలో భాగంగా సంస్థలు ఉద్యోగులను తొలగిస్తుండగా, మార్కెట్‌లో నెలకొన్న అనిశ్చితితో వ్యాపారాలు మందగించిన పరిస్థితి. అందుకే 6 నెలలకు సరిపడా అత్యవసర నిధిని ఏర్పాటు చేసుకోవడం ఉత్తమం. నెలనెలా ఇంత మొత్తం ఖచ్చితంగా ఉండి తీరాల్సిందే అని అనుకునేంత నగదునైనా సరే పక్కన ఉంచుకోండి. దీనివల్ల ఆకస్మిక ఆర్థిక సమస్యల నుంచి గట్టెక్కుతాం.

**ఆర్థిక క్రమశిక్షణ**

ఆర్థిక క్రమశిక్షణ అందరికీ తప్పనిసరి. అదుపు తప్పిన ఖర్చులు పతనానికే దారితీస్తాయి. మితిమీరిన రుణాలు మిమ్మల్ని అప్పుల ఊబి లోకి దింపడమేగాక, మీ రుణ చరిత్రనూ మసకబారుస్తాయి. ముఖ్యంగా క్రెడిట్ స్కోర్ రిస్కులో పడుతుంది. అయితే అప్పుల బాధ, క్రెడిట్ కార్డ్ డిఫాల్ట్స్, ఈఎంఐ బౌన్సులు లేకపోతే క్రెడిట్ స్కోర్ సురక్షితమే. కానీ ఈ స్కోర్ పడిపోతూ వస్తోందంటే.. మీలో ఆర్థిక క్రమశిక్షణ కట్టు తప్పుతోందని అర్థం. అందుకే కనీసం మన క్రెడిట్ స్కోర్ 800కంటే పైనే ఉండేలా చూసుకోవాలి. ఎంత ఎక్కువగా ఈ స్కోర్ ఉంటే.. అంత ఈజీగా, తక్కువ వడ్డీరేట్లకే మనకు రుణాలు లభిస్తాయని అర్థం.

**ఇంటి కొనుగోలు**

నూతన సంవత్సరంలో సొంతింటి కల సాకారాన్ని కూడా లక్ష్యంగా పెట్టుకోవచ్చు. అదనపు ఆదాయాలపై దృష్టిపెట్టి ఈ లక్ష్యాన్ని సాధించే దిశగా ముందుకెళ్లండి. అయితే స్థోమతకు మించి ఇండ్ల కొనుగోళ్లకు దిగడం ప్రమాదకరం. మీ బడ్జెట్‌లో కొనుక్కోవడం ఉత్తమం. ఇక గత ఆరు నెలల్లో ఆర్బీఐ 2.25 శాతం వడ్డీరేట్లను పెంచింది. దీంతో ఇప్పటికే ఇండ్ల రుణాలు తీసుకున్నవారిపై పెను భారమే పడింది. అయితే మీ హౌజింగ్ లోన్ టెన్యూర్ ఎంత పెరిగిందో ఒక్కసారి చెక్ చేసుకోండి. పెరిగిన భారం తగ్గించుకోవడానికి సాధ్యమైనంత వరకు ప్రీ-పేమెంట్స్ చేయండి.

**పెట్టుబడులుజి**

మనం ఖర్చు చేయగా మిగిలిన ఎంతోకొంత మొత్తాలను పెట్టుబడులుగా పెడ్తూంటాం. అయితే రియల్ రేట్ ఆఫ్ రిటర్న్ ఎంత ఉందో ఎప్పుడైనా గమనించారా? ఫిక్స్‌డ్ డిపాజిట్ల ద్వారా ఏడాదికి 8 శాతం వడ్డీ లభిస్తోందని అనుకుందాం. ఇందులో నుంచి ద్రవ్యోల్బణం కింద 6 శాతం తీసేయాల్సి ఉంటుంది. పైన చెప్పిన పరిస్థితుల్లో రియల్ రేట్ ఆఫ్ రిటర్న్ కేవలం 2 శాతం మాత్రమే. అందుకే ఇన్‌ఫ్లేషన్‌ను బీట్‌చేసేలా రిటర్నులు ఉండాలి. ఇందుకోసం మన వయస్సు ఆధారంగా ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడులను పెట్టడం లాభదాయకం.

# ధ్రువ ప్రాంతాల్లోనే ఓజోన్ పొర ఎందుకు క్షీణిస్తోంది.. కారణమిదే!

ఈ విశ్వం అనంతమైనదని మనకు తెలుసు. కోటానుకోట్ల గ్రహాలు అందులో తేలుతూ ఉంటాయనీ తెలుసు. కానీ ఇప్పటివరకూ వాటిలో.. ఎక్కడా బుద్ధిజీవులు ఉన్నట్టు శాస్త్రవేత్తలు నిరూపి ంచలేకపోయారు. ఇంత ప్రత్యేకత పుడమికే ఎందుకు ఉంది? ఈ విశ్వం అనంతమైనదని మనకు తెలుసు. కోటానుకోట్ల గ్రహాలు అందులో తేలుతూ ఉంటాయనీ తెలుసు. కానీ ఇప్పటివరకూ వాటిలో ఎక్కడా బుద్ధిజీవులు ఉన్నట్టు శాస్త్రవేత్తలు నిరూపించలేకపోయారు. ఇంత ప్రత్యేకత పుడమికే ఎందుకు ఉంది? అన్న ప్రశ్నకు 'రేర్ ఎర్త్ హైపోథిసిస్' అనే సిద్ధాంతం జవాబు చెబుతుంది. జీవం ఏర్పడటానికీ, తెలివితేటలు సంతరించుకోవడానికీ, మనుగడ కొనసాగించడానికీ చాలా సంక్లిష్టమైన వాతావరణం కావాలి. ఏదో ఒక్క పరిస్థితి అనుకూలించినంత మాత్రాన ఇది జరగదు. సూర్యుడి నుంచి భూమి ఉండే దూరం, ఆ భూమి వాలుగా తిరగడం, గురుత్వాకర్షణ శక్తి, ఇక్కడి నేల తీరు, నీటి లభ్యత, వాయువుల శాతం అన్నీ కలిసి అరుదైన జీవులు బతికేందుకు కావాల్సిన వాతావరణాన్ని కల్పిస్తున్నాయి. ఈ పరిస్థితులలో ఓ ముఖ్యమైన వ్యవస్థ- ఓజోన్ పొర. ఈ రక్ష ఛత్రం లేకపోతే సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాలు మనను తాకుతాయి. నిలువునా దహించేస్తాయి. భూమి నిలువెల్లా మండిపోతుంది. సున్నితమైన మనుషుల చర్మాల మీద ఆ ప్రభావం మరింత ప్రతికూలం. ఒక్కమాటలో చెప్పాలంటే వెల్డింగ్ మంట కింద నేరుగా నిలబడినట్టే! తల్లి గర్భంలోని మాయపొరలా మనల్ని సంరక్షిస్తున్న ఆ ఓజోన్ పొరకు మన చేజేతులారా చిల్లులు పెట్టేస్తున్నాం. ఇది కచ్చితంగా మానవాళి స్వయంకృతాపరాధమే! ఓజోన్ అనే మాట మనకు కొత్త కాదు. ఓ నలభై ఏళ్ల నుంచి రకరకాల కథనాలు వింటూనే ఉన్నాం. ఓజోన్ పొర చిల్లుపడిందనీ, దానికి మానవ తప్పిదాలే కారణాలనీ చదువుతున్నాం. కొన్ని పరిశ్రమలు, కొద్ది దేశాలు కారణంగానే ఇలా జరిగిందన్న బలమైన అభిప్రాయం ఏర్పడింది. కానీ, ఇంట్లో మన మానాన మనం టీవీ చూస్తూ, పని సాగిస్తూ, వంట చేస్తూ, పడుకుంటూ బుద్ధిగా, భద్రంగా ఉండే మన చర్యలు నేరుగా ఆ ఓజోన్ పొరకు చిల్లు పెడుతున్నాయంటే నమ్మలేం, ఒప్పుకోం! కానీ ఇది నిజం. సమష్టిగానూ, ప్రత్యక్షంగానూ మనం చేసే చాలా పనులు ఓజోన్ పొరకు విఘాతం కలిగిస్తున్నాయి. ఈ విషయం గురించి మరింత ప్రచారం చేసేందుకే ఏటా సెప్టెంబరు 16న 'ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని' నిర్వహిస్తున్నారు.

**సంతృప్తికరమైన గతం!**

1970లలో కొంతమంది శాస్త్రవేత్తల పరిశోధనతో ఈ ప్రయాణం మొదలైంది. అప్పటికే నిత్యజీవితంలో భాగమైపోయిన 'సీఎఫ్‌సీ' అనే వాయువులు నేరుగా వాతావరణంలోకి కలిసిపోయి, ఓజోన్ పొర వరకూ వెళ్తున్నాయనీ అక్కడి ఓజోన్ అణువులను విచ్ఛిన్నం చేస్తున్నాయని వారు కనుగొన్నారు. ఈ విషయాన్ని పరిశోధించిన కొందరికి నోబెల్ బహుమతి దక్కింది. ఈ విషయాన్ని అటు ప్రభుత్వాలు ఇటు పర్యావరణవేత్తలు తీవ్రంగా పరిగణించడంతో ఓజోన్ పొరకు విఘాతం కలిగించే రసాయనాలను నియంత్రించాలనే ఆచరణ మొదలైంది. 1987లో కెనడాలోని మాంట్రియల్ నగరంలో జరిగిన 'ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం' సమావేశంలో కార్యాచరణకు ప్రణాళిక సిద్ధం చేశారు. అయితే, చాలామందికి ఐక్యరాజ్యసమితి పరిధుల మీదా, ప్రభావం మీదా తీవ్రమైన అపనమ్మకాలు ఉంటాయి. ఈ మాంట్రియల్ ప్రొటోకాల్‌ను అందుకు జవాబుగా భావిస్తుంటారు. కానీ, ఈ విషయంలో అందుకు భిన్నంగా జరగడం విశేషం. ఐరాస సభ్యదేశాలన్నీ ఒక్కతాటి మీదకు రావడమే కాకుండా నాటి ఒప్పందాన్ని చాలా నిబద్ధతతో అమలు చేశాయి. 1980లలో కనిపించిన ఓజోన్ పొర చిల్లు చాలావరకు పూడుకుపోవడమే ఇందుకు నిదర్శనం. 1987 సెప్టెంబర్ 16 నాడు ఈ మాంట్రియల్ ఒప్పందానికి నాంది పలికారు. ఆ సందర్భాన్ని పురస్కరించుకుని ఏటా అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని జరుపుతున్నారు.

**వెంటాడే శత్రువు సీఎఫ్‌సీ**

రిఫ్రిజిరేటర్లను కనిపెట్టిన కొత్తలో వాటిలో పదార్థాలను చల్లబరిచేందుకు అమోనియా, మీథేన్, సల్ఫర్ డయాక్సైడ్ లాంటి వాయువులను ఉపయోగించేవారు. వీటివల్ల అగ్ని ప్రమాదాలు జరగడం, ఫ్రిజ్‌లో పెట్టిన పదార్థాలు వాసన రావడం లాంటి సమస్యలు ఉండేవి. ఇందుకు విరుగుడుగా క్లోరిన్, ఫ్లోరిన్, కార్బన్ అణువులను కలిపిన సీఎఫ్‌సీలను రూపొందించారు. వీటి తయారీ తేలిక, ప్రమాదాలు తక్కువ. కాబట్టి 1930ల నుంచి విచ్చలవిడిగా వీటి వాడకం మొదలైంది. ఈ సీఎఫ్‌సీకి హైడ్రోజన్ కలిపితే వచ్చే హెచ్‌సీఎఫ్‌సీలు కూడా వినియోగంలోకి వచ్చాయి. ఓ రకంగా వీటి ఆవిష్కరణ సంచలనమే. ఎయిర్ కండిషనర్ లాంటి పరికరాల పనితీరును అవి మార్చేశాయి. సీఎఫ్‌సీ అంటే కేవలం ఒకే పదార్థం కాదు ఇందులో చాలా రకాలుంటాయి.వీటి అణువుల కలయికలో మార్పులు, చేర్పులు చేస్తూ క్లోరోడైఫ్లోరోమీథేన్, క్లోరోఫ్లోరోమీథేన్, బ్రోమో క్లోరోడైఫ్లోరోమీథేన్ ఇలా రకరకాల రసాయనాలను సృష్టించారు. వీటి వాడకం కేవలం ఫ్రిజ్‌లు, ఏసీలకు మాత్రమే పరిమితం కాలేదు. మంటలను ఆర్పేందుకు, ప్యాకింగ్ చేసేందుకు,



యంత్రాలను శుభ్రం చేసేందుకు ఇలా చాలా సందర్భాలలో వినియోగించడం మొదలుపెట్టారు. ఫోమ్ తరహా నిర్మాణం ఏర్పడేందుకు (బ్లోయింగ్ ఏజెంట్), బాటిల్ లోపల ఉన్న ద్రవం వాయువు రూపంలో బయటికి వచ్చేందుకు (ఏరోసోల్) సీఎఫ్‌సీలను విచ్చలవిడిగా వాడేశారు. దీనర్థం మన పరుపుల్లో వాడే ఫోమ్, డియోడరెంట్లకి వాడే స్ప్రే, కుర్చీలకు వాడే ప్లాస్టిక్ అన్నిటిలోనూ సీఎఫ్‌సీ ఉండేదన్నమాట. ఇంత అమాయకంగా కనిపిస్తూ, విశ్వవ్యాప్తం అయిపోయిన సీఎఫ్‌సీలు ఓజోన్‌కు చిల్లుపెడతాయనే ఆవిష్కరణ ప్రపంచానికి ఓ షాక్!

**అనూహ్యమైన నష్టం!**


1980ల నాటికి సీఎఫ్‌సీలతో తయారయ్యే పదార్థాలు కొన్ని లక్షల టన్నులకు చేరుకున్నాయి. ఇవి ఓజోన్ పొరను విచ్ఛిన్నం చేస్తాయనే వాదన ఆశ్చర్యంగా ఉండవచ్చు కానీ జరిగింది అదే. సీఎఫ్‌సీ అణువులు భూమి ఉపరితలాన్ని చేరుకోగానే, సూర్యరశ్మి వల్ల అందులోని క్లోరిన్ అణువు విడిపోతుంది. ఇక ఓజోన్ అనేది మూడు ఆక్సిజన్ అణువుల కలయిక . సీఎఫ్‌సీ నుంచి విడిపో యిన క్లోరిన్ అణువు, లోని ఒక ఆక్సిజన్ కణంతో కలుస్తుంది. దాంతో O3 కాస్తా 02 గా మారిపోయి వాతావరణంలో కలిసిపోతుంది. ఇది ఒకసారి జరిగితే పెద్ద సమస్య కాకపోవచ్చు. మళ్లీ మళ్లీ క్లోరిన్ అణువు విడిపోవడం, అక్కడ ఉన్న ఓజోన్ అణువులను విచ్ఛిన్నం చేయడం ఇలా దాదాపు లక్షసార్లు జరుగుతుందట. అంటే! ఒకే ఒక్క సీఎఫ్‌సీ అణువు వల్ల లక్ష ఓజోన్ అణువులు నాశనం అయిపోతాయి. సీఎఫ్‌సీల కోసం వాడే మరో రసాయనమైన బ్రోమిన్ మరింత ప్రమాదకరమని చెబుతారు. ఇక్కడ మనం గమనించాల్సిన మరో విషయం ఏమిటంటే ఓజోన్ పొర అని పేరు ఉన్నంత మాత్రాన అది వ్యాపించి ఉన్నంతమేరా దట్టంగా ఓజోన్ అణువులు ఉంటాయని కాదు. అవి ఆ పొరలో తేలుతూ ఉంటాయంతే! ఓ 15 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఆ పొరలోని ఓజోన్ అణువులను కనుక దగ్గరికి నొక్కితే కేవలం మూడు మిల్లీమీటర్ల మందాన మాత్రమే ఆ పొర ఉంటుంది. దీన్నిబట్టి అవి ఎంత అపురూపమో అర్థమవుతుంది.

**నిరంతరం యుద్ధం!**

1970ల నాటికి కానీ సీఎఫ్‌సీల వల్ల జరిగే హాని గురించి లోకానికి తెలియలేదు. అప్పటికే ఆ సాంకేతికతతో వాడే కొన్ని లక్షల ఫ్రిజ్‌లు, ఏసీలు లోకాన్ని ముంచెత్తాయి. పైగా సీఎఫ్‌సీలతో రూపొందించిన పాత వస్తువులను రీసైకిల్ చేసినప్పుడు కూడా కొంత నష్టం జరుగుతుంది. అందుకే ఈ రసాయనాలను పూర్తిగా నిషేధించిన తర్వాత కూడా వాటి ప్రభావం మరో 50 ఏళ్ల వరకూ ఉంటుందని అంచనా. పైగా ఈ సీఎఫ్‌సీ సాంకేతికత మీద ఆధారపడే డ్యూపాంట్ లాంటి కొన్ని సంస్థలు మొదట్లో తమ ఉత్పత్తులు హానికరమనే విషయాన్ని ఒప్పుకోలేదు. కానీ, ఓజోన్ పొర ఎన్నడూ లేనంత దారుణంగా పలచబడిందనే శాస్త్రవేత్తల హెచ్చరికతో ఐరాసలోని సభ్యదేశాలు మాంట్రియల్ ఒప్పందానికి సిద్ధపడక తప్పలేదు. ఆ తర్వాత క్యోటో ప్రొటోకాల్, కిగాలి అమెండ్‌మెంట్ లాంటి మరిన్ని ఒప్పందాలతో సీఎఫ్‌సీ, హెచ్‌సీఎఫ్‌సీ, (hydrochlorofluorocarbons)ల మీద ఉక్కుపాదం మోపాయి. ఇదంతా ఒక్కరోజులో జరిగింది కాదు. అలా సాధ్యమూ కాదు. కొన్ని దశాబ్దాల మేర పరుచుకున్న ప్రయాణమిది. ఇప్పటికీ అనధికారికంగా చైనాలో వీటి వినియోగం ఉందనే ఆరోపణలు ఉన్నాయి. వైద్యం లాంటి అత్యవసర పరిస్థితుల్లోనూ వీటి వినియోగం ఉంది. కానీ, మునుపటితో పోలిస్తే వాటి ఉనికి దాదాపు 99 శాతం తగ్గిపోయినట్టు గణాంకాలు చెబుతున్నాయి.

**ఓజోన్ పల్చబడితే..**

సూర్యుడి నుంచి వెలువడే అతినీలలోహిత కిరణాల నుంచి రక్షించే ఓజోన్ పొర కనుక పల్చబడితే భూమ్మీద ఉన్న సకల జీవరాశుల మీదా కచ్చితమైన, స్పష్టమైన ప్రభావం ఉంటుంది. మనుషులలో ఇది చర్మవ్యాధులు, క్యాన్సర్, శుక్లాలు, కంటిచూపు కోల్పోవడం, రోగనిరోధక శక్తి తగ్గిపోవడం లాంటి సమస్యలకు దారితీస్తుంది. ఎలాంటి రక్షణా లేని జంతువుల శరీరాల మీద దీని ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుంది. నీటిలో తేలియాడే చిన్న నాచులాంటి పదార్థాలను 'ఫైటోప్లాంక్టన్' అంటారు. చిన్న చేపలు వీటిని తినే బతుకుతాయి. వాటిని తిని పెద్ద చేపలు ఇలా సముద్ర జీవుల ఆహర వలయానికి ఈ ఫైటోప్లాంక్టన్స్ చాలా కీలకం. అతినీలలోహిత కిరణాలు వీటిని నాశనం చేస్తాయి. ఫలితంగా సముద్రంలో జీవరాశి తగ్గిపోతుంది. చెట్ల మీద అతినీల లోహిత కిరణాల ప్రభావం చాలా తీవ్రంగా ఉంటుంది. ఆకుల పరిమాణం తగ్గిపోవడం, అవి సూర్యరశ్మి నుంచి ఆహారం తయారుచేసుకోలేకపోవడం కనిపిస్తుంది. పూలు, పండ్ల ఉత్పత్తి తగ్గిపోతుంది. త్వరగా చీడపీడలకు




గురవుతాయి. ఓజోన్ పొర పల్చబడటం వల్ల కలిగే నష్టాల జాబితా చాలా పెద్దదే. ఒక్కమాటలో చెప్పాలంటే మాత్రం అది ప్రాణాంతకం!

**అయినా మనిషి మారలేదు!**

సీఎఫ్‌సీలను నిషేధించేసినంత మాత్రాన, ఓజోన్ పొర క్షేమంగా ఉన్నట్టు కాదు. తెలిసో, తెలియకో, పట్టించుకోకనో మనం చేసే పనులు, వాడే ఉత్పత్తులు నేరుగా ఓజోన్ పొరకు ఎక్కుపెడుతున్నాయి. ఉదాహరణకు క్లోరిన్ వాడకం! నీళ్లలో బ్యాక్టీరియాను చంపడం దగ్గర నుంచీ, కాగితం తయారీ వరకూ చాలా చోట్ల క్లోరిన్ ఉపయోగిస్తారు. నిస్సందేహంగా ఇది పర్యావరణానికి ప్రమాదకరమే. ఇక బ్రోమిన్ పరిస్థితి కూడా ఇంతే! రంగులు, పురుగుమందులు, మందులు లాంటి ఉత్పత్తులలో బ్రోమిన్ వాడకం విచ్చలవిడిగా కనిపిస్తుంది. ఇప్పటి ఏసీలలో, ఫ్రిజ్‌లలో సీఎఫ్‌సీలు లేవని సంబరపడిపోవడానికి వీల్లేదు. వాటిని విచ్చలవిడిగా వాడటం వల్ల చాలా కరెంటే ఖర్చవుతుంది. మరి ఆ విద్యుత్తును ఎలా ఉత్పత్తి చేస్తున్నాం? ఇప్పటికీ లోకంలో 80 శాతం విద్యుత్తు బొగ్గు, గ్యాస్ లాంటి పరిమిత వనరుల నుంచే తయారుచేస్తున్నారు. వీటిని విద్యుత్తు కిందకి మార్చే ప్రక్రియలో కార్బన్ డై ఆక్సైడ్ లాంటి వాయువులు అంతులేనంతగా వెలువడుతున్నాయి. ఓజోన్ పొరకు చిల్లు పెడుతున్నాయి. డియోడరెంట్ల నుంచి పురుగుమందుల వరకూ' ఏరోసోల్' అనే సాంకేతికత మీదే ఆధారపడుతున్నాం. ఇలా బటన్ నొక్కగానే, అలా ద్రవం బయటకు చిమ్మాలని మన అంచనా. కానీ, ఈ ప్రక్రియ కోసం చాలా హానికరక రసాయనాలను వాడతారని గమనించం. అంతేకాదు. బాటిల్ నుంచి బయటకు వచ్చిన సూక్ష్మమైన 'ఏరోసోల్స్' గాలిలో తేలియాడుతూ ఉంటాయి. సూర్యకాంతిని అడ్డుకోవడం నుంచి దుమ్మును చేర్చుకోవడం వరకూ ఇవి సవాలక్ష సమస్యలకు దారి తీస్తున్నాయి. రోజురోజుకూ మాంసాహారం పట్ల ఆసక్తి పెరిగిపోతున్నది. అప్పుడప్పుడు తినే అలవాటును మించి మాంసాహారాన్ని భుజిస్తున్నారు. కార్బన్ డై ఆక్సైడ్ కంటే ప్రమాదకరమైన నైట్రస్ ఆక్సైడ్, మీథేన్ పెరిగిపోవడానికి ఇది ముఖ్య కారణం. ఓ అంచనా ప్రకారం మనం ఉత్పత్తి చేస్తున్న మొత్తం నైట్రస్ ఆక్సైడ్‌లో 65 శాతం పశువుల పెంపకం నుంచే వెలువడుతున్నది.

**చిన్నచిన్న చర్యలతో చెక్!**

ఇంధన వనరుల్ని అది కరెంటు కావచ్చు, పెట్రోల్ కావచ్చు! ఎంత తక్కువగా వాడితే అంత మంచిది. చాలామంది బ్యాటరీ వాహనాలు వాడుతున్నాం కదా అని సంబరపడుతుంటారు. కానీ దాన్నికూడా విద్యుత్తుతో చార్జ్ చేయాల్సిందే కదా! ప్రభుత్వాలు సహజమైన లేదా తక్కువ రసాయనాలతో పనిచేసే ఉత్పత్తులను ప్రోత్సహించాలి. ఉదాహరణకు అయస్కాంత క్షేత్ర ఆధారంగా రూపొందించే రిఫ్రిజిరేటర్లలలో ఎలాంటి రసాయనం వాడాల్సిన పనీ లేదు. వాటికి విద్యుత్ కూడా చాలా తక్కువ ఖర్చవుతుంది. మన ఇళ్లలో వాసనలు పోయేందుకు, మరకలు వీడేందుకు ఘాటైన కెమికల్స్ వాడే అలవాటు పెరిగిపోయింది. వీటిలో క్లోరిన్ లాంటి పదార్థాలు చాలా ఎక్కువగా, ప్రమాదకర స్థాయిలో ఉండే అవకాశం ఉంది. వాడిపారేసే (సింగిల్ యూసేజ్) ఉత్పత్తుల వాడకం తగ్గించడం వల్ల వృథా తగ్గడమే కాకుండా, ప్లాస్టిక్ లాంటి పదార్థాల స్థాయి తగ్గుతుంది. భూమికి భారం, కష్టం ఉండవు. రంగులైనా, సుగంధ ద్రవ్యాలైనా, ఆహార పదార్థాలైనా%ా% మన నిత్య జీవితంలో వాడే ప్రతి ఉత్పత్తీ వీలైనంత సహజంగా ఉండేట్లు చూసుకుంటే చాలు. మాంట్రియల్ ఒప్పందం పుణ్యమా అనిఐరాసలోని సభ్యదేశాలన్నీ తీసుకున్న చొరవ వల్ల 1990ల నాటికి ఓజోన్ పొర మళ్లీ పుంజుకోవడాన్ని గమనించారు. కానీ ఇంతకు ముందు అనుకున్నట్టు ఓసారి వాతావరణంలోకి చేరిన సీఎఫ్‌సీల ప్రభావం కొన్ని దశాబ్దాల వరకూ ఉంటుంది. అందుకే ఓజోన్ పొర ఆరోగ్యకరమైన స్థాయికి చేరుకోవడానికి మరో 50 ఏళ్లు పడుతుందని అంచనా! అది సాధ్యమా కాదా అన్నది మన చేతుల్లోనే ఉంది.

**ధ్రువ ప్రాంతాల్లోనే ఎందుకు?**

ఓజోన్ పొర అంటార్కిటిక్ దగ్గర మాత్రమే పల్చబడటం చూసి మొదట్లో ఇది సహజ పరిణామం అని వాదించేవారు. అక్కడ ఉండే ఉష్ణోగ్రతల వల్ల ఓజోన్ పొర కొంత పల్చబడే మాట వాస్తవమే. కానీ అక్కడ స్తబ్ధుగా, అతి శీతలంగా ఉండే వాతావరణంలో క్లోరిన్, బ్రోమిన్‌ల ప్రభావం చాలా తీవ్రంగా ఉంటుందని తేలింది. అంతేకాదు అక్కడి చీకటి వాతావరణంలో సీఎఫ్‌సీ అణువులు నెలల తరబడి పేరుకుని ఉంటాయి. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో ఎప్పుడైతే ఒక్కసారిగా సూర్యరశ్మి వాటిని తాకుతుందో ఓ విస్ఫోటనం లాంటి చర్యకు దారితీస్తుంది. ఫలితంగా ఓజోన్ చిల్లు అక్కడే కనిపిస్తున్నది.

# సైనా విడాకుల ప్రకటన వేళ విదేశాల్లో చిల్ అవుతున్న కశ్యప్



భారత స్టార్ షెట్లర్లు సైనా నెహ్వాల్, పారుపల్లి కశ్యప్‌జంట తమ వివాహ బంధానికి ముగింపు పలికిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని సైనా నెహ్వాల్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వెల్లడిం చారు. విడాకుల ప్రకటన వేళ కశ్యప్ తన ఫ్రెండ్స్‌తో విదేశాల్లో చిల్ అవుతున్నారు.సైనా నెహ్వాల్ ఇన్‌స్టాలో విడాకుల ప్రకటనకు ముందు కశ్యప్ తన ఇన్‌స్టా స్టోరీస్‌లో పోస్టు పెట్టారు. ఫ్రెండ్స్‌తో కలిసి నెదర్లాండ్స్‌లో జరిగిన ఓ ఫెస్టివల్‌లో పాల్గొన్నట్లు తెలిపారు. జులై 11 నుంచి 13 వరకూ నెదర్లాండ్స్‌లోని హిల్వారెన్‌బీక్‌లో అవేకెనింగ్స్ ఫెస్టివల్‌లోపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్‌తో కలిసి మంచిగా చిల్ అయ్యారు. వారితో ఫెస్టివల్‌ను ఎంజాయ్ చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోను కశ్యప్ ఇన్‌స్టా స్టోరీస్‌లో పెట్టారు. సైనా విడాకుల పోస్టు. పారుపల్లి కశ్యప్‌తో విడిపోతున్నట్లు సైనా నెహ్వాల్ సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. ఏడేండ్ల వివాహ బంధానికి, 20 ఏండ్ల స్నేహానికి ముగింపు పలుకుతున్నట్లు పేర్కొన్నారు. ఎంతో ఆలోచించి, చర్చించిన తర్వాత తామిద్దరం విడిపోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. పరస్పర అవగాహనతో సహృద్భావ వాతావరణంలో విడాకులు తీసుకుంటున్నామని చెప్పారు.'జీవితం కొన్నిసార్లు మనల్ని వేర్వేరు మార్గాల్లోకి తీసుకెళ్తుంది. చాలా ఆలోచన, చర్చల తర్వాత కశ్యప్ పారుపల్లి, నేను విడిపోవాలని నిర్ణయించుకున్నాం. మేము మా శాంతి, ఎదుగుదల, స్వస్థతను ఎంచుకుంటున్నాం. కశ్యప్‌తో నాకు ఎన్నో తీపి గుర్తులు ఉన్నాయి. ఇకపై మిత్రులుగా ఉంటాం. మా నిర్ణయాన్ని అందరూ స్వాగతిస్తారని, ప్రైవసీని గౌరవిస్తారని ఆశిస్తున్నాం' అని ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు. అయితే, విడాకులపై కశ్యప్ స్పందించలేదు.

# త్వరలోనే భారత్‌లో స్టార్‌లింక్ ఇంటర్నెట్ సేవలు





ఎలాన్ మస్క్ కంపెనీ స్టార్‌లింక్ శాటిలైట్ ఆధారి ఇంటర్‌నెట్ సేవలో త్వరలో భారత్‌లో మొదలుకానున్నాయి. సేవలను ప్రారంభించేందుకు స్టార్‌లింక్ తుది ఆమోదాన్ని పొందింది. ఇప్పటికే స్టార్‌లింక్ సేవలు 100 కంటే ఎక్కువ దేశాల్లో అందుబాటులో ఉన్న విషయం తెలిసిందే. లైవ్ స్కై వ్యూతో ఎక్కడైనా సేవలు పని చేయనున్నాయి. దాంతో భారత్‌లో అత్యంత మారుమూల ప్రాంతాల్లోనూ ఇంటర్‌నెట్ సౌకర్యం అందుబాటులోకి రానున్నది. (ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్) భారతదేశంలో ఐదు సంవత్సరాల పాటు వాణిజ్య కార్యకలాపాల కోసం స్టార్‌లింక్‌కు ఆమోదం తెలిపింది. 2030 జులై 7 వరకు చెల్లుబాటు కానున్నది.కంపెనీ జెన్-1 ఉపగ్రహాల ద్వారా సేవలను అందించనున్న భారత్‌లో శాటిలైట్ ఇంటర్‌నెట్ సేవలు అందించేందుకు అనుమతి పొందిన మూడో కంపెనీగా స్టార్‌లింక్ నిలిచింది. ఇంతకు ముందు వన్ వెబ్, జియోకు అనుమతి లభించింది. లైసెన్స్ మంజూరైనప్పటికీ స్టార్‌లింక్ ఇంకా గ్రౌండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను నిర్మించాల్సి ఉంటుంటి. అలాగే స్పెక్ట్రమ్‌ను పొందడంతో పాటు భద్రతా స్టాండర్డ్ తనిఖీలను సైతం పూర్తి చేయాల్సి ఉంటుంది. రాయిటర్స్ నివేదిక ప్రకారం.. ఈ ఏడాదిలోనే స్టార్‌లింక్ సేవలు ప్రారంభమయ్యే అవకాశాలున్నాయి. స్టార్‌లింక్ ఫైబర్ ఆప్టిక్ వంటి గ్రౌండ్-ఆధారిత మౌలిక సదుపాయాలపై ఆధారపడి నడవదు. వేలకొద్ది ఉపగ్రహాల నెట్‌వర్క్ ద్వారా శాటిలైట్ ఇంటర్‌నెట్ అందుతుంది. ఇవి లేజర్ ద్వారా ఒకదానితో అనుసంధానమవుతాయి. వేగంగా ఇంటర్‌నెట్‌ను అందిస్తుంది.స్టార్‌లింక్‌తో జియో ఒప్పందం కుదుర్చుకుంది. రిటైల్ స్టోర్‌లలో డివైజ్‌లను విక్రయించాలని యోచిస్తున్నది. మారుమూల ప్రాంతాలలో ఇంటర్నెట్ అందించడానికి స్టార్‌లింక్‌తో సైతం ఎయిర్‌టెల్ ఒప్పందం చేసుకుంది. భారతదేశంలో స్టార్‌లింక్ బీఎస్‌ఎన్‌ఎల్ 'డైరెక్టు డివైజ్' పేరుతో పోటీ ఇస్తున్నది. శాటిలైట్, మొబైల్ నెట్‌వర్క్‌లను కనెక్ట్ చేయడం ద్వారా ఆండ్రాయిడ్ డివైజ్‌లలో నేరుగా ఇంటర్నెట్ అందించే సేవలపై కంపెనీ పని చేస్తున్నది. ఈ సాంకేతికతతో మారుమూల ప్రాంతాల్లోనూ మొబైల్ కనెక్టివిటీ సమస్యను పరిష్కారం కానున్నది. ఇదిలా ఉండగా.. స్టార్‌లింక్ హార్డ్‌వేర్ కిట్ (స్టాండర్డ్) రూ.30వేలు, హార్డ్‌వేర్ కిట్ (మినీ) రూ.43వేలు, ప్రమోషనల్ ప్లాన్ నెలకు రూ.900, అన్‌లిమిటెడ్ ప్లాన్ నెలకు రూ.3వేల వరకు ధర నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

# డీఆర్‌ఎస్ విశ్వసనీయతపై ప్రశ్నలు లేవనెత్తిన టీమిండియా మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్



భారత దిగ్గజ బ్యాట్స్‌మెన్ సునీల్ గవాస్కర్ బాల్ ట్రాకింగ్ టెక్నాలజీ విశ్వసనీయతపై ప్రశ్నలు లేవనెత్తారు. లార్డ్స్‌లో భారత్, ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న మూడో టెస్ట్ మ్యాచ్‌లో నాల్గో రోజున జో రూట్ ఎల్‌బీడబ్ల్యూ అప్పీల్ నుంచి బయటపడడంతో గవాస్కర్ డీఆర్‌ఎస్‌పై ప్రశ్నలు లేవనెత్తారు. వాస్తవానికి మహ్మద్ సిరాజ్ వేసిన బంతి వేయగా రూట్ సరిగా ఆడలేకపోయాడు. బంతి ప్యాడ్లను తాకుతూ వెళ్లింది. సిరాజ్‌తో పాటు ఫీల్డర్ల అప్పీల్‌ను అంపైర్ పాల్ రీఫెల్ అప్పీల్ చేయగా తిరస్కరించారు. ఆ తర్వాత భారత జట్టు డీఆర్‌ఎస్‌కు వెళ్లింది.డీఆర్‌ఎస్‌లోనూ అంపైర్ నిర్ణయాన్ని సమర్థించారు. గవాస్కర్ టెక్నిక్‌ను మాత్రమే కాకుండా అంపైర్ పాల్ రీఫెల్ నిర్ణయాన్ని కూడా విమర్శించారు. ఇదంతా ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్ 38వ ఓవర్‌లో జరిగింది. సిరాజ్ వేసిన బంతికి లోపలికి వెళ్లి రూట్ ప్యాడ్స్‌ను తాకింది. సిరాజ్ అప్పీల్ చేశాడు. స్లిప్‌లో ఉన్న భారత ప్లేయర్స్ అంతా అప్పీల్ చేసినా అంపైర్ అవుట్ ఇవ్వకపోడంతో సిరాజ్, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కలిసి డీఆర్‌ఎస్‌కు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. రీప్లేలో రూట్ క్రీజు నుంచి చాలా వరకు బయటకు వచ్చాడని, బంతి లైన్‌లోకి వచ్చిందని తేలింది. ఇంపాక్ట్‌లో లెగ్ స్టంప్ స్పష్టంగా కనిపించింది.దాంతో రూట్ అవుట్ అని భారత ప్లేయర్లు భావించారు. అయితే, బాల్ ట్రాకింగ్‌లో బంతి లెగ్ స్టంప్‌ను తేలికగా తాకినట్లు చూపించింది. అయినా రూట్‌ను నాటౌట్‌గా ప్రకటించారు. దాంతో కెప్టెన్ శుభ్‌మన్ గిల్, సిరాజ్ నిరాశకు అంపైర్ నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమయంలో కామెంటేటర్‌గా ఉన్న గవాస్కర్ సైతం అసంతృప్తిని వెళ్లగక్కారు. బాల్ ట్రాకింగ్ డేటా ఖచ్చితత్వాన్ని ఆయన ప్రశ్నించారు. గవాస్కర్ మాట్లాడుతూ 'బంతి కేవలం లెగ్ స్టంప్‌ను తాకింది అంటున్నారు? ఇది అసాధ్యం. అది నిజంగా లెగ్ స్టంప్‌ను పూర్తిగా గీరాటేసినట్టుంది. ఇలాంటి టెక్నాలజీపై ఎలా నమ్మకం పెట్టుకోవాలి?' అని ప్రశ్నించారు.మంచి విషయం ఏమిటంటే భారత్ రివ్యూ వృథా ఏంకాలేదని.. సిరాజ్ ఖచ్చితంగా వికెట్ తీశాడని.. కానీ, సాంకేతికంగా నిరాశ కలిగిందన్నారు. మాజీ ఇంగ్లీష్ బ్యాట్స్‌మన్ జోనాథన్ ట్రాట్ కూడా డీఆర్‌ఎస్‌లో ఇచ్చిన నిర్ణయంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. రీప్లే చూసిన తర్వాత దాన్ని నమ్మలేకపోయానని.. బంతి లెగ్ స్టంప్ లోపలికి తాకిందని నేను అనుకున్నానన్నారు. రియల్ టైమ్‌లో చూసిన తర్వాత, అది మిస్ అయిందని నేను నమ్మలేకపోయానన్నారు. ఆ తర్వాత టీ విరామానికి ముందు వాషింగ్టన్ సుందర్ బౌలింగ్‌లోరూట్(40 బౌల్డ్ అయ్యాడు.

# భారీ బ్యాటరీ, ఆకట్టుకునే ఫీచర్లతో లాంచ్ అయిన వివో కొత్త ఫ్లాగ్ షిప్ స్మార్ట్ ఫోన్




చాలా వరకు కంపెనీలు ప్రస్తుతం ఫ్లాగ్ షిప్ స్మార్ట్ ఫోన్లలో ఉండే ఫీచర్లను మిడ్ రేంజ్ ఫోన్లలో అందిస్తున్నాయి. శాంసంగ్ వంటి పెద్ద కంపెనీలకు పోటీగా ఫ్లాగ్ షిప్ ఫోన్లను అత్యంత తక్కువ ధరకే అందిస్తున్నాయి. అందులో భాగంగానే వివో కూడా లేటెస్ట్‌గా ఓ నూతన ఫ్లాగ్ షిప్ స్మార్ట్ ఫోన్‌ను భారత్‌లో లాంచ్ చేసింది. వివో ఎక్స్200 ఎఫ్ఈ పేరిట లాంచ్ అయిన ఈ ఫోన్‌లో పలు ఆకట్టుకునే ఫీచర్లను అందిస్తున్నారు. ఇందులో 6.31 ఇంచుల 1.5కె ఎల్‌టీపీఓ అమోలెడ్ డిస్‌ప్లేను ఏర్పాటు చేశారు. దీనికి 120 హెడ్జ్ రిఫ్రెష్ రేట్‌ను కూడా అందిస్తున్నారు. అందువల్ల డివైస్ డిస్‌ప్లే చాలా క్వాలిటీగా ఉంటుంది. అద్భుతమైన దృశ్యాలను వీక్షించవచ్చు. ఈ ఫోన్‌లో మీడియాటెక్ డైమెన్సిటీ 9300 ప్లస్ ఆక్టాకోర్ ప్రాసెసర్‌ను ఏర్పాటు చేశారు.భారీ బ్యాటరీ..ఈ ఫోన్‌కు గాను ఐపీ69 వాటర్, డస్ట్ రెసిస్టెన్స్‌ను అందిస్తున్నారు. 16జీబీ వరకు ర్యామ్ లభిస్తుంది. వెనుక వైపు 50 మెగాపిక్సల్ మెయిన్ కెమెరాను ఏర్పాటు చేయగా మరో 8 మెగాపిక్సల్ అల్ట్రా వైడ్ యాంగిల్ కెమెరా కూడా ఉంది. 50 మెగాపిక్సల్ కెపాసిటీ ఉన్న 3ఎక్స్ పెరిస్కోప్ టెలిఫొటో కెమెరాను కూడా వెనుక వైపు ఏర్పాటు చేశారు. ఈ ఫోన్‌లో 6500 ఎంఏహెచ్ భారీ కెపాసిటీ ఉన్న బ్యాటరీని ఏర్పాటు చేశారు. దీనికి 90 వాట్ల ఫాస్ట్ చార్జింగ్ సపోర్ట్‌ను అందిస్తున్నారు. అందువల్ల ఫోన్‌ను చాలా వేగంగా చార్జింగ్ చేసుకోవచ్చు. ఈ ఫోన్‌ను 12జీబీ, 16జీబీ ర్యామ్, 256జీబీ, 512జీబీ స్టోరేజ్ ఆప్షన్లలో లాంచ్ చేశారు. ఆండ్రాయిడ్ 15 ఆపరేటింగ్ సిస్టమ్ ఇందులో లభిస్తుంది.ఇతర ఫీచర్లు.. డ్యుయల్ సిమ్‌లను వేసుకోవచ్చు. ముందు వైపు 50 మెగాపిక్సల్ కెమెరా ఉంది. ఇన్ డిస్‌ప్లే ఆప్టికల్ ఫింగర్ ప్రింట్ సెన్సార్‌ను అందిస్తున్నారు. యూఎస్‌బీ టైప్ సి ఆడియోకు ఈ ఫోన్‌లో సపోర్ట్ లభిస్తుంది. 5జి సేవలను ఉపయోగించుకోవచ్చు. డ్యుయల్ 4జి వీవోఎల్‌టీఈ ఫీచర్ కూడా ఉంది. వైఫై 7, బ్లూటూత్ 5.4, యూఎస్‌బీ టైప్ సి, ఎన్‌ఎఫ్‌సీ వంటి ఫీచర్లను సైతం అందిస్తున్నారుధర వివరాలు..వివో ఎక్స్200 ఎఫ్ఈ స్మార్ట్ ఫోన్‌ను లక్స్ గ్రే, ఫ్రాస్ట్ బ్లూ, ఆంబర్ ఎల్లో కలర్ ఆప్షన్లలో లాంచ్ చేశారు. ఈ ఫోన్‌కు చెందిన 12జీబీ ర్యామ్, 256జీబీ స్టోరేజ్ మోడల్ ధర రూ.54,999 ఉండగా, 16జీబీ ర్యామ్, 512జీబీ స్టోరేజ్ మోడల్ ధర రూ.59,999గా ఉంది. ఈ ఫోన్‌ను వివో ఇండియా ఆన్‌లైన్ స్టోర్‌తోపాటు ఫ్లిప్‌కార్ట్, ఇతర ఆఫ్‌లైన్ స్టోర్స్‌లో జూలై 23వ తేదీ నుంచి విక్రయించనున్నారు. ఈ ఫోన్‌కు గాను ఇప్పటికే ప్రీ బుకింగ్స్‌ను ప్రారంభించారు. ఈ ఫోన్‌ను వినియోగదారులు జీరో డౌన్ పేమెంట్‌తో కొనుగోలు చేసే సదుపాయం అందిస్తున్నారు. 18 నెలల వరకు నో కాస్ట్ ఈఎంఐ సదుపాయం కూడా ఉంది. ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ, ఐడీఎఫ్‌సీ ఫస్ట్, డీబీఎస్, హెచ్‌ఎస్‌బీసీ, యెస్ బ్యాంకులకు చెందిన కార్డులతో ఈ ఫోన్‌ను కొంటే 10 శాతం ఇన్‌స్టంట్ క్యాష్ బ్యాక్ ఇస్తారు. ఈ ఫోన్‌ను కొనుగోలు చేసిన వారు రూ.1499కే వివో ట్రూ వైర్‌లెస్ ఇయర్ బడ్స్‌ను పొందవచ్చు.

# ఎస్‌ఆర్‌హెచ్ బౌలింగ్ కోచ్‌గా వరుణ్ ఆరన్



హైదరాబాద్: సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు బౌలింగ్ కోచ్‌గా వరుణ్ ఆరన్ నియమితుయ్యాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో అతను ఆ బాధ్యతలు స్వీకరించనున్నాడు. ఇప్పటి వరకు ఎస్‌ఆర్‌హెచ్ జట్టుకు జేమ్స్ ఫ్రాంక్లిన్ బౌలింగ్ కోచ్‌గా ఉన్నాడు. కోచింగ్ స్టాఫ్‌లో కొత్త సభ్యుడు వచ్చాడని, వెల్కమ్ ఆరన్ అని ఎస్‌ఆర్‌హెచ్ జట్టు తన ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేసింది. ఇండియా తరపున 2011 నుంచి 2015 వరకు ఆరన్ 9 టెస్టులు ఆడాడు. స్వదేశీ క్రికెట్‌లో అతను జార?ండ్‌కు ఆడేవాడు. ఇటీవలే అతను డొమెస్టిక్ కెరీర్‌కు గుడ్‌బై చెప్పాడు. ఓ దశలో 150 కిలోమీటర్ల వేగంతో బంతులు వేసే ఆరన్.. చాలా త్వరగా టెస్టు కెరీర్‌ను ముగించాడు. తరుచూ గాయాలు కావడంతో అతను ఎక్కువగా జాతీయ జట్టుకు ఆడలేకపోయాడు.

# అమ్మకాల ఒత్తిడి నష్టాల్లో ముగిసిన సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నాలుగో సెషన్‌లో నష్టాల్లో ముగిశాయి. ఐటీ స్టాక్‌ల అమ్మకాల ఒత్తిడితో పాటు విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ నేపథ్యంలో మార్కెట్లు ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. సోమవారం ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమయ్యాయి. ఈ తర్వాత కొద్దిసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. ఇక ఏ దశలోనూ మార్కెట్లు కోలుకోలేదు. చివరగా స్వల్పంగా కోలుకోవడంతో నష్టాలు స్వల్పంగా తగ్గాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 82,537.87 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో సెన్సెక్స్ ఒక దశలో 82,010.38 పాయింట్లకు పడిపోయింది. చివరకు 247.01 పాంయింట్లు పతనమై.. 82,253.46 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 67.55 పాయింట్లు తగ్గి 25,082.30 వద్ద స్థిరపడింది.ట్రేడింగ్‌లో 1,991 షేర్లు లాభపడగా.. 2,020 షేర్లు పతనమయ్యాయి. జియో ఫైనాన్షియల్, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, విప్రో, ఏషియన్ పెయింట్స్ నష్టపోయాయి. ఎటర్నల్, టైటాన్ కంపెనీ, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఓఎన్‌జీసీ, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ లాభపడ్డాయి. రంగాల వారీగా చూస్తే ఐటీ ఇండెక్స్ ఇకశాతం తగ్గింది. ఫార్మా, కన్స్యూమర్ డ్యూరబుల్స్, మీడియా, రియాలిటీ, పీఎస్‌యూ బ్యాంక్ 0.5-1 శాతం పెరిగాయి.పాయింట్లు తగ్గి 25,082.30 వద్ద స్థిరపడింది బీఎస్‌ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.5 శాతం పెరిగాయి. ఇక సోమవారం డాలర్ మారకంతో పోలిస్తే రూపాయి తగ్గి 85.99 వద్ద ముగిసింది.

# రాహుల్‌ను రెచ్చగొడుతున్నారు



ఇంగ్లండ్‌లోని లార్డ్స్ వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్ మ్యాచ్ రసవత్తరంగా సాగుతోంది. ఇప్పటికే చెరో టెస్ట్ మ్యాచ్ గెలిచి సమానంగా ఉన్న భారత్, ఇంగ్లండ్ జట్లు మూడో టెస్ట్ మ్యాచ్‌ను చేజిక్కించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇరు జట్ల ఆటగాళ్లు మైదానంలో తీవ్ర భావోద్వేగానికి గురవుతున్నారు. మూడో రోజు చివరి ఓవర్లో ఇంగ్లండ్ ఓపెనర్ జాక్ క్రాలీ సమయం వృథా చేయడానికి ప్రయత్నించడంతో టీమిండియా ఆటగాళ్లు గట్టిగా స్పందించారు.కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తో సహా పలువురు ఆటగాళ్లు క్రీజులో ఉన్న క్రాలీ చుట్టూ చేరి చప్పట్లు కొట్టి వ్యంగ్యంగా స్పందించారు. దీంతో నాలుగో రోజు ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ పగ తీర్చుకున్నాడు. టీమిండియా బ్యాటింగ్ ప్రారంభమైనప్పటి నుంచి ఇంగ్లండ్ అభిమానులు మైదానంలో చప్పట్లు కొడుతూ, కేకలు వేస్తూ ఒత్తిడి పెంచే ప్రయత్నం చేశారు. మైదానంలో ఇంగ్లండ్ ఆటగాళ్లు కూడా అదే ప్రయత్నం చేశారుటీమిండియా ఆటగాళ్లు . చివర్లో నైట్ వాచ్‌మెన్‌గా వచ్చిన ఆకాష్ దీప్ వైద్య సహాయం తీసుకున్న సమయంలో బెన్ స్టోక్స్ తీవ్రంగా స్పందించాడు.

# త్రైమాసిక ఆర్థిక ఫలితాలపై ఆధారం


స్టాక్ మార్కెట్లలో నష్టాలు కొనసాగుతున్నాయి. దేశ, విదేశీ ప్రతికూల పరిస్థితుల నడుమ పెట్టుబడుల ఉపసంహరణలకే మదుపరులు ప్రాధాన్యతనిస్తున్నారు. ఈ క్రమంలోనే అంతకు ముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ ప్రధాన సూచీ సెన్సెక్స్ 932.42 పాయింట్లు లేదా 1.11 శాతం పడిపోయి 82,500.47 వద్ద స్థిరపడింది. నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ సూచీ నిఫ్టీ 311.15 పాయింట్లు లేదా 1.22 శాతం కోల్పోయి 25,149.85 దగ్గర ముగిసింది. కాగా, ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) తొలి త్రైమాసికానికి (ఏప్రిల్-జూన్)గాను కార్పొరేట్ కంపెనీలు ప్రకటించే ఆర్థిక ఫలితాలు ఈ వారం మార్కెట్లను అధికంగా ప్రభావితం చేస్తాయని చెప్పవచ్చు.బడా సంస్థలు లాభాలను అందుకున్నా.. నష్టాలను మూటగట్టుకున్నా.. సూచీలు కూడా అందుకు తగ్గట్టే స్పందిస్తాయన్న అభిప్రాయాల్ని మెజారిటీ నిపుణులు వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా ఐటీ, బ్యాంకింగ్, ఆటో షేర్లు ఆటుపోట్లకు గురికావచ్చు. ఇక ఎప్పట్లాగే డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ, గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, దీనికి దిగువన ముగిస్తే 24,600 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. కానీ సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 25,400-25,600 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడిదొడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఉదయ్‌పూర్ ఫైల్స్ చిత్రంపై స్టే

## పిటీషన్ విచారణకు సుప్రీంకోర్టు ఆమోదం




న్యూఢిల్లీ: ఉదయ్‌పూర్ ఫైల్స్ చిత్రం రిలీజ్‌పై ఢిల్లీ హైకోర్టు స్టే ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ స్టేను సవాల్ చేస్తూ ఇవాళ చిత్ర నిర్మాతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అత్యవసరంగా తమ పిటీషన్‌పై విచారణ చేపట్టాలని కోరారు. అయితే ఆ సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు సుప్రీంకోర్టు చెప్పింది. బుధవారం లేదా మరుసటి రోజు.. ఉదయ్‌పూర్ ఫైల్స్ చిత్రం స్టేపై విచారణ జరపనున్నట్లు జస్టిస్ సూర్య కాంత్, జోయ్ మల్యా బగ్చీతో కూడిన ధర్మా సనం పేర్కొన్నది. ఉదయ్‌పూర్ ఫైల్స్: కన్నయ్య లాల్ టేలర్ మర్డర్ టైటిల్‌తో ఈనెల 11వ తేదీన సినిమాను రిలీజ్ చేయాలని భావించారు. వాస్తవానికి ఆ సినిమాకు సీబీఎఫ్‌సీ సర్టిఫికేట్ వచ్చింది. కానీ ఆ ఫిల్మ్‌ను ప్రదర్శించరాదు అని ఢిల్లీ హైకోర్టు రిలీజ్‌పై స్టే ఇచ్చింది. సినిమాను పర్మనెంట్‌గా బ్యాన్ చేయాలని కోరుతూ కొందరు అభ్యరిస్తున్నారని, దీనిపై కేంద్రం నిర్ణయం తీసుకోవాలని, అప్పటి వరకు ఉదయ్‌పూర్ ఫైల్స్ చిత్రాన్ని రిలీజ్ చేయకుండా స్టే ఇస్తున్నామని ఢిల్లీ హైకోర్టు జూలై 10వ తేదీన కోర్టులో పేర్కొన్నది. సమాజంలో అల్లర్లు సృష్టించే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆ ఫిల్మ్‌ను బ్యాన్ చేయాలని హైకోర్టు అభిప్రాయపడింది జామియత్ ఉలామా ఇ హింద్ అధ్యక్షుడు, దారుల్ ఉలూమ్ దియోబాండ్ ప్రిన్సిపాల్ మౌలానా అర్షద్ మదాని ఫిల్మ్‌పై బ్యాన్ విధించాలని తన పిటీషన్‌లో కోరాడు. జూన్ 26వ తేదీన రిలీజైన ట్రైలర్‌లో అభ్యంతరకరమైన డైలాగ్‌లు ఉన్నాయని పిటీషన్‌లో పేర్కొన్నాడు. పిటీషనర్ల కోసం జూలై 9న చిత్రాన్ని ప్రదర్శించాలని హైకోర్టు తన తీర్పులో నిర్మాతలను ఆదేశించింది. ఉదయ్‌పూర్‌కు చెందిన టేలర్ కన్నయ్య లాల్‌ను 2022 జూన్‌లో మర్డర్ చేశారు. మొహమ్మద్ రియాజ్, మొహమ్మద్ గౌస్ ఆ హత్య చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. మహమ్మద్ ప్రవక్తపై బీజేపీ నేత నుపుర్ శర్మ చేసిన వ్యాఖ్యలకు చెందిన అంశాన్ని కన్నయ్య లాల్ తన సోషల్ మీడియాలో షేర్ చేసిన నేపథ్యంలో అతన్ని హతమార్చారు. ఎన్ఐఏ పోలీసులు ఈ కేసు విచారిస్తున్నారు. యూఏపీఏ కింద నిందితులపై కేసు పెట్టారు. జైపూర్‌లోని ఎన్ఐఏ కోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉన్నది.

# బోల్డ్ కంటెంట్ వర్జిన్ బాయ్స్ ఎలా ఉందంటే




వర్జిన్ బాయ్స్' టైటిల్ రిలీజ్ అయినప్పటి నుంచి సినిమాకు క్రేజ్ పెరిగింది. టైటిల్‌ను బట్టి ఈ సినిమాలో అసలు ఏముందో అనే చర్చ మొదలైంది. దానికి తగ్గట్టే సాంగ్స్, ట్రైలర్లు హాట్‌హాట్‌గా ఉండటంతో ఇంకాస్త బజ్ పెరిగింది. ఇంకా 'మనీ రెయిన్ ఇన్ థియేటర్స్', 'టికెట్ కొట్టుఐఫోన్ పట్టు' కాన్సెప్ట్‌లతో ప్రేక్షకుల దృష్టిని సినిమా వైపు మళ్లించారు మేకర్స్. గీతానంద్, మిత్రాశర్మ, శ్రీహాన్, రోనీత్, జన్నీఫర్, అన్షుల, సుజిత్ కుమార్ అభిలాష్ కీలక పాత్రలు పోషించారు. దయానంద్ దర్శకత్వంలో రాజా దారపునేని నిర్మించిన ఈ చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. ప్రేక్షకులను ఏ మేరకు ఆకట్టుకుందో చూద్దాం. కథ: ఆర్య (గీతానంద్), డుండీ (శ్రీహాన్), రోనీ (రోనీత్) బీటెక్ స్టూడెంట్స్. ముగ్గురూ వర్జిన్స్. తమ క్లాస్‌మేట్ ఇచ్చిన పార్టీలో చైల్డ్ హుడ్ ఫ్రెండ్ (కౌశల్ మంద) ఓ ఛాలెంజ్ విసురుతాడు. డిసెంబర్ 31లోపు వర్జినిటీ కోల్పోవాలన్నది అతని ఛాలెంజ్. సరయు (మిత్రా శర్మ)ను ఆర్య ప్రేమిస్తాడు. ఆ అమ్మాయి క్లాసికల్ డ్యాన్సర్. కాలేజీలో డ్యాన్స్ కాంపిటీషన్ కోసం రాధాకృష్ణులుగా సరయు, ఆర్య సెలెక్ట్ అవుతారు. లైలా (జెన్నిఫర్)తో డుండీ ప్రేమలో పడతాడు. రోనీకి ఓ అమ్మాయి (అన్షులా ధావన్) సెట్ అవుతుంది. ముగ్గురు అబ్బాయిలకు ప్రేమలో ఆ అమ్మాయి ఎటువంటి పరీక్షలు పెట్టారు? వాళ్ళ మధ్య దూరం పెరగడానికి కారణం ఏంటి? డిసెంబర్ 31లోపు తాము ప్రేమించిన అమ్మాయిలతో ఆ అబ్బాయిలు శారీరకంగా కలిశారా? లేదా? అనేది కథవిశ్లేషణ:తెలుగులో అడల్ట్ కామెడీ సినిమాలు అరుదుగా వస్తుంటాయి. ఒకరిద్దరు దర్శకులు మినహా మన దర్శకులు హద్దు దాటకుండా సినిమాలు చేస్తారు. బోల్డ్ కథల వైపు మన దర్శకులు పెద్దగా వెళ్లరు. అయితే 'వర్జిన్ బాయ్స్'తో అదే చేసి చూపించాలని ముందే డిసైడ్ అయినట్లున్నారు దర్శకుడు దయానంద్. తమ సినిమా పెద్దల కోసమే అని ముందు నుంచే ప్రమోట్ చేసుకున్నారు. యువత నేపథ్యంలో సాగే కథ ఇది. కాలేజీలో కొత్తగా చేరిన యువతలో చాలా మందికి గర్ల్‌ఫ్రెండ్ ఉండాలని, వర్జినిటీ కోల్పోవాలని కోరిక ఉంటుంది. అదే మెయిన్ పాయింట్‌గా తీసుకుని దర్శకుడు ఈ సినిమా తీశారు. వర్జినిటీ కోల్పోవడానికి సిద్ధమైన ముగ్గురు యువకుల కథను ఆసక్తికరంగా తెరకెక్కించారు. ఇలాంటి కథలో అడల్ట్ కంటెంట్ ఎంత ఉన్న చివర్లో ఓ సందేశం వదలడం కామన్. ఈ సినిమా విషయంలో కూడా అదే జరిగింది. సినిమా ప్రారంభం నుంచి క్లైమాక్స్ ముందు వరకూ గ్లామర్, డబుల్ మీనింగ్ డైలాగ్‌లతో నడిపించారు. అయితే కథకు తగ్గట్లుగా అక్కడక్కడ బోల్డ్ జోక్స్, స్కిన్ షో బాగానే ఉంది. కాకపోతే రైటింగ్‌లో బలం లేకపోవడంతో సాదాసీదాగా సినిమా సాగుతుంది. కొన్ని సన్నివేశాలు ప్రేక్షకులను విసిగిస్తాయి. అయితే ఓ సెక్షన్ ఆడియన్స్ ఏదైతే కోరుకుని సినిమాకు వెళ్తారో అలాంటి వారికి మాత్రం ఈ సినిమా బాగా కనెక్ట్ అవుతుంది. ఇప్పటికే తెలుగులో చూసిన కొన్ని సినిమాలు ఈ సినిమాలో కనిపిస్తాయి. దర్శకుడు ఎలాంటి మొహమాటాలు పెట్టుకోకుండా అడల్ట్ జోక్స్, హీరోయిన్స్ గ్లామర్ మీద నమ్మకం పెట్టుకున్నారు. ఛాన్స్ దొరికిన ప్రతి సన్నివేశంలో గ్లామర్ హద్దులు మీరి చూపించారు. ఫైనల్‌గా వర్జినిటీ కోల్పోవడం కంటే నిజమైన ప్రేమే ముఖ్యమనే సందేశంతో ఫినిషింగ్ ఇచ్చారు. నటీనటుల విషయానికొస్తే..ఆర్య పాత్రలో గీతానంద్ ఫర్వాలేదనిపించారు. హీరోయిజం కోసమే అన్నట్లు బలవంతంగా అతనికి ఓ ఫైట్ ఇచ్చారు. మిత్రా శర్మ నటన గురించి పెద్దగా మాట్లాడుకోవల్సిన పనిలేదు. గ్లామర్‌కే పరిమితమైంది. జెన్నిఫర్, అన్షులా బాగానే చేశారు. అందాల ప్రదర్శనలో ఎక్కడా తక్కువ చేయలేదు. శ్రీహాన్ నటన ఓవర్‌గా అనిపించినా కాస్త హాస్యం పంచాడు. మిగతా ఆర్టిస్టులు ఓకే అనిపించారు. స్మరణ్ సాయి సంగీతం ఫర్వాలేదనిపించింది. బ్యాగ్రౌండ్ స్కోర్ మాత్రం బావుంది. ఎడిటింగ్ కూడా ఓకే.. సినిమాటోగ్రఫీ కొంత వరకూ సినిమాకు ఎసెట్. నిర్మాత బాగానే ఖర్చు పెట్టారు. దర్శకుడు దయానంద్ బోల్డ్ కథను ప్రేక్షకులకు చెప్పాలనుకున్నాడు అదే స్క్రీన్ మీద చూపించాడు. బోల్డ్ జోక్స్ కూడా బాగానే వేశాడు. యువతే టార్గెట్‌గా ఈ సినిమా తీశారు. అడల్ట్, బోల్డ్ కంటెంట్ కోరుకునే వారికి ఈ సినిమా సంతృప్తినిస్తుంది. ట్యాగ్‌లైన్: వర్జిన్ బాయ్స్.. యువతకు మాత్రమే!రేటింగ్: 2.5/5

# 8 సినిమాలు చేస్తే ఒకే ఒక్క హిట్



సినిమా ఇండస్ట్రీలో ఎంతో మంది అందాల భామలు కొన్ని సినిమాలేక పరిమితం అవుతున్నారు. అందం, అభినయం ఉన్నప్పటికీ కొంతమంది భామలు నాలుగు ఐదు సినిమాలు చేసి ఆతర్వాత కనిపించకుండా పోతున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ సినిమాలు మానేసి పెళ్లి చేసుకొని సెటిల్ అవుతున్నారు. దాంతో అభిమానులు ఈ ముద్దుగుమ్మల కోసం సోషల్ మీడియాలో గాలిస్తున్నారు. ఇప్పుడు ఓ చిన్నదాని కోసం నెటిజన్స్ గూగుల్ లో తెగ గాలిస్తున్నారు. ఇంతకూ ఆ భామ ఎవరో తెలుసా.? తెలుగులో ఈ బ్యూటీ చేసింది ఎనిమిది సినిమాలు కానీ హిట్ అయ్యింది మాత్రం ఒకే ఒక్క సినిమా.దాంతో అభిమానులు ఈ ముద్దుగుమ్మల కోసం సోషల్ మీడియాలో గాలిస్తున్నారు. ఇప్పుడు ఓ ఈ ముద్దుగుమ్మల కోసం సోషల్చిన్నదాని కోసం నెటిజన్స్ గూగుల్ లో తెగ గాలిస్తున్నారు. ఇంతకూ ఆ భామ ఎవరో తెలుసా.? ముద్దుగుమ్మల కోసం సోషల్ మీడియాలో గాలిస్తున్నారుతెలుగులో ఈ బ్యూటీ చేసింది ఎనిమిది సినిమాలు కానీ హిట్ అయ్యింది మాత్రం ఒకే ఒక్క సినిమా.

# ఇండస్ట్రీలో మరో విషాదం నాటి అందాల నటి సరోజా దేవి కన్నుమూత



కోట శ్రీనివాస రావు మరణ వార్త మరిచిపోక ముందే ఇండస్ట్రీలో మరో విషాదం చోటు చేసుకుంది. ప్రముఖ సీనియర్ నటి బీ సరోజా దేవి వయోభారంతో కన్నుమూశారు. ఆమె గత కొంతకాలంగా వృద్ధాప్యంలో వచ్చే ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. బెంగళూరు, యశవంతపురలోని మణిపాల్ ఆస్పత్రిలో ఆమెకి చికిత్స అందిస్తున్న నేపథ్యంలోనే(87) సోమవారం కన్నుమూశారు. ఆమె మృతికి పలువురు సినీ ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నారు.సరోజా దేవి తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషలలో కలిపి మొత్తం 200లకి పైగా సినిమాలలో నటించారు. ఎన్టీఆర్, ఏఎన్ఆర్, ఎమ్జీఆర్ వంటి హీరోలతో కలిసి నటించింది. 1938 జనవరి 7, బెంగళూరులో జన్మించిన సరోజా దేవి తొలి సారి కన్నడ భాషలో మహాకవి కావి కాళిదాస అనే చిత్రం చేసింది. ఈ చిత్రానికి జాతీయ అవార్డ్ కూడా అందుకుంది. ఇందులో ఆమె సపోర్టింగ్ రోల్ పోషించింది. ఇక తెలుగులో ఎన్టీఆర్‌తో కలిసి పాండురంగ మహత్యం( 1957) సినిమా చేయగా, ఇది ఆమె తొలి తెలుగు సినిమా. కళామ్మతల్లికి ఆమె చేసిన సేవలకి గాను కేంద్ర ప్రభుత్వం ఆమెకి 1969లో పద్మ శ్రీ అవార్డ్ అందించింది. 1992లో పద్మ భూషణ్‌తో సత్కరించింది. ఇక తమిళనాడు ప్రభుత్వం కలైమామణి అవార్డ్ ఇచ్చింది. 2009లో ఎన్టీఆర్ నేషనల్ అవార్డ్, నాట్య కళాధర అవార్డులు కూడా అందుకున్నారు. 2007లో రోటరీ శివాజీ అవార్డ్, ఫిల్మ్‌ఫేర్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డ్, పలు సౌత్ అవర్డ్స్ కూడా దక్కించుకుంది. ఇక 1998,2005లో 45వ, 53వ జాతీయ చలన చిత్ర అవార్డుల జ్యూరీ అధ్యక్షురాలగా కూడా వ్యవహరించింది. సరోజా దేవి తండ్రి బైరప్ప కూతురిని లలిత కళల్లో పెక్కువగా ప్రోత్సహించారు. తండ్రి కోరిక మేరకు నాట్యం కూడా అభ్యసించారు. వై జయంతిమాల పోలికలు ఆమెలో ఉండడంతో వారిద్దరిని చాలా మంది అక్కా చెల్లెళ్లు అనుకునేవారు. ఎన్టీఆర్‌తో కలిసి పెళ్లి కానుక, శ్రీ కృష్ణార్జున యుద్ధం, ఆత్మ బలం, రహస్యం, అమరశిల్పి జక్కన్న వంటి చిత్రాలు చేసింది. రామారావుతో కలిసి జగదేక వీరుని కథ, ఇంటికి దీపం ఇల్లాలే, మంచి చెడు దాగుడు మూతలు, ప్రమీలార్జునీయం, శకుంతల, భాగ్య చక్రం, ఉమాచడీ గౌరీ శంకరుల కథ, విజయం మనదే, మాయని మమత, మనుషుల్లో దేవుడ, శ్రీరామాంజనేయ యుద్ధం, దాన వీర శూరకర్ణ చిత్రాలలో నటించింది. ఎన్టీఆర్ డైరెక్షన్‌లో రూపొందిన తొలి చిత్రం సీతారామ కళ్యాణంలో నటించిన సరోజా దేవి ఆయన చివరి సారిగా దర్శకత్వం వహించిన సమ్రాట్ అశోక్‌లోను నటించింది.

# కిరణ్ అబ్బవరం బర్త్ డే స్పెషల్ అంచనాలు పెంచిన గ్లింప్స్




టాలీవుడ్‌లో హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా వైవిధ్యమైన సినిమాలు చేస్తున్న హీరో కిరణ్ అబ్బవరం. రాజావారు రాణిగారు సినిమాతో తెలుగుతెరకు పరిచయం అయిన ఈ కుర్ర హీరో మొదటి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకున్నాడు. ఇక ఆ తరువాత ఏడాదికి నాలుగైదు సినిమాలు రిలీజ్ చేయడం మొదలుపెట్టాడు. అయితే కిరణ్ సినిమాల్లో కొత్తదనం లేదని ప్రేక్షకులు పలు విమర్శలు చేశారు. దాంతో తాను చేసిన తప్పేంటో తెలుసుకున్న కిరణ్ ఒక ఏడాది గ్యాప్ తీసుకొని.. లుక్, కథ అన్ని మార్చి క సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ సినిమా భారీ విజయాన్ని అందుకోవడంతో కిరణ్ వైవిధ్యమైన చిత్రాలతో ప్రేక్షకులని అలరించే ప్రయత్నం చేస్తున్నాడు. ఇప్పటికేర్యాంప్ సినిమా సెట్స్ మీద ఉండగా.. ఇటీవల మరో సినిమాను ప్రకటించాడు. . రవి నంబూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు బేబీ డైరెక్టర్ సాయి రాజేష్ కథను అందిస్తున్నాడు. ఈ సినిమా ను నిర్మిస్తున్నాడు. ఈ సినిమాకు చెన్నై లవ్ స్టోరీ అనే టైటిల్ ను ఖరారు చేశారు. ఇందులో గౌరీ ప్రియ హీరోయిన్ గా నటిస్తుంది. ఇటీవల ఈ చిత్రానికి సంబంధించిన ఒక చిన్న గ్లింప్స్ విడుదల కాగా, ఆ గ్లింప్స్ తోనే మణిశర్మ సినిమాపై అంచనాలు పెంచాడు. ఇక ఈ రోజు కిరణ్ అబ్బవరం బర్త్ డే సందర్భంగా కె ర్యాంప్ సినిమాకి సంబంధించి గ్లింప్స్ విడుదల చేశారు. ఈ గ్లింప్స్ ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఇందులో కిరణ్ బాడీ లాంగ్వేజ్, స్టైల్ చూస్తుంటే మూవీ మంచి హిట్ సాధించడం ఖాయం అంటున్నారు. గ్లింప్స్ ప్రతి ఒక్కరిని ఎంతగానో ఆకట్టుకుంటుంది. చేతన్ భరద్వాజ్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. నంబూరి దర్శకత్వం కిరణ్ అబ్బవరం, చేతన్ కాంబినేషన్‌లో వస్తున్న మూడో చిత్రం ఇది. గతంలో వీరి కాంబో 'ఎస్ఆర్ కళ్యాణమం డపం', 'వినరో భాగ్యము విష్ణు కథ' చిత్రాలు వచ్చాయి. ఇక చిత్రం అక్టోబర్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆ మధ్య ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల కాగా, ఇందులో కిరణ్ అబ్బవరం లుంగీ కట్టుకుని చాలా సింపుల్ లుక్‌లో కనిపించాడు. ఇక ఈ చిత్రంలో ఎంటర్‌టైన్‌మెంట్‌కు ఎలాంటి కొదువ లేదని మేకర్స్ అంటున్నారు. చిత్రంలో అందాల భామ యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తుండగా జెయిన్స్ నాని డైరెక్ట్ చేస్తున్నారు.

# కుందనపు బొమ్మలా రెజీనా



అందాల ముద్దుగుమ్మ రెజీనా కసాండ్రా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే, పిల్లా నువ్వు లేని జీవితం సీనిమాతో తెలుగులో మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఈ బ్యూటీ తాజాగా, నులక మంచంతో బ్రౌన్ కలర్ లంగావోనీలో ఉన్న ఫొటోలను అభిమానులతో పంచుకుంది. ఇవి అభిమానులను తెగ ఆకట్టుకుంటు న్నాయి.బ్యూటీ రెజీనా కసాండ్రా గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ బ్యూటీ సొంతం. 2012లో శివ మనసులో శృతి సినిమాతో వెండితెరకు పరిచయమైన ఈ అమ్మడు, మొదటి సినిమాతోనే మంచి ఫేమ్ సంపాదించుకుని, సైమా ఉత్తమ తొలి చిత్ర నటిగా అవార్డు అందుకుంది.బ్యూటీ రెజీనా కసాండ్రా గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ బ్యూటీ సొంతం. 2012లో శివ మనసులో శృతి సినిమాతో వెండితెరకు పరిచయమైన ఈ అమ్మడు, మొదటి సినిమాతోనే మంచి ఫేమ్ సంపాదించుకుని, సైమా ఉత్తమ తొలి చిత్ర నటిగా అవార్డు అందుకుంది.ఇక ఈ మూవీలో ఈ అమ్మడు నటనకు ప్రతి ఒక్కరు ఫిదా అయిపోయారు. అంతలా తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. ఇక ఈ సినిమా తర్వాత ఈ ముద్దుగుమ్మకు చాలా సినిమాల్లో అవకాశాలు వచ్చాయి. దీంతో రెజీనా, రోటీన్ లవ్ స్టోరీ, పిల్లానువ్వు లేని జీవితం, సుబ్రహ్మణ్యం ఫర్ సేల్, పవర్, వంటి చాలా సినిమాల్లో నటించింది. ముఖ్యంగా పిల్లా నువ్వు లేని జీవితం మూవీతో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది.ఇక ఈ మూవీలో ఈ అమ్మడు నటనకు ప్రతి ఒక్కరు ఫిదా అయిపోయారు. అంతలా తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. ఇక ఈ సినిమా తర్వాత ఈ ముద్దుగుమ్మకు చాలా సినిమాల్లో అవకాశాలు వచ్చాయి. దీంతో రెజీనా, రోటీన్ లవ్ స్టోరీ, పిల్లానువ్వు లేని జీవితం, సుబ్రహ్మణ్యం ఫర్ సేల్, పవర్, వంటి చాలా సినిమాల్లో నటించింది. ముఖ్యంగా పిల్లా నువ్వు లేని జీవితం మూవీతో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది.ఇక తెలుగులో సందీప్ కిషన్‌తో పలు సినిమాలు చేసింది. అయితే ఈ క్రమంలోనే ఈ బ్యూటీ ఈ హీరోతో ప్రేమలో ఉన్నట్లు అనేక వార్తలు వచ్చాయి. కానీ వీటన్నింటిని సందీప్ కిషన్ కొట్టిపారేస్తూ.. తాము మంచి స్నేహితులం అంటూ క్లారిటీ ఇచ్చిన విషయం తెలిసిందే. అయినప్పటికీ రూమర్స్ మాత్రం ఆగడం లేదు.ఇక తెలుగులో సందీప్ కిషన్‌తో పలు సినిమాలు చేసింది. అయితే ఈ క్రమంలోనే ఈ బ్యూటీ ఈ హీరోతో ప్రేమలో ఉన్నట్లు అనేక వార్తలు వచ్చాయి. కానీ వీటన్నింటిని సందీప్ కిషన్ కొట్టిపారేస్తూ.. చేయకపోయినప్పటికీ తాము మంచి స్నేహితులం అంటూ క్లారిటీ ఇచ్చిన విషయం తెలిసిందే. అయినప్పటికీ రూమర్స్ మాత్రం ఆగడం లేదు.రెజీనా కసాండ్రా ప్రస్తుతం తెలుగులో ఎక్కువ సినిమాలు చేయకపోయినప్పటికీ, కోలీవుడ్‌లో మాత్రం వరసగా ఆఫర్స్ అందుకుంటూ బిజీగా గడుపుతున్నట్లు సమాచారం. అంతే కాకుండా ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం బుల్లితెర డ్యాన్స్ షో ఢీలో జడ్జీగా వ్యవహరిస్తుంది.రెజీనా కసాండ్రా ప్రస్తుతం తెలుగులో బ్యూటీ రెజీనా కసాండ్రా ఎక్కువ సినిమాలు చేయకపోయినప్పటికీ, కోలీవుడ్‌లో మాత్రం వరసగా ఆఫర్స్ అందుకుంటూ బిజీగా గడుపుతున్నట్లు సమాచారం. అంతే కాకుండా ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం బుల్లితెర డ్యాన్స్ షో ఢీలో జడ్జీగా వ్యవహరిస్తుంది.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తాజాగా, బ్రౌన్ కలర్ లంగావోనీలో, నులక మంచం వద్ద అందంగా పలు ఫొటోలకు ఫోజులిచ్చింది. ఇవి నెటిజన్స్‌ను తెగ ఆకట్టుకుంటున్నాయి. ఈ ఫొటోస్ చూసిన వారందరూ చాలా రోజుల తర్వాత, అందమైన కుందనపు బొమ్మలా రెజీనా బ్యూటిఫుల్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తాజాగా, బ్రౌన్ కలర్ లంగావోనీలో, నులక మంచం వద్ద అందంగా పలు ఫొటోలకు ఫోజులిచ్చింది. ఇవి నెటిజన్స్‌ను తెగ ఆకట్టుకుంటున్నాయి. ఈ ఫొటోస్ చూసిన వారందరూ చాలా రోజుల తర్వాత, అందమైన కుందనపు బొమ్మలా రెజీనా బ్యూటిఫుల్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861